ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

శనివారం 02.08.2025 | సంపుటి :12 సంచిక : 14 | పేజీలు :12 వెల : రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370

సామాన్యుని స్వరం


JANAMSAKSHI TV

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

## ప్రజాసమస్యలపై కమ్యూనిస్టులది రాజీలేని పోరాటం



### తమ ఉద్యమాలతో అధికారంలో ఉన్నవారిని దించడంలోనూ ముందుంటారు: సీఎం రేవంత్‌రెడ్డి

- వంటకంలో ఉప్పు లాంటి వారు...వారు లేకుంటే రాజకీయాలు లేవు
- దిగజారుతున్న జర్నలిజం విలువలు...సోషల్‌మీడియా పేరుతో అరాచకాలు
- నవ తెలంగాణ దినపత్రిక దశమ వార్షికోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి

హైదరాబాద్(జనంసాక్షి): ప్రజాసమస్యలపైపోరాటంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారని, వారిది రాజీలేనిపోరా టమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అధికా రంలోకి తేవడానికి కమ్యూనిస్టులు ఉపయోగ పడతారో లేదో విశ్లేషించలేను కానీ, అధికారంలో ఉన్నవారిని దించడానికి మాత్రం పనికొస్తారని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్ బాగ్‌లిం గంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన నవ తెలంగాణ దశమ వార్షికోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. తప్పు చేసేవాళ్లను గద్దె దించడంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. అబద్ధాల ప్రాతిపదికన రాజకీయాలు చేయకూడదని.. రాజకీయాల్లోకి వచ్చి నప్పుడే నిర్ణయించుకున్నానని ఈ సందర్భంగా సిఎం అన్నారు. కమ్యూనిస్టులు ఉప్పు లాంటి వారు. ఎన్ని మసాలాలు ఉన్నా.. ఉప్పు లేకపోతే వంటకు రుచి రాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడానికి కమ్యూనిస్టులు చేసిన ఉద్యమాలు ఉపయోగపడ్డాయి. 2004లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే.. ఆనాడు విద్యుత్ ఉద్యమాలను లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లింది కమ్యూనిస్టు సోదరులని నమ్ముతున్నానని అన్నారు.. 2023లో మేము అధికారంలోకి రావడానికి ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో వీరభద్రం చేసిన పాదయాత్రలు, పోరాటాలు కారణం కావొచ్చన్నారు. ప్రజా పాలనను మిగతా 2లో..

### సీఎం రేవంత్‌రెడ్డికి హైకోర్టులో ఊరట
3లో



## జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా 'భగవంత్ కేసరి'

- ఉత్తమ స్టంట్ కొరియోగ్రఫీ లో 'హను-మాన్'
- ఉత్తమ గేయ రచయితగా 'బలగం'లో 'ఊరు పల్లెటూరు' పాటకు గానూ కాసర్ల శ్యామ్ అవార్డు
- జాతీయ చలన చిత్ర అవార్డులు ప్రకటించిన కేంద్రం


న్యూఢిల్లీ(జనంసాక్షి): 71వ జాతీయ చలనచిత్ర పురస్కారాలను కేంద్రం ప్రకటించింది. ఉత్తమ తెలుగు చిత్రంగా బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరిని అవార్డు వరించింది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీలో శ్రీలీల, కాజల్ కీలక పాత్రలు పోషించారు. అలాగే, ఉత్తమ యాక్షన్ (స్టంట్ కొరియోగ్రఫీ)లో 'హను-మాన్' చిత్రం అవార్డు దక్కించుకోగా, ఉత్తమ గేయ రచయితగా 'బలగం'లో 'ఊరు పల్లెటూరు' పాటకు గానూ కాసర్ల శ్యామ్ అవార్డును సొంతం చేసుకున్నారు. ఇక ఉత్తమ తమిళ చిత్రంగా 'పార్కింగ్'కు అవార్డు దక్కింది. బెస్ట్ ఫిల్మ్ క్రిటిక్ అవార్డు ఉత్పల్ దత్త (అస్సామీ)కు ప్రకటించారు. తొలుత నాన్ ఫీచర్ ఫిల్మ్ కేటగిరి అవార్డులను మిగతా 2లో..




### కేటీఆర్, జగదీశ్ రెడ్డిలపై కేసు కొట్టివేత
ఇరువురికి హైకోర్టులో ఊరట
3లో



## కాళేశ్వరం నివేదికపై కమిటీ



- నివేదిక పూర్తి సారాంశాన్ని తయారు చేసేందుకు ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
- సభ్యులుగా నీటిపారుదల, న్యాయ శాఖ, జీఏడీ సెక్రటరీలు

హైదరాబాద్(జనంసాక్షి): కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి అధికారులు అందించారు. నీటిపారుదల శాఖ సెక్రెటరీ ప్రశాంత్ పాటిల్, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి రామకృష్ణారావు కమిషన్ నివేదికను ముఖ్యమంత్రికి అందజేశారు. పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని తయారు చేసేందుకు ప్రభుత్వం కమిటీని నియమించింది. నీటిపారుదల శాఖ సెక్రెటరీ, న్యాయ శాఖ సెక్రెటరీ, జీఏడీ సెక్రటరీ సభ్యులుగా నియమిస్తూ ఏర్పాటు చేసిన ఈ కమిటీ ఈ నెల 4న నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని రాష్ట్ర కేబినెట్ కు సమర్పించనుంది.

**సీఎం రేవంత్‌కు కాళేశ్వరం నివేదిక**

అంతకుముందు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి కాళేశ్వరం కమిషన్ నివేదిక అందింది. శుక్రవారం దీనిని రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్వయంగా అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై జస్టిస్ పీసీ ఘోష్ న్యాయ విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే. సంబంధిత నివేదికను గురువారం నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు ఆయన అందజేశారు. శుక్రవారం ఆ నివేదిక సీఎంకు చేరింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌తో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు భేటీ- అయ్యారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై వీరంతా చర్చించారు. కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణంలో అన్ని రకాల వైఫల్యాలు జరిగాయని, దీనికి కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు పలువురు కారణమని నివేదికలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసినట్లు- తెలిసింది. వ్యవస్థలు కాకుండా వ్యక్తుల ఇష్టాల ప్రకారం పనులు జరిగాయని, ఉన్నత స్థాయిలో వచ్చిన ఒత్తిడులకు లొంగి నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకొన్నారని, మిగతా 2లో..

## గొర్రెల పంపిణీలో రూ.1000 కోట్ల భారీ స్కాం



### దర్యాప్తులో గుర్తించిన ఈడీ



హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణలో సంచలనం సృష్టించిన గొర్రెల పంపిణీ పథకంలో రూ.వెయ్యి కోట్లకుపైనే అక్రమాలు జరిగినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ప్రాథమిక దర్యాప్తులో గుర్తించింది. గొర్రెల పెంపకం, అభివృద్ధి పథకం అమలులో భారీ అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ అవినీతి నిరోధక శాఖ నమోదు చేసిన రెండు ఎఫ్‌ఐఆర్‌ల ఆధారంగా ఈడీ అధికారులు రంగంలోకి దిగారు. గత ప్రభుత్వంలోని పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ఓఎస్డీగా ఉన్న జి. కల్యాణ్ కుమార్, ఇతర లబ్ధిదారులు, మధ్యవర్తుల నివాసాల్లో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అనేక ఆధారాలు సేకరించినట్లు ఈడీ అధికారులు ప్రకటించారు. వివిధ ప్రభుత్వ అధికారులకు ముడుపుల రూపంలో అక్రమ చెల్లింపులు జరిగినట్లు సూచించే పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. 200కుపైగా బ్యాంక్ ఖాతాలకు సంబంధించిన చెక్‌బుక్‌లు, పాస్‌బుక్‌లు, డెబిట్ కార్డులు, 31 సెల్‌ఫోన్లు, 20 సిమ్‌కార్డులను సీజ్ చేశారు. కంప్ట్రోలర్ మిగతా 2లో..

### కవిత దీక్షకు అనుమతించని పోలీసులు
హైకోర్టుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు
2లో

## బిహార్‌లో ఓట్ల అక్రమాలపై తిరుగులేని ఆధారాలున్నాయ్

### భాజపా కోసం ఈసీ ఓట్ల చోరీపై రాహుల్ వ్యాఖ్యలు



న్యూఢిల్లీ(జనంసాక్షి):కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి విరుచుకుపడ్డారు. భాజపా కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించిన ఆయన..దాన్ని రుజువు చేసేందుకు తమ వద్ద అణు బాంబు లాంటి ఆధారాలున్నాయని అన్నారు. ఈ ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది. రాహుల్ మాటలను పట్టించుకోవాల్సిన పనిలేదని తెలిపింది. అసలేం జరిగిందంటే..? బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చేపట్టిన సంగతి తెలిసిందే. అనంతరం ముసాయిదా ఓటరు జాబితాను ఈసీ నేడు విడుదల చేసింది. అయితే, ఈ ప్రక్రియను ముందు నుంచీ వ్యతిరేకిస్తోన్న కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మిగతా 2లో..

### వెబ్‌సైట్‌లో బీహార్ ముసాయిదా ఓటర్ల జాబితా
అందుబాటులో ఉంచిన ఈసీ.. సంబంధిత అధికారుల వద్ద అభ్యంతరాల పరిశీలన
9లో



## యాదాద్రి థర్మల్ కేంద్రం మొదటి యూనిట్ జాతికి అంకితం

- 800 మెగవాట్ల యూనిట్ -1 గ్రిడ్‌కు అనుసంధానం
- ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి భట్టి, మంత్రులు ఉత్తమ్, కొమటిరెడ్డి
- యాదాద్రి టౌన్‌షిప్‌కు శంకుస్థాపన

మిర్యాలగూడ, ఆగస్టు 1 (జనంసాక్షి): అన్ని యూనిట్ల విద్యుత్ పనులను వేగవంతంగా పూర్తి చేసి వచ్చే జనవరి 2026 నాటికి 4000 మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి తెచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం దామరచర్ల మండలం వీర్లపాలెం సమీపంలో నిర్మిస్తున్న యాదాద్రి పవర్ ప్లాంట్ ఉద్యోగులకు కల్పిస్తున్న ఇంటిగ్రేటెడ్ టౌన్షిప్ నిర్మాణ పనులకు శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం యూనిట్- 1 ను ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాధనం వృధా కాకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత సమయానికి పవర్ ప్లాంట్ పూర్తయ్యేలా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ప్లాంట్ నిర్మాణం పనులు ఎక్కడికి అక్కడే నిలిచిపోయాయని ఆరోపించారు. ప్రస్తుతం ప్రభుత్వంపై మిగతా 2లో..

## బనకచర్లపై రహస్య ఒప్పందం

- సాగునీటి జలాలపై అవగాహనతో మాట్లాడండి
- నదీజలాల కేటాయింపులు తెలిసి మాట్లాడాలి
- గోదావరి- బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుని తీరతాం
- కాళేశ్వరంను అడ్డుకోవడానికి చంద్రబాబు లేఖలు
- లోకేశ్ వ్యాఖ్యలపై మండిపడ్డ హరీశ్ రావు




హైదరాబాద్(జనంసాక్షి): హైదరాబాద్: గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డుకోవట్లేదని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఆ ప్రాజెక్టును ఎలా ఆపాలో భారత రాష్ట్ర సమితికి తెలుసన్నారు. బనకచర్లను ఉద్దేశించి ఏపీ మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యల నేపథ్యంలో హరీశ్‌రావు స్పందించారు. ''బనకచర్ల గోదావరి ప్రాజెక్టును అడ్డుకుని తీరతాం. ఈ ప్రాజెక్టుపై సీఎం రేవంత్, మంత్రులు ఎందుకు నోరు విప్పట్లేదు. సాగునీటి జలాలపై మిగతా 2లో..



## బీఆర్ఎస్ తప్పుల్నే మేం సరిదిద్దుతున్నాం

- ఆంధ్రాకు మేలు చేసేలా కేసీఆర్, హరీశ్ నిర్ణయాలు
- వారి తాకట్టు రాజకీయాలకు తెలంగాణను బలిపశువును చేశారు
- జనహిత పాదయాత్రలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

వికారాబాద్,ఆగస్టు1(జనంసాక్షి): బీఆర్ఎస్ అధినాయకత్వంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. బనకచర్ల విషయంలో గత పాలకులదే ముమ్మాటికీ తప్పని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు- రాజకీయాలు చేసి ఆంధ్రా పాలకులకు మేలు చేశారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతల తప్పిదాలను మిగతా 2లో..



## 70 దేశాలపై మళ్లీ సుంకాల మోత

### మళ్లీ టారీఫ్‌లు ప్రకటించిన ట్రంప్.. అధికంగా సిరియాపై 41 %

- పాకిస్తాన్‌పై 19శాతం..
- బ్రెజిల్‌పై సుంకాలు ఏకంగా 50%కి పెంపు..

వాష్టింగన్(జనంసాక్షి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సుంకాలు బాంబు పేల్చాడు. దాదాపు 70 దేశాలపై తాజాగా సుంకాలను విధిస్తూ కొత్త కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు. దీంతో, కొత్త టారిఫ్‌లు అమలులోకి రానున్నాయి. కొత్తగా విధించిన వాటిలో అత్యధికంగా సిరియాపై 41 శాతం టారిఫ్‌లను ట్రంప్ ప్రకటించారు. కెనడాపై 35 శాతానికి సుంకాలను పెంచారు. ఇక, భారత్‌పై 25 శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. వివరాల ప్రకారం.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కొత్తగా టారిఫ్‌లను విధించారు. డజన్ల కొద్దీ వాణిజ్య భాగస్వాములపై అధిక సుంకాలను విధించారు. సిరియాపై అత్యధికంగా 41 శాతం విధించగా.. కెనడాపై 25 శాతం నుంచి 35 శాతానికి సుంకాల మిగతా 2లో..

### చెప్పడానికి ఏమీలేదు

- దేశ ఇంధన ప్రయోజనాలే ముఖ్యం
- ట్రంప్ డెడ్‌ఎకానమీ వ్యాఖ్యలను తోసిపుచ్చిన భారత్

న్యూఢిల్లీ(జనంసాక్షి):తమ వస్తువులపై అమెరికా 25శాతం సుంకాలు విధించడంతో పాటు రష్యా నుంచి చమురు దిగుమతులపై ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై భారత్ ఆచితూచి స్పందించింది. 'డెడ్ ఎకానమీ'పై చెప్పడానికి ఏమీ మిగతా 2లో..



## విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించి తీరుతాం

### వెనక్కి తగ్గేది లేదు.. స్పష్టం చేసిన కేంద్రం

ఢిల్లీ(జనంసాక్షి): విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ అంశానికి సంబంధించి తాము వెనక్కి తగ్గే యోచనలో లేమనే విషయాన్ని కేంద్రం మరోసారి స్పష్టం చేసింది. 100 శాతం పెట్టబడుల ఉపసంహరణ ఉంటుందన్న క్యాబినెట్ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం మరోసారి వెల్లడించింది. పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా రాజ్యసభలో వైఎస్సార్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 'విశాఖ స్టీల్ ప్లాంట్‌లో 100 శాతం మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
02.08.2025

## జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా 'భగవంత్ కేసరి'

వెల్లడించారు.నాన్ ఫీచర్ ఫిల్మ్ కేటగిరి.. స్పెషల్ మెన్షన్ చిత్రాలు: నేకల్: క్రానికల్ ఆఫ్ ప్యాడీ మ్యాన్ (మలయాళం),ది సీ అండ్ సెవెన్ విలెజెస్ (ఒడియా),బెస్ట్ స్క్రిప్ట్: సన్ ఫ్లవర్స్ వోర్ ది ఫస్ట్ వన్స్ టు నో (కన్నడ)బెస్ట్ వాయిస్ ఓవర్: ది సేక్రెడ్ జాక్ – ఎక్స్‌ప్లోరింగ్ ది ట్రీస్ ఆఫ్ విషెస్ (ఇంగ్లీష్),బెస్ట్ మ్యూజిక్ డైరెక్షన్: ది ఫస్ట్ ఫిల్మ్ (హిందీ),బెస్ట్ ఎడిటింగ్: మూవీంగ్ ఫోకస్ (ఇంగ్లీష్),బెస్ట్ సౌండ్ డిజైన్: దుందగిరి కే ఫూల్ (హిందీ),బెస్ట్ సినిమాటోగ్రఫీ: లిటిల్ వింగ్స్ (తమిళ్),బెస్ట్ డైరెక్షన్: ది ఫస్ట్ ఫిల్మ్ (హిందీ),బెస్ట్ ఎడిటింగ్: మూవీంగ్ ఫోకస్ (ఇంగ్లీష్),బెస్ట్ సౌండ్ డిజైన్: దుందగిరి కే ఫూల్ (హిందీ),బెస్ట్ సినిమాటోగ్రఫీ: లిటిల్ వింగ్స్ (తమిళ్)బెస్ట్ డైరెక్షన్ : ది ఫస్ట్ ఫిల్మ్ (హిందీ),బెస్ట్ ఆర్ట్స్/కల్చర్ ఫిల్మ్: టైమ్‌లెస్ తమిళనాడు (ఇంగ్లీష్),బెస్ట్ బయోగ్రాఫికల్ ఫిల్మ్: మా బావు, మా గావ్ (ఒడిశా), లెంటినో ఓవో ఏ లైట్ ఆన్ ది ఈస్టర్న్ హారిజాన్ (ఇంగ్లీష్,ఉత్తమ పరిచయ దర్శకుడు: మావ్: ది స్పిరిట్ డ్రీమ్స్ ఆఫ్ చెరా (మిజోబెస్ట్ నాన్ ఫీచర్ ఫిల్మ్: ఫ్లవరింగ్ మ్యాన్ (హిందీ)జ

## 70 దేశాలపై మళ్లీ సుంకాల మోత..

పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.అలాగే, లావోస్, మయన్మార్‌పై 40 శాతం, స్విట్జర్లాండ్‌పై 39 శాతం, ఇరాక్, సెర్బియాపై 35 శాతం పన్నులు విధించారు. భారత్‌పై 25 శాతం, పాకిస్తాన్‌పై 19 శాతం, బంగ్లాదేశ్‌పై 20శాతం, శ్రీలంకపై 20 శాతం టారిఫ్‌లు విధిస్తూ.. ఉత్తర్వులపై సంతకం చేశారు. ఇదిలా ఉండగా.. బ్రిక్స్ దేశాలపై సుంకాల మోత మోగిస్తానన్న ట్రంప్ అన్నంత పని చేశారు. భారత్‌పై 25శాతం సుంకాలను విధించిన ఆయన.. బ్రెజిల్‌పై సుంకాలను ఏకంగా 50శాతానికి పెంచారు. శుక్రవారం నుంచే ఇవి అమల్లోకి వస్తాయని ప్రకటించారు. మరోవైపు పొరుగుదేశం మెక్సికోపై కొంత కరుణ చూపారు. ఆ దేశంతో వాణిజ్య ఒప్పందం కోసం 90 రోజుల సమయమిచ్చారు. అయితే ఈ సమయంలో 25శాతం సుంకం అమల్లో ఉంటుందని గురువారం ప్రకటించారు.భారత్‌పై 25 శాతం సుంకాలు పెనాల్టీతో కలిపి ఆగస్టు 1 నుంచి ఇవి అమల్లోకి రానున్నట్లు చెప్పారు. 'భారత్ మిత్రదేశమే అయినా.. సుంకాలు ఎక్కువగా ఉన్నందున వారితో పరిమిత స్థాయిలోనే వ్యాపారాలు చేస్తున్నాం. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో భారత్ ఒకటి. రష్యా నుంచి భారీ స్థాయిలో సైనిక ఉత్పత్తులు, చమురు కొనుగోలు చేస్తోంది. అందుకే 25 శాతం సుంకాలు, అదనంగా పెనాల్టీ కూడా విధిస్తున్నాం. ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానున్నాయి' ప్రకటించారు.ఈ నేపథ్యంలో ట్రంప్ ప్రకటనపై భారత్ స్పందించింది. తాజాగా కేంద్రం ఓ ప్రకటనలో..'ద్వైపాక్షిక వాణిజ్యంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రకటనను గమనించాం. సుంకాల ప్రభావంపై అధ్యయనం చేస్తున్నాం. రైతులు, వ్యాపారవేత్తలతోపాటు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. బ్రిటన్‌తో ఇటీవల కుదుర్చుకున్న 'ఎఫ్‌టీఏ' సహా ఇతరత్రా వాణిజ్య ఒప్పందాల మాదిరిగానే.. ఈ వ్యవహారంలోనూ జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం' అని తెలిపింది.

## చెప్పడానికి ఏమీలేదు

లేదంటూ అమెరికా అధ్యక్షుడి వ్యాఖ్యలను తేలికగా తీసుకుంది. ఇరు దేశాల భాగస్వామ్యం అనేక మార్పులు, సవాళ్లను ఎదుర్కొందని తెలిపింది. అయితే, రష్యాతో సంబంధాలకు కట్టుబడి ఉన్నామని, తమది స్థిరమైన, కాలం పరీక్షించిన భాగస్వామ్యం అని స్పష్టం చేసింది. తాజా పరిణామాలపై భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఏ దేశంతోనూ భారత్‌కు ఉన్న సంబంధాలను మూడో దేశం కోణంలో చూడవద్దని పేర్కొన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలుకు కట్టుబడి ఉన్నామని, అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగా తమ నిర్ణయాలు ఉంటాయన్నారు. దేశ ఇంధన ప్రయోజనాలను కాపాడుకోవడంలో భాగంగా అంతర్జాతీయ మార్కెట్లో అత్యుత్తమంగా ఉన్న వాటిని ఎంపిక చేసుకుంటూ ముందుకు వెళ్తామన్నారు. "పరస్పర ఆసక్తులు, ప్రజాస్వామ్య విలువలు, ప్రజల మధ్య బలమైన సంబంధాల విషయంలో భారత్, అమెరికా దేశాలు అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొనసాగిస్తాయి. ఇందులో ఇరు దేశాలు ఎన్నో మార్పులు, సవాళ్లను ఎదుర్కొన్నాయి. అందుకే ముఖ్యమైన ఎజెండాపైనే మేము దృష్టి సారించాం. ఈ భాగస్వామ్యం కొనసాగుతుందని విశ్వసిస్తున్నాం" అని రణధీర్ జైశ్వాల్ వెల్లడించారు. అమెరికాతో భారత్ రక్షణ సంబంధాలపై స్పందిస్తూ.. ఇరు దేశాలు బలమైన భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇవి బలోపేతమయ్యాయన్న ఆయన.. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందన్నారు.రష్యా నుంచి భారత్ చమురు కొనడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ట్రంప్.. ఆ రెండు దేశాలవి పతనమైన ఆర్థిక వ్యవస్థలని విమర్శించారు. మరోవైపు భారత్ చమురు కొనడంతోనే ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని రష్యా కొనసాగించగలుగుతోందని అమెరికా విదేశాంగశాఖ మంత్రి మార్కో రుబియో పేర్కొన్నారు. ఆంక్షలవల్ల అక్కడ చమురు చౌకగా లభిస్తోందని, దురదృష్టవశాత్తూ అదే యుద్ధంలో రష్యా మనుగడకు ఉపయోగపడుతోందని అన్నారు. భారత్‌తో వాణిజ్య చర్చల్లో ఇదే తమను ఇబ్బందిపెట్టే అంశమని విషయమని తెలిపారు.

## ప్రజాసమస్యలపై కమ్యూనిస్టులది రాజీలేని పోరాటం

కొనసాగించడానికి కూడా మీ సహకారం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇదిలావుంటే సీనియర్ పాత్రికేయులు రాసిన విశ్లేషణలు మాకెంతో ఉపయోగపడతాయని తెలిపారు. వార్తా కథనాలను నిశితంగా గమనిస్తూ ఉంటానని అన్నారు. పరిపాలనపై పట్టు సాధించాలంటే విశ్లేషణలు చదవాలని, అన్ని అంశాలు ఒకే చోట క్రోడీకరించి విశ్లేషణలు రాయడం ఎంతో ఉపయోగకరమని తెలియజేశారు. అయితే జర్నలిజం విలువలు దిగజారుతున్నాయని, ఇప్పుడు ప్రతి ఒక్కరు జర్నలిస్టుగా కనిపిస్తున్నారని అన్నారు. ఇందులో ఎవరు ఏమిటో మీరే చెప్పాలన్నారు. జర్నలిజం డెఫినేషన్ మారిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జర్నలిజం వృత్తిలో ఉన్నవాళ్లు తమ బాధ్యతను మరవకూడదన్నారు. సోషల్ మీడియా పేరుతో జర్నలిజంలోకి వస్తున్నా వారి విషయంలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియా జర్నలిస్టులను వేరే చేయాలని.. వాళ్లను వేరుగా కూర్చోబెట్టాలని పాత్రికేయులకు సీఎం విజ్ఞప్తి చేశారు. వాళ్లు, మీరు ఒక్కటి కాదన్న భావనను ప్రజలకు కల్పించాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు. ఈ రోజు మీడియా, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా ఎవరు పడితే వాడు జర్నలిస్ట్ అని గొప్పలు చెప్పుకుంటున్నారు. పెన్ను పేపర్ ఇస్తే ఏబీసీడీలు కూడా రాయలేని వారు కూడా నేను జర్నలిస్ట్‌ని అంటారన్నారు. ఏం జర్న లిస్ట్ అని అడిగితే సోషల్ మీడియా జర్నలిస్ట్ అం టున్నారు. పేరు పక్కనే జర్నలిస్ట్ అని పెట్టుకుం టారు అదేదో వాళ్ల ఇంటిపేరు అయిన ట్టు– అం టూ వ్యాఖ్యానించారు. వాళ్ల తాతలు, ముత్తాతల నుంచి జర్నలిజంలోనే పుట్టి పెరిగినట్టు. జర్నలిస్ట్ ఎల్లయ్య, జర్నలిస్ట్ పుల్లయ్యా అని పెట్టు–కుంటు–న్నారు. వాడు ఎప్పుడైన జర్నలిజం స్కూల్‌లో చది విండా? లేకపోతే ఓనమాలు మొత్తం అయినా వస్తాయా అంటే రెండూ రావు. ఒకప్పుడు ఈ రాజకీయ పార్టీలు సిద్ధాంతాన్ని పూర్తిగా నమ్మిన కార్డు హోల్డర్స్ అయిన జర్నలిస్టులు ఉండేవాళ్లు. లేదా జర్నలిజం చదివిన వాళ్లకు ఈ బాధ్యతలు ఇచ్చే వాళ్లు. వాళ్ల పనితనాన్ని బట్టి వాళ్లకు బాధ్యత పెంచేవాళ్లు. కానీ ఈ రోజు అదేమీ లేదు. రోడ్లమీద ఆవారా గా తిరిగేటోడు .. ఎక్కువ తిట్లొచ్చినోడు, ఏందంటే అదే మాట్లాడేటోడే జర్నలిజం అనే ముసుగు తొడుక్కొని అందరి పట్ల అసహ్యకరమైన భాషను ఉపయోగించే పరిస్థితులు వచ్చాయని ఆవేదన చెందారు. ఇలా జర్నలిజం ముసుగులో కొందరు ప్రెస్‌మీట్‌లు పెట్టినప్పుడు ముందు వరుసలో ధిక్కారంగా కూర్చుంటారు. మనమేదో లోకువ అయినట్టు–, వాళ్లేదే పెత్తనాన్ని చెలాయించడానికి వచ్చినట్లు– మన కళ్లలోకి చూస్తుంటారు. ఇంకా నన్ను చూసి నమస్కారం పెడతలేవు. నన్ను చేసి ఇంకా తల వంచుకుంటలేవు అని చూస్తుంటాడు. స్టేజీ దిగిపోయి పల్ల పల్ల చెంపలు పగులగొట్టాలని నాకు అనిపిస్తది. కానీ, పరిస్థితులు, హోదా అడ్డం వస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇకపోతే ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నరేందర్‌రెడ్డి, సీపీఎం సీనియర్ నేతలు రాఘవులు, తమ్మినేని వీరభద్రం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాళేశ్వరం నివేదికపై కమిటీ

ఆర్థిక అవకతవకలు జరిగాయని... ఇలా పలు అంశాలను కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ పేర్కొన్నట్లు– సమాచారం. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి డీపీఆర్ తయారీ మొదలుకొని మేడిగడ్డ బ్యారేజీ కుంగడం... అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో సీపేజీల వరకు ఎప్పుడు ఏం జరిగింది... రికార్డుల ఆధారంగా ఎక్కడ ఎవరు బాధ్యులన్నది వివరంగా నివేదికలో తెలియజేసినట్లు– విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది.

## గొర్రెల పంపిణీలో రూ.1000 కోట్ల భారీ స్కాం

అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక కూడా గొర్రెల పంపిణీలో కుంభకోణం జరి గినట్లు గుర్తించింది. మార్చి 2021తో ముగిసిన కా లానికి సంబంధించిన కాగ్ నిర్వహించిన ఆడిట్‌లో పథకం అమలులో అనేక అవకతవకలు జరిగినట్లు వె ల్లడైంది. లబ్ధిదారుల వివరాలను సరిగ్గా నిర్వహిం చకపోవడం, రవాణా ఇన్వాయిస్ రికార్డులు అసంపూర్ణంగా ఉండటం, నకిలీ వాహన నంబర్లతో కూడిన ఇన్వాయిస్‌కు చెల్లింపులు చేయడం వంటివి గుర్తించారు. చనిపోయిన/ఉనికిలో లేని వ్యక్తుల పేరుతో కూడా గొర్రెల యూనిట్లను కేటాయించినట్లు తేలింది. మొత్తం తెలంగాణవ్యాప్తంగా రూ.వెయ్యి కోట్లకుపైగా అక్రమాలు జరిగాయని ఈడీ అంచనా వేసింది. ఈ కుంభకోణంలో ఎవరి పాత్ర ఎంత, ఇంకా ఎంతమంది అక్రమాలకు పాల్పడ్డారనే విషయంపై దర్యాప్తు కొనసాగిస్తోంది.

## బీహార్‌లో ఓట్ల అక్రమాలపై తిరగులేని ఆధారాలున్నాయ్..

మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "రాష్ట్ర స్థాయి నుంచి ఓట్ల చౌర్యం జరుగుతోందని మేం ఎప్పటినుంచో అనుమానిస్తున్నాం. మధ్యప్రదేశ్, మహారాష్ట్రతో పాటు లోక్‌సభలో ఎన్నికల్లోనూ అక్రమాలు జరిగాయి. ఓటరు సవరణ చేపట్టి కోట్లాది మంది కొత్త ఓటర్లను అదనంగా చేరుస్తున్నారు. దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేస్తే.. ఈసీ గురించి బయటపడింది. ఆరు నెలల పాటు మేం సొంతంగా దర్యాప్తు జరిపి ఆటమ్ బాంబు లాంటి ఆధారాలను గుర్తించాం. ఆ బాంబు పేలిన రోజు ఎన్నికల సంఘం దాక్కోవడానికి అవకాశమే ఉండదు" అని కాంగ్రెస్ ఎంపీ ఆరోపించారు. భాజపా కోసమే ఈసీ ఈ ఓట్ల చోరీకి పాల్పడుతోందని రాహుల్ మండిపడ్డారు. "ఇది దేశ ద్రోహం కంటే తక్కువేం కాదు. దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఏ ఒక్కరినీ మేం వదిలిపెట్టేది లేదు. అధికారులు రిటైర్ అయినా.. ఎక్కడ దాక్కొన్నా మేం కనిపెడతాం" అని విపక్ష నేత హెచ్చరించారు.

**ఆ మాటలు పట్టించుకోవద్దు: ఈసీ**

ఇదిలా ఉండగా.. ఓట్ల చౌర్యంపై రాహుల్‌తో పాటు విపక్షాలు చేస్తోన్న ఆరోపణలు కేంద్ర ఎన్నికల సంఘం తీవ్రంగా ఖండించింది. అవన్నీ నిరాధార ఆరోపణలేనని తేల్చిచెప్పింది. ఇలా రోజూ వచ్చే బెదిరింపులను తాము పట్టించుకోబోమని తెలిపింది. రాహుల్ లాంటి వారు చేస్తోన్న బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను పట్టించుకోనక్కర్లేదని తమ అధికారులకు చెప్పామని ఈసీ స్పష్టం చేసింది. పారదర్శకంగా పనిచేస్తూనే ఆరోపణలను విస్మరించాలని అధికారులకు సూచించింది.

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

**7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ**

**నామినేషన్ల దాఖలుకు ఆగస్టు 21 చివరితేదీ**

**సెప్టెంబర్ 9న ఎన్నిక...అదేరోజు ఫలితం ప్రకటన**

న్యూఢిల్లీ(జనంసాక్షి):జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీగా ఉన్న ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల సంఘం కసరత్తు మొదలు పెట్టింది. ఈ క్రమంలో నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. సెప్టెంబర్ 9న ఆ ఎన్నిక జరగనుందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది.జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా చేయడంతో ఈ ప్రక్రియ అనివార్యమైంది. పార్లమెంటు– వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ధన్‌ఖడ్ తన పదవిని వీడారు. ఈ నేపథ్యంలో ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. దీనిపై ఆగస్టు 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయనుంది. నామినేషన్ల దాఖలుకు చివరితేదీ ఆగస్టు 21గా ప్రకటించింది. పోలింగ్ తేదీ నాడే అంటే సెప్టెంబర్ 9నే ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి ఎన్డీయే కూటమి.. ఎవరిని ఎంపిక చేస్తుందన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రేసులో పలువురి పేర్లు తెర పైకి వచ్చాయి. బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్, జేడీయూ నేత హరివంశ్ నారాయణ్ సింగ్, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సహా పలువురు నేతల పేర్లు ఉప రాష్ట్రపతి రేసులో ఉన్న సంగతి తెలిసిందే. పార్టీ సిద్ధాంతాలు, భావజాలానికి అనుగుణంగా వ్యవహరించే నేతకు భాజపా ఆ పదవిని అప్పగిస్తుందని సమాచారం. ఇదిలావుంటే ఆరోగ్యపరమైన కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు– రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు లేఖ పంపారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే వైదొలిగారు.

## విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించి తీరుతాం

పెట్టుబడుల ఉపసంహరణ చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. విశాఖ స్టీల్ ప్లాంట్‌న సెయిల్‌లో విలీనం చేసే ప్రతిపాదనలేదు. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఇప్పటివరకూ 1017 మంది ఉద్యోగులు వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేశారు. ఆర్ఐఎన్ఎల్‌కు రూ. 11,140 కోట్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దానికి గాను ఇప్పటివరకూ రూ. 984 కోట్లను విడుదల చేశాం' అని మంత్రి తెలిపారు.

## కవిత దీక్షకు అనుమతించని పోలీసులు

**హైకోర్టుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు**

హైదరాబాద్(జనంసాక్షి):బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనలో భాగంగా 72 గంటల నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటించిన విషయం తెలిసిందే. ఆమె దీక్షకు పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో కవిత హైకోర్టును ఆశ్రయించనున్నట్లు సమాచారం. ప్రభుత్వం అడ్డుకున్నా.. ఎన్ని ఆటంకాలు సృష్టించినా 72 గంటల నిరాహార దీక్ష చేస్తానని కవిత స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించేది లేదన్నారు.

## మేము కూడా పాలస్తీనాను గుర్తిస్తాం

**ఫ్రాన్స్, యూకేల బాటలో కెనడా**

ఒట్టావా(జనంసాక్షి): ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభలో పాలస్తీనాను గుర్తించే విషయంలో ఫ్రాన్స్, యూకేల బాటలో పయనించాలని కెనడా నిర్ణయించుకుంది. గాజాలో ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న అరాచకాలకు నిరసనగా పాలస్తీనా దేశాన్ని గుర్తించాలనుకుంటున్న కెనడా ప్రధాని మార్క్ కార్నీ బుధవారం ప్రకటించారు.శాంతియుతంగా చర్చల ద్వారా ఇజ్రాయెల్– పాలస్తీనా సమస్యకు పరిష్కారం దొరుకుతుందని తమకు నమ్మకం పోయిందని ఆయన వివరించారు.అందుకే సెప్టెంబర్‌లో జరిగే ఐరాస జనరల్ అసెంబ్లీ 80వ సెషన్‌లో పాలస్తీనా దేశాన్ని గుర్తించాలని అనుకుంటున్నామన్నారు. అయితే, సంస్కరణలతో, 2026లో సాధారణ ఎన్నికలు జరిపేందుకు పాలస్తీనా అథారిటీ నుంచి గట్టి హామీ లభించాల్సి ఉందన్నారు. భవిష్యత్తులో పాలస్తీనాలో హమాస్‌కు ఎటువంటి పాత్ర ఉండరాదని, ఎన్నికల్లో పాల్గొనరాదని కూడా ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవాదానికి బదులుగా శాంతిని కోరుకునే ప్రజలందరి కోసమే రెండు దేశాల విధానాన్ని బలపరుస్తున్నామని కార్నీ తెలిపారు.



## యాదాద్రి థర్మల్ కేంద్రం మొదటి యూనిట్ జాతికి అంకితం

అధిక భారం పడుతున్నప్పటికీ ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ తీసుకోవడంతోపాటు పనులను వేగవంతం చేసినట్లు తెలిపారు. ఇప్పటికే రెండో యూనిట్ ఉత్పత్తి ప్రారంభం కాగా ప్రస్తుతం మొదటి యూనిట్ ప్రారంభించుకోవడం ఆనందంగా వ్యక్తం చేశారు. మిగిలిన యూనిట్లను కూడా పూర్తి చేసి జనవరి 26 నాటికి పూర్తి స్థాయి విద్యుత్తును అందించనున్నట్లు తెలిపారు. ఉద్యోగులు సిబ్బంది కోసం సకల సౌకర్యాలతో ఇంటిగ్రేటెడ్ టౌన్షిప్ నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు.చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలకు అత్యంత ఉన్నత ప్రమాణాలతో విద్య, వైద్యం అందించేందుకు పాఠశాల, వైద్యశాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. యాదాద్రి పవర్ ప్లాంట్ తో పాటు పులిచింతల లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఉద్యోగ అవకాశాలు కల్పి స్తున్నామని అన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మె ల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూర్ జై వీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఎస్పీ చరణ్ పవర్, అధికారులు పాల్గొన్నారు.

## భారత్ వల్లే పుతిన్ రెచ్చిపోతున్నారు

**రష్యా నుంచి చమురు కొనుగోల వల్ల వచ్చిన డబ్బులతోనే ఉక్రెయిన్ యుద్ధం చేస్తున్నాడు**

**అదే యుద్ధంలో మనగలగడానికి పుతిన్ ఉపయోగపడుతోంది**

**అమెరికా విదేశాంగశాఖ మంత్రి మార్కో రుబియో సంచలన వ్యాఖ్యలు**

వాషింగ్టన్(జనంసాక్షి):భారత్, రష్యా చమురు కొనుగోలు విషయమై అమెరికా విదేశాంగశాఖ మంత్రి మార్కో రుబియో సంచలన వ్యాఖ్యలు చేశారు. రష్యా దగ్గర భారత్ కొంటున్న చమురుతోనే పుతిన్. .ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని కొనసాగిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఇదే భారత్‌తో చర్చల్లో తమను ఇబ్బందిపెట్టే అంశమని వ్యాఖ్యలు చేశారు.అమెరికా విదేశాంగశాఖ మంత్రి మార్కో రుబియో గురువారం ఫాక్స్ రేడియోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..'అన్ని దేశాల్లాగే ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకునేందుకు చమురు, బొగ్గు, గ్యాస్ కొనగలిగే శక్తి భారత్‌కు ఉంది. అయితే, భారత్.. తమ అవసరాల దృష్ట్యా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోంది. భారత్‌కు భారీగా ఇంధన అవసరాలున్నాయి. రష్యాపై పలు దేశాల ఆంక్షల వల్ల అక్కడ భారత్‌కు చమురు చౌకగా లభిస్తోంది. దురదృష్టవశాత్తూ భారత్ చమురు కొనుగోలు చేస్తున్న కారణంగానే రష్యాలను నిధులు సమకూరుతున్నాయి. వాటిని రష్యా.. ఉక్రెయిన్‌తో యుద్ధం చేయడంలో వాడుకుంటోంది. అదే యుద్ధంలో మనగలగడానికి రష్యాకు ఉపయోగపడుతోందన్నారు. అలాగే, ఇదే భారత్‌తో చర్చల్లో అమెరికాను ఇబ్బందిపెట్టే అంశం. ప్రపంచ వాణిజ్యంలో భారత్ వాటాదారు. వ్యూహాత్మక భాగస్వామి. అయితే అన్ని అంశాల్లో మాదిరిగా విదేశాంగ విధానంలోని ప్రతి విషయంలో 100 శాతం సమయం కేటాయించడం సాధ్యం కాదు' అని పేర్కొన్నారు.ఇక, అంతకుముందు.. భారత్, రష్యా బంధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విరుచుకుపడ్డారు. తనకేం సంబంధం లేదంటూనే శాపనార్థాలు పెట్టారు.



## బీఆర్ఎస్ తప్పుల్నే మేం సరిదిద్దుతున్నాం

సరిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆ దిశగా అడుగులు వేస్తోందని ఉద్ఘాటించారు. తాకట్టు– పెట్టిన వాటాను వెనక్కు తేవడానికి ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్ నాయకులు తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు మహేష్ కుమార్ గౌడ్.ఇవా(శుక్రవారం) వికారాబాద్ జిల్లా పరిగిలో మహేష్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా పరిగిలో జనహిత పాదయాత్ర ముగింపు అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో 2014 నుంచి మొన్నటి వరకు గత బీఆర్ఎస్ పాలకులు చేసిన తప్పిదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. అప్పటి ఆంధ్రా పాలకులకు కేసీఆర్, హరీష్‌రావు తలొగ్గి కాంప్రమైజ్ అయ్యారని ఫైర్ అయ్యారు మహేష్ కుమార్ గౌడ్.బనకచర్ల ప్రాజెక్టు సంపూర్ణం గా పూర్తయితే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి ప్రాజెక్టు నిర్మాణానికి అడ్డుకట్ట వేశామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ నాయకుల తప్పిదాలు బయటకు వస్తాయని పసిగట్టి తమ ప్రభుత్వంపై ముందే ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. బనకచర్ల విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం తప్పు చేసింది... దాన్ని సరిదిద్దే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. మహేష్ కుమార్ గౌడ్ పరిగి నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో ముఖ్య ఉద్దేశం ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం కావడం, వారి సమస్యలు తెలుసుకోవడం అని ఆయన స్పష్టంగా తెలిపారు. మేము అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యలో ఉండాలన్న ఉద్దేశంతోనే ఈ పాదయాత్రను ప్రారంభించాం. ఇది కేవలం ఒక రాజకీయ కార్యక్రమం కాదు. ప్రజల జీవితాల్లో ఎదుర వుతున్న వాస్తవాలను నేరుగా తెలుసుకోవడానికి, వారి సలహాలు, సూచనలు స్వీకరించడానికి ఇదొక సాధనంలా వుంది,' అని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గాంధీ యాత్రల నుండి రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర వరకు పాదయాత్రలు దేశ ప్రజలను చైతన్యపరిచిన ఉదాహరణలుగా నిలిచాయని గౌడ్ గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన పాదయాత్రలు కూడా ప్రజల్లో కొత్త ఆశలు నింపాయన్నారు. అదే దారిలో టీ–పీసీసీ ఈ పాదయాత్రకు శ్రీకారం చుట్టిందని చెప్పారు. ఈ యాత్రలో ఏఐసీసీ నాయకురాలు మీనాక్షి నటరాజన్‌తో పాటు– రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. తదుపరి పాదయాత్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొననున్నట్లు మహేష్ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏడున్నర లక్షల కోట్ల అప్పులతో తాము అధికారం చేపట్టామని, అయినప్పటికీ ప్రతి నెలా 6 వేల కోట్ల అప్పు చెల్లిస్తూ, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గౌడ్ వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల నిబంధనపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టు–బడి ఉందని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకే స్పందనగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. వారికి న్యాయం చేయడమే మా లక్ష్యమని అన్నారు.

## బనకచర్లపై రహస్య ఒప్పందం

అవగాహన లేకుండా లోకేశ్ మాట్లాడుతున్నారు. బనకచర్ల డీపీఆర్‌ను కేంద్రం సంస్థలు ఎందుకు తిప్పి పంపాయి?కాళేశ్వరం ప్రాజెక్టుకు చిల్లు పెడతామంటే చూస్తూ ఊరుకోం. కాళేశ్వరం ప్రాజెక్టును ఏపీ అడ్డుకోలేదని లోకేశ్ అంటున్నారు. కానీ ప్రాజెక్టును అడ్డుకునేందుకు చంద్రబాబు 7 సార్లు లేఖలు రాశారు" అని హరీశ్‌రావు ఆరోపించారు.సాగునీటి జలాల్లో నారా లోకేశ్‌కు అవగాహనం లోపం ఉందని, ఆయన యంగ్‌స్టర్.. భవిష్యత్‌ను చెడగొట్టుకుంటున్నారని, అవగాహన లేకుండా మాట్లాడి ప్రజల ముందు అభాసుపాలు కావద్దని, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై బిఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదు.. పొక్కలు కొట్టేందుకు అని నారా లోకేశ్‌కు హరీశ్‌రావు వార్నింగ్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గురువారం నారా లోకేశ్ మాట్లాడుతూ.. మిగులు జలాలు సముద్రంలో కలుస్తున్నాయి.. కనబడుతలేదా అంటున్నాడు. అధికారం ఉంది కదా.. మందబలం ఉంది.. సీఎం రేవంత్, కేంద్రం మా చేతుల్లో ఉన్నారని ఏది మాట్లాడితే అది మాట్లాడితే చెల్లుతదనుకుంటే పొరపాటని అన్నారు. మిగులు జలాలు సముంద్రంలో కలుస్తున్నాయి అంటున్నారు కదా.. ఒక వేళ నీళ్లు ఉన్నదే నిజమైతే కేంద్ర ప్రభుత్వ సంస్థలు సెంట్రల్ వాటర్ కమిషన్ మీ డీపీఆర్‌ను ఎందుకు తిప్పి పంపింది. గోదావరి రివర్ మేనేజమెంట్ బోర్డు ఎందుకు తిప్పి పంపింది. కేంద్ర ప్రభుత్వ పర్యావరణ మంత్రిత్వ శాఖ కూడా తిరస్కరించింది. నీళ్లు ఉన్నది నిజమైతే నాలుగు కేంద్ర సంస్థలు బనచర్లకు ఎందుకు తిరస్కరించాయో లోకేశ్ సమాధానం చెప్పాలి. గోదావరిలో తెలంగాణ వాటా ఎంత..? ఏపీ వాటా ఎంతో సమాధానం చెప్పాలని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు పొక్క కొట్టి తీసుకుపోతున్నామా..? పొక్క కొట్టేందుకు ఇది ఏమైనా శ్రీశైలం ప్రాజెక్టా..? పోతిరెడ్డిపాడు ప్రాజెక్టా..? ఇది ఏమైనా ఉమ్మడి ఆంధ్రప్రదేశా..? కాళేశ్వరం ఒక లిఫ్ట్ ఇరిగేష్ ప్రాజెక్టు.. దీనికి పొక్క కొట్టుడు, చిల్లు కొట్టు–డు ఉండదు. ఆనాడు ఉమ్మడి ఏపీలో ఈనాటి కాంగ్రెస్ నేతలు పదవుల కోసం పెదవులు మూసుకోవడం వల్ల మీరు ఆడిందే ఆట పాడిందే పాట.. పోతిరెడ్డి పాడుకు పొక్క కొట్టి నీళ్లు తీసుకుపోయారు.. ఈనాటి కాంగ్రెస్ నాయకుల మౌనం వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగింది. కానీ ఇక్కడున్నది బీఆర్ఎస్ పార్టీ. తెలంగాణ రాష్ట్రంగా ఉంది. ఇష్టమొచ్చినట్టు– పొక్క కొడుతాం అంటే చూసుకుంటూ ఊరుకోం అని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు హెచ్చరించారు.నారా లోకేశ్ అన్ని అబద్ధాలు మాట్లాడుతున్నాడు.కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతి లేదని మాట్లాడుతున్నాడు. ఒకటి కాదు రెండు కాదు 11 అనుమతులు ఉన్నాయి. అన్ని రకాల అనుమతులు సాధించి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది బీఆర్ఎస్ ప్రభుత్వం. మీకు అనుమానం ఉంటే ఈ అనుమతుల లేఖలు పంపిస్తాను వెరిఫై చేసుకోండి అని హరీశ్‌రావు సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఎప్పుడైనా అడ్డుకున్నామా..? టీడీపీ అడ్డుకోలేదు. తెలుగు ప్రజలంతా ఒక్కటే అని సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడు. మీకు తెల్వకపోతే మీ నాన్నను అడగండి.. కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకున్నామా..? లేకపోతే ఎన్నిసార్లు అడ్డుకున్నాం అని మీ నాన్నను అడగండి. అన్ని అనుమతులు వచ్చిన తర్వాత 2018లో రద్దు చేయండి, పనులు నిలిపివేయండి అని కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖ రాశారు. కాళేశ్వరం ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ బాబు ఏడు లేఖలు రాశారు. నిన్ననేమో మేం కాళేశ్వరం వ్యతిరేకించామా..? అని లోకేశ్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడని హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.మాజీ మంత్రి హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. హరీష్ రావు మాట్లాడుతూ.. 'బనకచర్ల కట్టి తీరుతాం అని లోకేష్ మాట్లాడుతున్నారు.. కేంద్రం బలం, రేవంత్ రెడ్డి బలం చూసుకొని లోకేష్ మాట్లాడుతున్నారు.. లోకేష్ అలా మాట్లాడినా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించ లేదు.. సీఎం, మంత్రులు ఎవరూ కూడా ఖండించలేదు.. మేము కడితే ఎవరు ఆపుతారో చూస్తాం అని లోకేష్ అంటుంటే ..బనకచర్ల కట్టట్లేదు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు.. బనకచర్ల పై లోకేష్ బరితెగింపు మాటలు మాట్లాడుతున్నారు...సాగునీటి ప్రాజెక్టుల పై లోకేష్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండి పడ్డారు. కృష్ణా నీళ్లను తరలించి నట్టుగా గోదావరి నీళ్లను తరలించుకు పోవాలని చూస్తున్నారు.. బనకచర్ల ప్రాజెక్టు ఎలా అడ్డుకోవాలో మాకు తెలుసు.. మా హక్కులకోసం మేము మాట్లాడుతున్నాం అని అన్నారు.

# రెండు పంటలకు సాగునీరందిస్తాం

**రామప్ప నుండి లక్కవరం వరకు నీటి కాలువ**

**మంత్రి ధనసరి అనసూయ సీతక్క**



**ములుగు ప్రతినిధి, ఆగష్టు 01(జనంసాక్షి) :** రాష్ట్రంలోని రైతుల కోసం సాగునీటి వనరుల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు.

శుక్రవారం గోవిందరావుపేట మండలం లక్నవరం సరస్సులోని నీటిని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి లతో కలిసి పంట కాలువలకు విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, రామప్ప నుండి లక్కవరం వరకు నీటి కాలువను ఏర్పాటు చేస్తామని, దీని ద్వారా రైతులకు ఏడాదిలో రెండు పంటలకు నీరు అందించే అవకాశం ఏర్పడుతుందని వెల్లడించారు. మన పూర్వీకులు, ముఖ్యంగా కాకతీయులు ఊరిని అభివృద్ధి చేసేందుకు చెరువులను తవ్వించి సాగునీరు, తాగునీరు అందించేవారు... వారి ఆచారాలను అనుసరించి, గ్రామీణాభివృద్ధిని ఊహించుకో గలిగే ప్రణాళికలతో పని చేస్తున్నామని, చెరువుల్లో నీరు ఉంటే ఊరు పచ్చగా మారుతుందనీ, అదే స్ఫూర్తితో రైతులకు నీటి కొరత లేకుండా పనిచేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని రంగాల్లో కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇర్రిగేషన్ ఈఈ నారాయణ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఫలించిన వరంగల్ ఎంపీ కడియం కావ్య కృషి

- భూపాలపల్లి పట్టణానికి బైపాస్ రోడ్డును మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి పలుమార్లు విన్నపం
- సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ
- బైపాస్ రోడ్డు వార్షిక ప్రణాళికలో నిధులు మంజూరు
- త్వరలో డీపీఆర్‌ను తయారు చేసి టెండర్ పనులు పూర్తి చేస్తామని వెల్లడి



**వరంగల్ (జనంసాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి పట్టణానికి బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం పలు మార్లు కేంద్ర రోడ్లు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీని కలసి కోరారు. భూపాలపల్లి పట్టణంలో ప్రధానంగా భారీ ట్రాఫిక్, బొగ్గు రవాణా, పవర్ ప్లాంట్ యాక్టివిటీల వల్ల ఎన్‌హెచ్ 353-సీ మీద తీవ్ర వాహన రద్దీ పెరగడంతో పట్టణమధ్యలో ప్రమాదాలు పెరిగిపోతున్నాయని ఎంపీ కేంద్రమంత్రికి వివరించారు. గత మూడు సంవత్సరాల్లో 576 రోడ్డుప్రమాదాలు జరగడంతో దాదాపు 233 మంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందన్నారు. ఈ పరిస్థితులను అధిగమించడానికి భూపాలపల్లి పట్టణాన్ని దాటి వెళ్లే ప్రత్యేక బైపాస్ రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని కేంద్ర మంత్రిని ఎంపీ కోరారు. 250 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బైపాస్ రోడ్డులో, 175 కోట్లు నిర్మాణ పనులకు, 75 కోట్లు భూసేకరణకు వినియో గించలని ఈ నిధులను 2025- 2026 వార్షిక ప్రణాళికలో చేర్చాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు స్పందించిన కేంద్ర రోడ్లు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీ భూపాలపల్లి పట్టణానికి బైపాస్ రోడ్డు నిర్మాణానికి ఈ వార్షిక ప్రణాళికలో నిధులు మంజూరు ఇస్తామని తెలియజేసారు. అందుకు సంబంధించిన డీపీఆర్‌ను తయారు చేసి టెండర్ పనులు పూర్తి చేస్తామని వివరణాత్మక లేఖ ద్వారా కేంద్ర మంత్రి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ .. భూపాలపల్లి పట్టణ ప్రజల ఎన్నో ఏళ్ళ సమస్య తీరనుందని అన్నారు. బైపాస్ రోడ్డు నిర్మాణంతో ట్రాఫిక్ సమస్య, ప్రజల భద్రతో పాటు ప్రయాణదూరంలో లాభం కలుగుతుందని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య ఆశాభావం వ్యక్తం చేశారు.

# సీఎం రేవంత్‌రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట

**హైదరాబాద్(జనంసాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. భాజపా ఫిర్యాదుతో రేవంత్ రెడ్డిపై నమోదైన కేసును ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. గతేడాది మే 4న కొత్తగూడెంలో జరిగిన సభలో సీఎం ప్రసంగం వల్ల భాజపా పరువుకు భంగం కలిగిందని ఆ పార్టీ నేత కాసం వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు. భాజపా రిజర్వేషన్లు రద్దు చేస్తుందని అన్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజాప్రతినిధుల కోర్టు విచారిస్తున్న ఈ కేసును కొట్టివేయాలని రేవంత్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేయగా.. విచారణ జరిపిన హైకోర్టు ఇవాళ ఆదేశాలు జారీ చేసింది.



# ఉద్యోగం ఇప్పిస్తామని డబ్బులు వసూలు

శ్రీరాంపూర్(జనంసాక్షి): రైల్వే లో ఉద్యోగం ఇప్పిస్తామని శ్రీరాంపూర్ ఆర్కే 6 కొత్త రోడ్ కి చెందిన అంగడి రాజేష్, గండు కిరణ్ అనే వ్యక్తులు ఆరు లక్షల రూపాయలు తీసుకొని మోసం చేయడమే కాకుండా డబ్బులు ఇవ్వమని అడిగినందుకు తన పై దాడిచేసి కొట్టారని శ్రీరాంపూర్ కృష్ణ కాలనీ నివాసి అయిన నీరటి సురేష్ తెలిపారు. బాధితుడి తెలిపిన వివరాల ప్రకారం గత మూడు సంవత్సరాల క్రితం రైల్వే లో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పిన కిరణ్,రాజేష్ లకు ఫోన్ పే ద్వారా 3 లక్షలు,క్యాష్ రూపంలో 3 లక్షల రూపాయలు ఇచ్చి మొత్తం 6లక్షలకు ప్రామిసరీ నోట్ వ్రాసి ఇచ్చారని, చాలా సంవత్సరాలు గడుస్తున్నా ఉద్యోగం ఇప్పించకపోవడంతో తన డబ్బులు తనకి కావాలని వారిని కోరగా,జులై 29వ తేదీన అంగడి రాజేష్ అనుచరుడు అక్బర్ అనే అతను నీ ఉద్యోగం విషయం మాట్లాడుదాం కృష్ణ కాలనీ శాంతి స్టేడియం కి రమ్మనగా అతడి మాటలు నమ్మి ఒక్కడినే వెళ్లగా అక్బర్ తన అనుచరులతో కులం పేరుతో దూషిస్తూ ఒక్క సారి దాడి చేసి విశక్షణ రహితంగా కొట్టారని తెలిపాడు. వాళ్ల దాడిలో గాయపడిన బాధితుడు నీరటి సురేష్ మంచిర్యాల ప్రభుత్వ దవాఖానలో శిఖిస్తా తీసుకుంటానాడు. శిఖిస్తా పొందుతున్న సురేష్ ని స్థానిక బిజెపి నాయకులు శుక్రవారం పరామర్శించిన్నారు. సురేష్ పైన దాడి చేసిన వారిని శిక్షించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై కేంద్ర వైఖరి వెల్లడించాలి

**జన సమితి నేత నరసయ్య డిమాండ్**




**హైదరాబాద్ (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు విషయంలో కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని వెంటనే తెలియజేయాలని తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం నాంపల్లి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు... కేంద్ర ప్రభుత్వ వైఖరి రి అనే అంశంపై తెలంగాణ జన సమితి సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేస్తున్న రౌండ్ టేబుల్ సమావేశానికి బీసీ సోదరులందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవటానికి రాష్ట్రాల్లో కొన్ని శక్తులు కుట్రలు చేస్తున్నాయని, ఎవరు ఎన్ని కుట్రలు చేసినా బీసీ రిజర్వేషన్లు అమలు కోసం ఐక్యతతో పనిచేయాలని నరసయ్య కోరారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ జన సమితి నగర ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ అఫ్జల్, నగర ఉపాధ్యక్షులు లక్ష్మణ్, జైపాల్ రెడ్డి, లీగల్ సెల్ కన్వీనర్ ఇస్మాయిల్, ముషీరాబాద్ కన్వీనర్ మెరుగు శ్రీనివాస్ యాదవ్, బీసీ జన సమితి అధ్యక్షుడు ఎస్ జస్వంత్ కుమార్ నగర కోశాధికారి సురేష్ కుమార్, కోఆర్డినేటర్ రవికాంత్, జూబ్లీహిల్స్ ఇన్చార్జి హనుమంతు గౌడ్, గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు గుండెబోయిన రవీందర్ యాదవ్, కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు అజయ్ గౌడ్, నగర ఉపాధ్యక్షుడు , అడిక్మెట్ డివిజన్ అధ్యక్షుడు కాకునూరు సుధాకర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటయ్య, నాయకులు పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్, జగదీశ్ రెడ్డిలపై కేసు కొట్టివేత

**ఇరువురికి హైకోర్టులో ఊరట**

**హైదరాబాద్, ఆగస్ట్1 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఇరువురిపై మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోద్కెన కేసును న్యాయస్థానం కొట్టేసింది. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తనపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేశారని తీన్మార్ మల్లన్న ఫిర్యాదు మేరకు కేటీ-ఆర్, జగదీష్ రెడ్డిపై కేసు నమోదు చేశారు పోలీసులు. అయితే తమపై నమోద్కెన కేసును కొట్టేయాలని కేటీఆర్, జగదీష్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. గత కొన్ని నెలలుగా న్యాయస్థానంలో వాదనలు వినిపించారు ఇరువైపు న్యాయవాదులు. ఇరువైపులా వాదనలు ముగియడంతో గత నెల 11న తీర్పు రిజర్వ్ చేసింది హైకోర్టు. ఫేక్ వీడియోలపై ఎలాంటి ఆధారాలు లేవని తీన్మార్ మల్లన్న దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ మేరకు శుక్రవారం కేసును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో కేటీఆర్, జగదీష్ రెడ్డికి భారీ ఉపశమనం లభించింది.

# గోవింద్‌తండాలో భూ వివాదమై పత్తి పంట ధ్వంసం

**కారేపల్లి, ఆగస్టు 01 (జనంసాక్షి) :** ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం గోవింద్‌తండాలో భూమి వివాదమై పత్తి పంటను ధ్వంసం చేసిన ఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన కథనం ప్రకారం.. గోవింద్‌తండాకు చెందిన బర్మావత్ భద్రు, బర్మావత్ రాందాస్ వరసకు సోదరులు. 1998 సంవత్సరంలో బర్మావత్ భద్రు తనకు ఉన్న రెండు ఎకరాల్లో కుటుంబ అవసరాలకు ఒక ఎకరాన్ని బర్మావత్ రాందాస్‌కు అమ్మాడు. దానికి సంబంధించి సాదాబైనామా సందర్భంగా పట్టా చేయించుకోవాటానికి లింక్ డ్యాకుమెంట్ కావాలని భద్రును రాందాస్ కోరాడు. దీంతో భద్రు తాను గతంలో కొనుగోలు చేసిన 2 ఎకరాల లింక్ డాక్యుమెంట్ ఇచ్చాడు. ఇదే అదనుగా చేసుకున్న రాందాస్ ఆ లింక్ డాక్యుమెంట్‌తో తాను కొనుగోలు చేసిన ఎకరంతోపాటు భద్రుకు చెందిన ఎకరం భూమిని కూడా తన పేరుపై పట్టా చేయించుకున్నాడు. ఈ క్రమంలో ఎవరూ లేని సమయంలో రాందాస్ గురువారం రాత్రి పత్తి పంటను ట్రాక్టర్‌తో ధ్వంసం చేసి పరారయ్యాడు.

# నేడు వివా కామ్రేడ్ రవి పుస్తకావిష్కరణ

**హైదరాబాద్ (జనంసాక్షి) :** విప్లవ రచయిత విప్లవోద్యమ నాయకుడు కామ్రేడ్ మంజీర జ్ఞాపకాలుగా వస్తున్న "వివా కామ్రేడ్ రవి" పుస్తకావిష్కరణ జరగనుంది. ఆగస్టు 2 సాయింత్రం 6 గంటలకు హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం దొడ్డి కొమరయ్య హాల్లో మంజీర పుస్తకావిష్కరణ సభ నిర్వహిస్తున్నట్టు విప్లవ రచయితల సంఘం తెలిపింది. సుధాకర్ అధ్యక్షతన జరిగే ఈ సభలో నరేష్ కుమార్, స్నేహ, పద్మ కుమారి, పాణి, కరుణ, ఎన్ వేణుగోపాల్, ఏకే ప్రభాకర్ లు వక్తలుగా పాల్గొంటారని, మంజీర కవిత్వ పఠనం ఉంటుందని తెలిపింది.

# కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు రాజకీయాలు

- ఆద్రాకు మేలు చేసేలా గతంలో నిర్ణయాలు
- తప్పిదాలు సరిదిద్దేలా కాంగ్రెస్ అడుగులు
- పాదయాత్రలో బిఆర్ఎస్‌పై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఘాటు విమర్శలు



**వికారాబాద్, ఆగస్ట్1 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ అధినాయకత్వంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. బనకచర్ల విషయంలో గత పాలకులదే ముమ్మాటికీ తప్పని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు రాజకీయాలు చేసి ఆంధ్రా పాలకులకు మేలు చేశారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతల తప్పిదాలను సరిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దంగా ఉందని ఆ దిశగా అడుగులు వేస్తోందని ఉద్ఘాటించారు. తాకట్టు పెట్టిన వాటాను వెనక్కు తేవడానికి ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్ నాయకులు తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు.

ఇవా(శుక్రవారం) వికారాబాద్ జిల్లా పరిగిలో మహేష్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా పరిగిలో జనహిత పాదయాత్ర ముగింపు అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో 2014 నుంచి మొన్నటి వరకు గత బీఆర్ఎస్ పాలకులు చేసిన తప్పిదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. అప్పటి ఆంధ్రా పాలకులకు కేసీఆర్, హరీష్‌రావు తలొగ్గి కాంప్రమైజ్ అయ్యారని ఫైర్ అయ్యారు.

బనకచర్ల ప్రాజెక్టు సంపూర్ణంగా పూర్తయితే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మహేష్ కుమార్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి ప్రాజెక్టు నిర్మాణానికి అడ్డుకట్ట వేశామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ నాయకుల తప్పిదాలు బయటకు వస్తాయని పసిగట్టి తమ ప్రభుత్వంపై ముందే ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. బనకచర్ల విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం తప్పు చేసింది... దాన్ని సరిదిద్దే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. మహేష్ కుమార్ గౌడ్ పరిగి నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో ముఖ్య ఉద్దేశం ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం కావడం, వారి సమస్యలు తెలుసుకోవడం అని ఆయన స్పష్టంగా తెలిపారు. మేము అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యలో ఉండాలన్న ఉద్దేశంతోనే ఈ పాదయాత్రను ప్రారంభించాం. ఇది కేవలం ఒక రాజకీయ కార్యక్రమం కాదు. ప్రజల జీవితాల్లో ఎదుర వుతున్న వాస్తవాలను నేరుగా తెలుసుకోవడానికి, వారి సలహాలు, సూచనలు స్వీకరించడానికి ఇదొక సాధనంలా వుంది,‘ అని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గాంధీ యాత్రల నుండి రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర వరకు పాదయాత్రలు దేశ ప్రజలను చైతన్యపరిచిన ఉదాహరణలుగా నిలిచాయని గౌడ్ గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన పాదయాత్రలు కూడా ప్రజల్లో కొత్త ఆశలు నింపాయన్నారు. అదే దారిలో టీ-పీసీసీ ఈ పాదయాత్రకు శ్రీకారం చుట్టిందని చెప్పారు. ఈ యాత్రలో ఏఐసీసీ నాయకురాలు మీనాక్షి నటరాజన్‌తో పాటు- రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. తదుపరి పాదయాత్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొననున్నట్లు మహేష్ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏడున్నర లక్షల కోట్ల అప్పులతో తాము అధికారం చేపట్టామని, అయినప్పటికీ ప్రతి నెలా 6 వేల కోట్ల అప్పు చెల్లిస్తూ, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గౌడ్ వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల నిబంధనపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టు-బడి ఉందని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకే స్పందనగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. వారికి న్యాయం చేయడమే మా లక్ష్యం, అంటూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

# ప్రజాశాస్త్రవేత్త పీఎం భార్గవ

**విజ్ఞానదర్శిని వ్యవస్థాపకులు టి రమేష్**





**హైదరాబాద్ (జనంసాక్షి) :** దేశంలో అశాస్త్రీయ అంశాల్ని పారద్రోలి శాస్త్రీయ ఆలోచనల్ని నింపడంలో జీవితాంతం కృషి చేసిన గొప్ప శాస్త్రవేత్త పీఎం భార్గవ అని విజ్ఞానదర్శిని వ్యవస్థాపకులు టి రమేష్ అన్నారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని షాహెబ్ హాల్‌లో పద్మభూషణ్ పీఎం భార్గవ 8వ వర్ధంతి సభ అధ్యక్షత వహించి ఆయన భార్గవ గొప్పతనాన్ని వివరించారు. అందరూ ఒక నిమిషం పాటు మౌనం పాటించి భార్గవ గారికి సంతాపం తెలిపిన తర్వాత నినాదాలతో సభ కొనసాగింది. "మెథడ్ ఆఫ్ సైన్స్" అనే ఎగ్జిబిషన్. రూపకర్తగా, రాజ్యాంగంలో ఆర్టికల్ 51 ఏ(హెచ్) రూపకర్తగా, మానవవాద ఆలోచనలకు దన్నుగా నిలిచిన పీఎం భార్గవ కృషి ప్రజలకు తెలియజేయాలని మానవవికాస వేదిక సంయుక్త కార్యదర్శి డీ.హనుమంతరావు అన్నారు. తెలంగాణ ప్రజాసాంస్కృతిక వేదిక (టీపీఎస్కే) కన్వీనర్ భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మూఢనమ్మకాలు రాజ్యం ఏలుతున్న ఈ సందర్భంలో భార్గవ అవసరం ఈ సమాజానికి ఉంది అన్నారు. రాన్రాను కులమతాలను ప్రజలపై రుద్ది ప్రజల్ని మూఢత్వంలోకి నెడుతూ దాన్ని ప్రశ్నిస్తే దాడి చేస్తున్న ఈ పరిస్థితుల్లో భార్గవ గారి కృషి స్ఫూర్తిని అందిస్తుంది అని దళిత బహుజన ఫ్రంట్ నాయకులు శంకర్ అన్నారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు దేశంలో మూఢనమ్మకాల వెనుకనున్న దోపిడి కుట్రలను వ్యతిరేకించాలని, ప్రభుత్వాలే అశాస్త్రీయతను ప్రచారం చేయడం ఘోరం అన్నారు.

డాక్టర్ పీఎం భార్గవ కృషి నేటి యువతకు చేరాలి. వీలైతే నేనే కరపత్రాలు ముద్రించి పంపిస్తాను అని కుల నిర్మూలన సంఘం గౌరవ అధ్యక్షులు గుత్తా జ్యోష్ణ అన్నారు. ఈ సమావేశంలో మానవ వికాస వేదిక అధ్యక్షులు బి.సాంబశివరావు భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 51 ఏ(హెచ్) ఎలా రూపొందిందో, దాని వెనుక భార్గవ కృషి ఏమిటో వివరించారు. భారతదేశ శాస్త్ర సాంకేతిక ప్రగతికి భార్గవ చేసిన కృషి ఎనలేనిది అని అన్నారు. ఈ సభలో పాల్గొన్న వారిలో 5 జట్లుగా సైన్స్ క్విజ్ నిర్వహించి అందరికీ బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన దర్శిని కార్యదర్శి మొహమ్మద్ అలీ, జేవీవీ నాయకులు కొండల్ రావు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్, ఎస్ఎఫ్ఐ కార్యదర్శి నాగరాజు,టీపీటీఎల్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయ్, నేత్ర శరీర దానాల సంఘం నాయకులు ఈశ్వర్ లింగం, విజ్ఞాన దర్శిని రాష్ట్ర నాయకులు జయప్రకాష్, శోభా రాణి, పద్మ, నవీన్, బన్నీ, మల్లికార్జున, తదితరులు పాల్గొనారు.

# బీజేపీ కీలక రంగాల్లో దశాబ్ద కాలం వైఫల్యం

*భారతీయ జనతా పార్టీ (బీజేపీ)2014 నుండి నరేంద్ర మోదీ నాయకత్వంలో అధికారంలోకి వచ్చినప్పటి నుండి, ఆర్థిక, విద్యా, పారిశ్రామిక, రక్షణ, విదేశాంగ విధానాలలో అనేక సంస్కరణలను ప్రవేశపెట్టింది. అయితే, ఈ విధానాలు ఫలప్రదం కాకపోవడంతో, అవి వైఫల్యం పొందినట్లు విమర్శలు వెల్లువెత్తాయి. ఈ వ్యాసంలో, పైన పేర్కొన్న ప్రతి విధానంలోని వైఫల్యాలను ఉదాహరణలతో, భారత ప్రభుత్వం, స్వాతంత్ర్య సంస్థలు అధికారికంగా వెల్లడించిన గణాంకాల ఆధారంగా విశ్లేషించి, విమర్శనాత్మక పరిశీలన చేద్దాం.*




**1. ఆర్థిక విధానాలు, వాగ్దానాలు :**
బీజేపీ ఆర్థిక విధానాలు నియో-లిబరల్ చట్రంలో ఆధారపడి, ప్రైవేటీకరణ, విదేశీ పెట్టుబడుల ఉదారీకరణ, అలాగే "మేక్ ఇన్ ఇండియా" వంటి కార్యక్రమాలపై దృష్టి పెట్టింది. అయితే, ఈ విధానాలు ఆచరణలో ఆశించిన ఫలితాలను ఇవ్వలేదు. ఉదాహరణలు, గణాంకాలను అనుసరించి చూస్తే ప్రధానంగా...
**డీమోనిటైజేషన్ :** నవంబర్ 8, 2016న ప్రకటించిన నోట్ల రద్దు నిర్ణయం, నల్లధనం అలాగే నకిలీ నోట్లను అరికట్టడం కోసం తీసుకున్నది. అయితే, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) నివేదిక ప్రకారం, 99.3 శాతం నోట్లు తిరిగి బ్యాంకులకు చేరాయి. నల్లధన నిర్మూలన లక్ష్యం విఫలమైంది. ఈ నిర్ణయం వల్ల చిన్న, మధ్య తరగతి వ్యాపారాలు ఘోరంగా దెబ్బతిన్నాయి. అలాగే 2016-17లో జీడీపీ వృద్ధి రేటు 8.2 శాతం నుండి 7.1 శాతానికి పడిపోయింది.
**2. జీఎస్‌టీ అమలు :** వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) ఒకే దేశం, ఒకే పన్ను అనే లక్ష్యంతో ప్రవేశపెట్టబడింది. కానీ, దీని సంక్లిష్టమైన నిర్మా ణం మరియు బహుళ పన్ను రేట్లు చిన్న వ్యాపారులకు భారంగా మారాయి. 2017-18లో జీఎస్‌టీ వసూళ్లు లక్ష్యం రూ. 13.48 లక్షల కోట్లు కంటే తక్కువగా రూ. 11.77 లక్షల కోట్లు నమోదయ్యాయి.
**నిరుద్యోగం:** నీతి ఆయోగ్ డేటా ప్రకారం, 2018లో నిరుద్యోగ రేటు 6.1 శాతానికి చేరింది. ఇది గత 45 సంవత్సరాలలో కంటే అత్యధికం. "మేక్ ఇన్ ఇండియా" కార్యక్రమం ఉద్యోగ సృష్టిలో విఫలమైంది, ఎందుకంటే తయారీ రంగం జీడీపీలో 16 శాతం వాటాను మాత్రమే కలిగి ఉంది (2014-2024). బీజేపీ ఆర్థిక విధానాలు కార్పొరేట్ రంగానికి లబ్ధి చేకూర్చినప్పటికీ, సామాన్య ప్రజలకు ఆర్థిక ఒత్తిడి తప్పలేదు. ఆర్థిక అసమానతలు పెరిగాయి, ఆక్స్‌ఫామ్ నివేదిక (2023) ప్రకారం, భారతదేశంలో 1 శాతం ధనవంతులు 40 శాతం సంపదను నియంత్రిస్తున్నారు.

**3. విద్యా విధానంలో సంస్కరణలు:**
2014 నుండి బీజేపీ విద్యా విధానం, నూతన విద్యా విధానం (ఎన్‌ఈపీ 2020) అలాగే "డిజిటల్ ఇండియా" వంటి కార్యక్రమాలపై ఆధారపడింది. అయితే, ఈ సంస్కరణలు విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో విఫలమయ్యాయి. ఉదాహరణలు నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్‌ఈపీ) 2020 అమలు చేయాల్సిన లక్ష్యం 6 శాతం జీడీపీని విద్యకు కేటాయించాలని సూచించింది. కానీ, 2023-24 బడ్జెట్‌లో విద్యకు కేటాయింపు 2.9 శాతం మాత్రమే సమకూర్చ గలిగింది. ఈ చిన్న మొత్తంతో పాఠశాలలు, కళాశాలలలో మౌలిక సదుపాయాల కొరతను పరిష్కరించలేకపోయింది.
**డిజిటల్ విద్య:** కోవిడ్-19 సమయంలో ఆన్‌లైన్ విద్యను ప్రోత్సహించారు, కానీ ఎన్.ఎస్.ఎస్.ఓ-2021 సర్వే ప్రకారం చూస్తే గ్రామీణ ప్రాంతాల్లో 65 శాతం విద్యార్థులకు ఇంటర్నెట్ లేదా స్మార్ట్‌ఫోన్ అందుబాటులో లేదు. దీని వల్ల విద్యా అసమానతలు పెరిగాయి.పాఠశాల డ్రాపౌట్స్ రేటు యూ.డీ.ఐ.ఎస్.ఈ. (2022) డేటా ప్రకారం, ఉన్నత పాఠశాల స్థాయిలో డ్రాపౌట్ రేటు 12.6 శాతంగా ఉంది, ఇది ఎన్.ఈ.పీ. లక్ష్యాలకు విరుద్ధంగా ఉంది. బీజేపీ హయాంలో మౌలికంగా విద్యా విధానం సైద్ధాంతికంగా ఆకర్షణీయంగా ఉన్నప్పటికీ, అమలులో నిర్లక్ష్యం, నిధుల కొరత వల్ల విద్యా నాణ్యత మెరుగుపడలేదు. హర్యానా వంటి కొన్ని బీజేపీ పాలిత రాష్ట్రాలలో హిందూ మత సంబంధిత అంశాలను పాఠ్యాంశంలో చేర్చడం వివాదాస్పదమైంది. ఇది విద్యా వ్యవస్థ సమగ్రతపై ప్రశ్నలు లేవనెత్తింది.

**4. పారిశ్రామిక విధానం:**
"మేక్ ఇన్ ఇండియా" (2014) భారతదేశాన్ని తయారీ కేంద్రంగా మార్చడం లక్ష్యంగా ప్రారంభించబడింది. అయితే, ఈ కార్యక్రమం ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. ఉదాహరణకు తయారీ రంగం వాటా సీ.ఎం.ఐ.ఈ. -2023 డేటా ప్రకారం, తయారీ రంగం జీడీపీలో వాటా 2014లో 16 శాతం నుండి 2023లో 14 శాతానికి తగ్గింది. ఈ రంగంలో ఉద్యోగ సృష్టి కూడా నిరాశాజనకంగా ఉంది. ప్రొడక్షన్-లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్‌ఐ) స్కీమ్ 2020లో బీజేపీ ప్రభుత్వం చేత ప్రవేశపెట్టబడింది. కానీ, దీని ప్రభావం పరిమితంగా ఉంది. ఎలక్ట్రానిక్స్ రంగంలో కొంత విజయం సాధించినప్ప టికీ, ఇతర రంగాలు (వస్త్ర, ఆటోమొబైల్) మొదలైన రంగాలు వెనుకబడి ఉన్నాయి.

విదేశీ పెట్టుబడులు (ఎఫ్.డీ.ఐ.) ఉదారీకరణ జరిగినప్పటికీ, యూఎన్‌సీ టీఏడీ -2023 నివేదిక ప్రకారం, భారతదేశం ఎఫ్.డీ.ఎ. విషయంలో చై నా, సింగపూర్ వంటి దేశాలతో పోటీపడలేకపోయింది. 2022లో భారతదేశ ఎఫ్.డీ.ఐ. $49 బిలియన్లు, చైనా $189 బిలియన్లు. "మేక్ ఇన్ ఇండియా" ప్రచారంలో బలంగా ఉన్నప్పటికీ, శ్రమ చట్టాల సడలింపు అలాగే పర్యావరణ నిబంధనల తగ్గింపు వంటివి విమర్శలకు దారితీసింది. ఈ విధానం కార్మికుల హక్కులను దెబ్బతీసిందని, పర్యావరణానికి హాని కలిగించిందని విమర్శకులు ఆరోపిస్తున్నారు.

**5). డిఫెన్స్ పాలసీ:**
బీజేపీ రక్షణ విధానం (డిఫెన్స్ పాలసీ) స్వదేశీ ఆయుధ తయారీ, రక్షణ (సైనిక ) ఆధునీకరణపై దృష్టి పెట్టింది. అయితే, ఈ రంగంలో పురోగతి నెమ్మదిగా ఉంది. ఉదాహరణకు రఫేల్ యుద్ధ విమానాల డీల్ వివాదం 2016లో ఫ్రాన్స్‌తో కుదిరిన రఫేల్ యుద్ధ విమానాల ఒప్పందం అవినీతి ఆరోపణలతో వివాదాస్పదమైంది. కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (సీఏజీ) నివేదిక - 2019లో ఈ ఒప్పందంలో ధరల అస్పష్టతను గుర్తించింది.
**స్వదేశీ రక్షణ:** డీఆర్‌డీఓ మరియు హెచ్‌ఏఎల్ వంటి సంస్థలు స్వదేశీ ఆయుధాల తయారీలో వెనుకబడి ఉన్నాయి. ఎస్‌ఐపీఆర్‌ఐ(2023) డేటా ప్రకారం, భారతదేశం ఇప్పటికీ 70 శాతం ఆయుధాలను రష్యా , అమెరికా, ఫ్రాన్స్ నుండి దిగుమతి చేసుకుంటోంది. 2023-24లో మన దేశ రక్షణ బడ్జెట్ రూ.5.94 లక్షల కోట్లు, కానీ ఆధునీకరణకు కేటాయింపులు 22 శాతం మాత్రమే. ఇది మన దేశ రక్షణ అవసరాలకు సరిపోదు.రక్షణ రంగంలో స్వావలంబన లక్ష్యం నీరుగారింది. విదేశీ ఒప్పందాలపై ఆధారపడటం, అవినీతి ఆరోపణలు ఈ రంగంలో ప్రభుత్వ విశ్వసనీయతను దెబ్బతీశాయి.


**5. విదేశాంగ విధానం:**
బీజేపీ విదేశాంగ విధానం "నైబర్‌హుడ్ ఫస్ట్" మరియు "యాక్ట్ ఈస్ట్" వంటి వ్యూహాలపై ఆధారపడింది. అయితే, ఈ విధానాలు భారతదేశ జాతీయ ఆసక్తులను రక్షించడంలో విఫలమయ్యాయి. ఉదాహరణలకు చైనా సరిహద్దు వివాదం: 2020 గల్వాన్ ఘర్షణలో 20 మంది భారత సైనికులు మరణించారు. చైనా లైన్ ఆఫ్ కంట్రోల్ (ఎల్‌ఓసీ) వెంబడి భారీ సైనిక నిర్మాణం చేపట్టింది, కానీ భారత ప్రభుత్వం దీనిని సమర్థవంతంగా ఎదుర్కోలేకపోయింది. పాకిస్తాన్‌తో సంబంధాలను చూస్తే 2019 పుల్వామా దాడి తర్వాత బాలాకోట్ ఎయిర్‌స్ట్రైక్ జరిగినప్పటికీ, ఉగ్రవాద దాడులు కొనసాగుతున్నాయి. 2023లో జమ్మూ, కాశ్మీరులో ఉగ్రవాద ఘటనలు 20 శాతం పెరిగాయి (ఎం.హెచ్.ఏ. డేటా).
సార్క్ వైఫల్యం: "నైబర్‌హుడ్ ఫస్ట్" విధానం సౌత్ ఆసియాలో సహకారాన్ని పెంచలేకపోయింది. 2016 తర్వాత సార్క్ దేశాల మధ్య సమావేశాలు జరగలేదు. భారత విదేశాంగ విధానం మోదీ వ్యక్తిగత ఇమేజ్‌పై ఆధారపడినప్పటికీ, భారతదేశం జాతీయ భద్రత అలాగే ప్రాంతీయ ప్రభావాన్ని కాపాడుకోలేకపోయింది. "విశ్వ బంధు" భావన ప్రచారం కోసం ఉన్నప్పటికీ, చైనా, పాకిస్తాన్ వంటి దేశాలతో వివాదాలు తీవ్రమయ్యాయి. భారత దేశానికి చుట్టూ ఉన్న చైనా, పాకిస్తాన్, నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక, మాల్దీవులు మొదలైనవి మనకు శత్రు దేశాలుగా మారాయి.
బీజేపీ 2014 నుండి అమలు చేసిన ఆర్థిక, విద్యా, పారిశ్రామిక, రక్షణ, మరియు విదేశాంగ విధానాలు ఆకర్షణీయమైన వాగ్దానాలతో ప్రారంభమైనప్పటికీ,వాటి అమలు అనేక లోపాలు ఉన్నాయని ఆయా రంగాల్లో నిష్ణాతులైన వారి అభిప్రాయం. ప్రధానంగా నిధుల కొరత, వాస్తవిక ప్రణాళిక లేకపోవడం వల్ల వైఫల్యం పొందాయి. డీమోనిటైజేషన్, జీ.ఎస్.టీ. ఆర్థిక సంస్కరణలు అస్తవ్యస్తంగా అమలయ్యాయి. ఎన్.ఈ.పీ. 2020 అమలులో నిర్లక్ష్యం విద్యా రంగాన్ని బలహీనపరిచిందిబీ "మేక్ ఇన్ ఇండియా" ఉద్యోగ సృష్టిలో విఫలమైంది. రక్షణ రంగంలో స్వావలంబన లక్ష్యం నెరవేరలేదు. అలాగే విదేశాంగ విధానం ప్రాంతీయ సవాళ్లను ఎదుర్కోలేకపోయింది. ఈ వైఫల్యాలు బీజేపీ విధానాలలో అనేక లోపాలను సూచిస్తున్నాయి. ఇవి భవిష్యత్ పరిపా లనలకు పాఠాలుగా నిలుస్తాయి.



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496.

# ఏఐ 'బ్రెయిన్ డ్రెయిన్'

**భారతదేశం ఎదుర్కొంటున్న సవాళ్లు, సాధ్యమైన పరిష్కారాలు**




కృత్రిమ మేధస్సు (ఏఐ) సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తోంది. ఆరోగ్యం నుండి విద్య, రవాణా నుండి ఆర్థిక రంగం వరకు, ఏఐ ప్రతి రంగంలోనూ తన ప్రభావాన్ని చూపిస్తోంది. అయితే, ఈ సాంకేతిక పురోగతి వెనుక ఒక తీవ్రమైన సమస్య దాగి ఉంది'బ్రెయిన్ డ్రెయిన్'. భారతదేశం నుండి అత్యంత నైపుణ్యం కలిగిన ఏఐ నిపుణులు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు విదేశాలకు వలస వెళ్తున్నారు. ఈ 'బ్రెయిన్ డ్రెయిన్' భారతదేశం యొక్క ఏఐ అభివృద్ధి సామర్థ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ సమస్య ఎందుకు తలెత్తుతోంది? దీని పరిణామాలు ఏమిటి? దీన్ని ఎదుర్కోవడానికి ఏమి చేయవచ్చు? ఈ సంపాదకీయం ఈ అంశాలను విశ్లేషిస్తుంది.
'బ్రెయిన్ డ్రెయిన్' అనేది నైపుణ్యం కలిగిన వ్యక్తులు ఉన్నత వేతనాలు, మెరుగైన పరిశోధన సౌకర్యాలు, జీవన ప్రమాణాల కోసం విదేశాలకు వలస వెళ్లే దృగ్విషయం. భారతదేశంలో ఈ సమస్య దశాబ్దాలుగా కొనసాగుతోంది. మోర్గాన్ స్టాన్లీ నివేదిక ప్రకారం, 2015 నుండి దాదాపు 9 లక్షల మంది భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకున్నారు, మరియు 23,000 మంది ధనవంతులు దేశాన్ని వీడారు. ఏటా 60,000 నుండి 75,000 మంది డాక్టర్లు, ఇంజనీర్లు ఉన్నత అవకాశాల కోసం విదేశాలకు వెళ్తున్నారు. ఏఐ రంగంలో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంది. అమెరికాలోని ప్రముఖ ఏఐ కంపెనీలలో 65% కంపెనీలకు భారతీయ సంతతి నాయకులు ఉన్నార ని, మరియు ఏఐ సంబంధిత గ్రాడ్యుయేట్ విద్యార్థులలో 70% మంది అంతర్జాతీయ విద్యార్థులని ఒక నివేదిక సూచిస్తోంది. ఈ గణాంకాలు భారత దేశం యొక్క ప్రతిభను విదేశాలు ఎలా ఆకర్షిస్తున్నాయో స్పష్టం చేస్తాయి.
ఏఐ 'బ్రెయిన్ డ్రెయిన్'కు ప్రధాన కారణాలు ఏమిటి? మొదటిది, భారతదేశంలో ఉన్నత విద్యా సౌకర్యాలు, పరిశోధన సౌలభ్యం లోపించడం. దేశంలోని ప్రముఖ ఇంజనీరింగ్, టెక్నాలజీ సంస్థలు కేవలం 2% మంది అర్హులైన విద్యార్థులను మాత్రమే చేర్చుకోగలవు. రెండవది, పరిశోధన మరియు అభివృద్ధి (ఆర్‌అండ్‌డీ) కోసం తగిన నిధులు లేకపోవడం. భారతదేశం యొక్క ఆర్‌అండ్‌డీ ఖర్చు జిడిపిలో కేవలం 0.7% మాత్రమే, ఇది అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే చాలా తక్కువ. మూడవది, భారతదేశంలో వేతనాలు అంతర్జాతీయ ప్రమాణాలతో పోలిస్తే తక్కువగా ఉండటం. ఉదాహరణకు, అమెరికాలో ఏఐ నిపుణులు ఏడంకెల వేతనాలు పొందుతుండగా, భారతదేశంలో అలాంటి అవకాశాలు అరుదు. నాల్గవది, వృత్తిపరమైన ఎదుగుదలకు అవకాశాలు పరిమితంగా ఉండటం. ఈ కారణాల వల్ల యువ ఏఐ నిపుణులు విదేశాల వైపు చూస్తున్నారు.
ఈ 'బ్రెయిన్ డ్రెయిన్' యొక్క పరిణామాలు తీవ్రమైనవి. మొదట, మానవ వనరుల కొరత. ఆరోగ్య, ఇంజనీరింగ్, టెక్నాలజీ వంటి కీలక రంగాలలో నైపుణ్యం కలిగిన నిపుణుల కొరత ఏర్పడుతోంది. ఉదాహరణకు, భారతదేశంలో ప్రతి 1,700 మందికి ఒక డాక్టర్ మాత్రమే ఉన్నారు, ఇది అవసరమైన సంఖ్యలో 50% కంటే తక్కువ. రెండవది, ఆవిష్కరణలు, పరిశోధనలలో వెనుకబాటు. నైపుణ్యం కలిగిన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు విదేశాలకు వెళ్లడం వల్ల ఏఐ వంటి అధునాతన సాంకేతికతల అభివృద్ధి మందగిస్తోంది. మూడవది, ఆర్థిక నష్టం. భారతదేశం విద్యపై ఖర్చు చేసిన డబ్బు విదేశాలకు వెళ్లిన వారి ద్వారా వృథా అవుతోంది. ఏటా దాదాపు 50,000 కోట్ల రూపాయలు విదేశీ విద్య కోసం ఖర్చవుతున్నాయి, మరియు 2024 నాటికి ఈ సంఖ్య 80 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. నాల్గవది, సామాజిక, సాంస్కృతి క ప్రభావం. పట్టణ ఉన్నత వర్గం విదేశాలకు వెళ్లడం వల్ల సామాజిక అసమానతలు పెరుగుతున్నాయి, స్థానిక సమాజంలో ఆవిష్కరణలకు ఊతం ఇచ్చే వారి సంఖ్య తగ్గుతోంది.
అయితే, ఈ 'బ్రెయిన్ డ్రెయిన్'ను 'బ్రెయిన్ గెయిన్'గా మార్చే అవకాశం భారతదేశానికి ఉంది. గత కొన్ని సంవత్సరాలలో రివర్స్ బ్రెయిన్ డ్రెయిన్ ధోరణి కనిపిస్తోంది. కోవిడ్-19, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, విదేశాలలో జీవన వ్యయం పెరగడం వంటి కారణాల తో కొంతమంది భారతీయ ఏఐ నిపుణులు, ఐఐటీ గ్రాడ్యుయేట్లు, ఎంబీఏ విద్యార్థులు స్వదేశానికి తిరిగి వస్తున్నారు. ఈ ధోరణిని ఉపయోగించు కోవడానికి భారతదేశం వ్యూహాత్మక చర్యలు తీసుకోవాలి.
పరిష్కారాలు ఏమిటి? మొదట, విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం. విదేశీ విశ్వవిద్యాలయాలను భారతదేశంలో క్యాంపస్‌లు ఏర్పాటు చేయడా నికి అనుమతించడం ద్వారా విద్యార్థులు దేశంలోనే ఉన్నత విద్యను పొందే అవకాశం ఉంటుంది. ఉదాహరణకు, గుజరాత్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ టెక్-సిటీలో రెండు ఆస్ట్రేలియన్ విశ్వవిద్యాలయాలు క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తున్నాయి. రెండవది, ఆర్‌అండ్‌డీలో పెట్టుబడులు పెంచడం. ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు ఆర్‌అండ్‌డీకి ఎక్కువ నిధులు కేటాయించాలి. పన్ను రాయితీలు, ప్రోత్సాహకాల ద్వారా ఏఐ పరిశోధనను ప్రోత్సహించవచ్చు. మూడవది, ఆకర్షణీయమైన ఉద్యోగ అవకాశాలు. పబ్లిక్, ప్రైవేట్ రంగాలు ఏఐ నిపుణులకు గ్లోబల్ ప్రమాణాలకు సమానమైన వేతనాలు, కెరీర్ ఎదుగుదల అవకాశాలు కల్పించాలి. నాల్గవది, రివర్స్ బ్రెయిన్ డ్రెయిన్‌ను ప్రోత్సహించడం. విదేశాల్లో ఉన్న భారతీయ నిపుణులను తిరిగి ఆకర్షించేందుకు ప్రత్యేక పథకాలు, ఇన్సెంటివ్‌లు అందించాలి. చైనా ఇలాంటి విధానాల ద్వారా తమ వలస వెళ్లిన పరిశోధకులను తిరిగి ఆకర్షించడంలో విజయం సాధించింది.
భారతదేశం ఏఐ రంగంలో ప్రపంచ నాయకత్వం సాధించాలంటే, 'బ్రెయిన్ డ్రెయిన్' సమస్యను తప్పనిసరిగా పరిష్కరించాలి. ఇది కేవలం ఆర్థిక సమస్య మాత్రమే కాదు, సామాజిక, సాంస్కృతిక సమస్య కూడా. యువతలో హేతుబద్ధ ఆలోచన, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం ద్వారా, విద్యా, పరిశోధనా సంస్థలను బలోపేతం చేయడం ద్వారా భారతదేశం తన ప్రతిభను నిలుపుకోవచ్చు. ఏఐ రంగంలో భారతదేశం ఒక శక్తివంతమైన కేంద్రంగా మారాలంటే, ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యాసంస్థలు కలిసి పనిచేయాలి. మన ప్రతిభను విదేశాలకు కాకుండా, స్వదేశంలోనే ఉపయోగించుకునే విధంగా వాతావరణం సృష్టించాలి. ఇది సాధిస్తే, భారతదేశం ఏఐ రంగంలో ప్రపంచ నాయకుడిగా అవతరిస్తుంది.



బాలసాని రాజయ్య
విప్లవ రచయితల సంఘం
కరీంనగర్ ఉమ్మడి జిల్లా

## దైవకటాక్షం!



అవిద్య అజ్ఞానం
పేదరికం
అనారోగ్యం
ఇవి మాత్రమే కాదు
కులమతాలు
ఎక్కువతక్కువలు
మూఢ విశ్వాసాలతో
తరతరాలుగా
భారతీయులు!

బైటపడాలంటే
వీళ్ళు ఏం చేస్తారు?
దేవుణ్ణి నమ్ముతారు!
క్రమం తప్పకుండా
పూజలు వ్రతాలు
అభిషేకాలు చేస్తారు!
దేవుడిగుళ్ళకెళ్లి
గుండు కొట్టిస్తారు!

రాజ్యాంగము
ఎన్నికల వ్యవస్థ
ఓటు హక్కు
వీటికున్నశక్తి
వీళ్ళకు తెలీదు!
వీళ్ళకు కావాల్సింది
ఈ జీవితం కాదు!
జీవన్ముక్తి!పరలోకం!

జీవిస్తున్నజీవితంపై
ఆసక్తి లేనివాళ్లకి
ఇక్కడి ప్రభువులు
'ఆ'మార్గంలోనే
దారిచూపిస్తారు!
కుంభమేళాలు
వారికీ
కుంభ కోణాలు వీరికి
ఇద్దరినీ దేవుడు
కటాక్షిస్తాడు!

-తమ్మినేని అక్కిరాజు
హైదరాబాద్

## దిగ్భ్రమ

గాలి ప్రయాణం
రోడ్డు ప్రయాణం
రైలు ప్రయాణం
గుండెల మీద
వేసుకొని చెప్పగలమా
సురక్షితం అని
కోటి ఆశలతో
పతి వద్దకు చేరేందుకు
సతి
కుటుంబము మొత్తం
బ్రిటన్‌లో స్థిర పడేందుకు
కొందరు
గాలి ప్రయాణం గాలిలో
కలిసినట్లు అయే
భోజనం చేస్తున్న మెడికోల
మృత్యుశకటం అయ్యి
ప్రాణాలు హరి
ప్రాణాలు పోసే డాక్టర్ల
కె క్షణకాలం లో
ప్రాణాలు పాయే
దిగ్భ్రమలు
నష్ట పరిహారాలు
ఆత్మ శాంతులు
ట్విట్టర్ వేదికగా ట్వీట్లు
గుండె కోతను
అపగలవా
ఒకరి తప్పు ఇంకొకరి
పై నెత్తివేయడం
కారణాలు ఏవైనా
ఆశలు ఆవిరి
అయ్యి
రెప్పపాటు కాలం
లో సృష్టి వైచిత్రి
అంటూ ముందుకు
ఎగితున్నాం
యుద్ధలకి కోట్ల ఖర్చు
చేసేజి
ఆయుధాలు కొంటున్నాం
ప్రయాణానికి ఉపయోగించే
వాహనాలు సంగతి ఏమిటి
దిగ్భ్రమ తప్ప

ఉమాశేషారావు వైద్య
కామారెడ్డి
9440408080

## పగటి కలలు..!



రాత్రికి రాత్రే ఒక
నగరాన్ని కట్టి
రారాజునై
పరిపాలన
చేసాను
చందమామతో
కరచాలనం
చేసి
ముంగిట్లో నక్షత్రాలను పేర్చుతూ
చక్కటి ముగ్గును అల్లినాను

పెద్ద పెద్ద కిరీటాలు ధరించి
మెరుపు కళలతో ఊరేగినాను
కోట్ల జనాల మధ్యలో ప్రత్యేకించి
ఒక మైలురాయిగా నిలబడ్డాను
అక్షరాల్ని జల్లెడతో ఒడబోస్తూ
ఒక కావ్యాన్ని చిగురింపజేసాను

తీరుబడిగా ఒకచోట కూర్చుని
ఊహల్లో గాలిమేడలు కట్టాను
పొద్దుగాలే సూర్యున్ని నిద్రలేపి
కిరణాల్ని వంచి బుట్టలల్లుతాను
కుంచెతో చిత్రాలను గీస్తూ
వాటికి ప్రాణం పోసి ఆడిస్తాను

పగటి కలలతో వాస్తవంలోకి వెళ్లి
నాకు నేను ఉవిల్లూరుతుంటాను
బాగా అలిసిపోయినప్పుడు
భూమిని పరుచుకుని సేద తీరి
కలల నావపై తేలియాడుతాను

- నరెద్దుల రాజారెడ్డి
సెల్ : 9666016636



## "మా-నవ-జాతి"

ఏఐతో ఇమేజ్,
సోల్ లేని ఫేజ్!
ఇంటర్నెట్ వెబ్ పేజీ,
పలు అంశాల స్టోరేజీ!
వీడియో కాల్ లో ముచ్చట్లు,
రియాలిటీలో ఇక్కట్లు!
సోషల్ మీడియా స్క్రోలింగ్,
మురిపెంగా చాటింగ్!
క్లిక్ తో అద్భుతాలు,
సెకనులో చిత్రాలు!
ఇన్‌స్టాగ్రామ్ రీల్స్,
వినోదానికి వీల్స్!
నిశ్శబ్ద అలజడి,
ఈ ఫోమో ఒరవడి!
నేటితరం వెరైటీ,
ఎమోజీల సొసైటీ!
అందుబాటులో టెక్నాలజీ,
ఇది అంతంలేని ఐడియాలజీ!
చెప్పాల్సినవి పోస్ట్ చేసేయ్..
చెప్పుకోలేనివి డ్రాఫ్ట్ లో ఉంచేయ్..
చెరపలేనివి బ్యాకప్ చేసేయ్..
వదలలేనివి హైడ్‌లో ఉంచేయ్..

ధన్యవాదాలతో,
దివిజ.

# భక్తి పేరిట తొక్కిసలాట

## నలిగిపోతున్న మానవత్వం

హరిద్వార్‌లోని మానసా దేవి ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోగా, 28 మంది గాయపడిన ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది. మెట్లపై కరెంట్ షాక్ తగిలిందన్న పుకారుతో భక్తులు భయాందోళనకు గురై, తోపులాట తొక్కిసలాటగా మారి ఈ విషాదానికి దారితీసింది. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ సానుభూతి వ్యక్తం చేస్తూ, గాయపడినవారి క్షేమం కోసం మానసా దేవిని ప్రార్థించారు. కానీ, ఈ ఘటనను కేవలం దురదృష్టంగా కొట్టిపారేయవచ్చా? లేక మానవ తప్పిదంగా పరిగణించాలా? ఈ ప్రశ్నలు ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఆధ్యాత్మిక కేంద్రాల్లో, సినిమా థియేటర్లలో, క్రీడా స్టేడియాల్లో పదేపదే జరుగుతున్న తొక్కిసలాటలు మానవత్వాన్ని నలిగిపోయేలా చేస్తున్నాయి. ఈ సంఘటనలు మన సమాజం, సంస్కృతి, ఆలోచనా విధానంపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి.
తొక్కిసలాటల చరిత్ర చూస్తే, ఇవి కొత్తవి కావు. 2013లో ప్రయాగలో కుంభమేళా సందర్భంగా రైల్వే స్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో 40 మంది మరణించగా, 45 మంది గాయపడ్డారు. 2011లో కేరళలోని పల్నాడులో 100 మంది, 2008లో రాజస్థాన్ లోని చాముండి దేవి ఆలయంలో 220 మంది, 2005లో మహారాష్ట్రలోని మాందేర్ దేవి ఆలయంలో 340 మంది, 2003లో నాసిక్‌లో 39 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇటీవల 2025 జనవరిలో తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనం కోసం జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మరణించారు. హైదరాబాద్‌లో 'పుష్ప 2' సినిమా ప్రదర్శన సమయంలో సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాటలో 35 ఏళ్ల మహిళ మరణించగా, ఒక బాలుడు గాయపడ్డాడు. ఇలాంటి ఘటనలు ఒక్క ఆధ్యాత్మిక కేంద్రాల్లోనే కాదు, క్రికెట్ స్టేడియాల్లో, సినిమా థియేటర్లలో కూడా జరుగుతున్నాయి. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆర్‌సీబీ జట్టు సన్మాన కార్యక్రమంలో జనం ఎగబడటంతో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలన్నీ ఒకే విషయాన్ని సూచిస్తున్నాయిమన సమాజంలో హేతుబద్ధ ఆలోచన, శాస్త్రీయ దృక్పథం లోపిస్తోంది.
భక్తి పేరిట, అభిమానం పేరిట జరిగే ఈ తొక్కిసలాటలు మానవత్వాన్ని నలిగిపోయేలా చేస్తున్నాయి. దేవుడు సర్వాంతర్యామి అని నమ్మే వారు, ఆలయాలకు వెళ్లకపోతే దైవం కనిపించదని ఎందుకు భావిస్తారు? దేవుని దర్శనం కోసం ప్రాణాలతో ఆటలాడటం ఎంతవరకు సమంజసం? సినిమా తారలు, క్రీడాకారులు, బాబాలు, స్వామీజీలు విలాసవంతమైన జీవితం గడుపుతుంటే, గుడ్డిగా నమ్మే భక్తులు, అభిమానులే ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ విషాదాలకు కారణం మన సంప్రదాయాలు, మూఢనమ్మకాలు, హేతుబద్ధత లేని ఆలోచనా విధానం. "తాంబూలాలు ఇచ్చాము, తన్నుకు చావండి" అన్నట్లుగా మారిన ఈ పరిస్థితి మన సమాజాన్ని ఎక్కడికి తీసుకెళ్తోంది?
సమస్యకు పరిష్కారం ఏమిటి? ముందుగా, ప్రభుత్వాలు, ఆలయ నిర్వాహకులు భద్రతా చర్యలను కఠినంగా అమలు చేయాలి. జన సమూహాన్ని నియంత్రించేందుకు సరైన ఏర్పాట్లు, టోకెన్ విధానం, ఆన్‌లైన్ దర్శన టికెట్లు వంటి నాగరిక పద్ధతులను అవలంబించాలి. రద్దీ సమయాల్లో భక్తుల సంఖ్యను పరిమితం చేయడం, భద్రతా సిబ్బందిని పెంచడం, అత్యవసర వైద్య సౌకర్యాలను అందుబాటులో ఉంచడం అవసరం. అదే సమయంలో, ప్రజల్లో చైతన్యం కల్పించడం కీలకం. భక్తి అనేది ఆలయ దర్శనంలో మాత్రమే కాదు, తోటి మనిషిని ప్రేమించడంలో, అనాథలకు, వికలాంగులకు, వంచితులకు సహాయం చేయడంలో ఉందని అవగాహన కల్పించాలి. దైవత్వం ఆలయాల్లో కాదు, మానవ సేవలోనే దాగి ఉందని తెలుసుకోవాలి.
సోషల్ మీడియా యుగంలో యువత హేతుబద్ధంగా ఆలోచించాలి. సినిమా అభిమానం, భక్తి ఉన్మాదం పేరిట జన సమూహంలోకి ఎగబడటం వల్ల ప్రాణాలు పోతున్నాయి. సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలి, కానీ అవి ప్రాణాలపై ఆటలాడే స్థాయికి వెళ్లకూడదు. "బతికుంటే బలుసాకు తినొచ్చు" అన్న సామెతను గుర్తుంచుకోవాలి. రాజకీయ నాయకులు కూడా జనాభా పెరుగుదలను అభివృద్ధి నిధుల కోసం ఉపయోగించుకునే బదులు,



ప్రజా సంక్షేమం, భద్రతపై దృష్టి పెట్టాలి. దేవుళ్ల పేరిట వ్యాపారాలు చేసే వారు, భక్తుల ప్రాణాలను ఆటపట్టించే వారు సమాజంలో మార్పును అడ్డుకుంటున్నారు.
ఈ తొక్కిసలాటలు కేవలం ఆలయాల్లోనే కాదు, సమాజంలోని మూఢనమ్మకాలు, హేతుబద్ధత లేని ఆలోచనల వల్ల జరుగుతున్నాయి. శాస్త్రీయ దృక్పథం, తాత్విక ఆలోచనలతో యువత ముందుకు రావాలి. "తొక్కిసలాట నుండి కాపాడండి, మనుషులను బతికించండి" అనే ఉద్యమం చెలరేగాలి. దేవాలయాల్లో మోగే గంటలు మరణ మృదంగాలుగా మారకూడదు. మానవత్వం చిగురించేలా, సంపూర్ణ జీవితం గడిపేలా అందరం కలిసి అడుగులు వేద్దాం. ఈ ఆలోచనలు, చర్యలు మన సమాజాన్ని మరింత ఉన్నతంగా నడిపిస్తాయని ఆశిద్దాం.

పూసాల సత్యనారాయణ
సామాజిక విశ్లేషకుడు
(9000792400)

# యాంటీ లార్వా ఆపరేషన్లు ప్రభావవంతంగా చేపట్టాలి

- క్షేత్ర పర్యటనలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వి కర్ణన్

**హైదరాబాద్, ఆగస్టు 1 (జనంసాక్షి) :** నగరంలో పౌర మౌలిక సదుపాయాలను పెంపొందించేందుకు చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వి కర్ణన్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వి కర్ణన్ సికింద్రాబాద్, ఖైరతాబాద్ జోన్లలో క్షేత్ర స్థాయి పర్యటించి పలు పనులను తనిఖీలు చేపట్టారు. వర్షాకాల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమ అమలుతో పాటు మౌలిక సదుపాయాల పెంపొందించేందుకు ఉద్దేశించిన పనుల పురోగతిని సంబంధిత జోనల్ కమిషనర్లు రవి కిరణ్, అనురాగ్ జయంతి లతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పనులను ప్రభావంతంగా చేపట్టేందుకు అధికారులకు మార్గనిర్దేశం చేశారు. మొదట సికింద్రాబాద్ జోనల్ పరిధిలో బాగ్ లింగం పల్లి, పరిసర ప్రాంతంలలో పర్యటించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు క్రమం



తప్పకుండా చేపడుతూ విధులు, పబ్లిక్ ప్లేస్‌లో పరిశుభ్రత, ఆరోగ్య వాతావరణం నెలకొనేలా చూడాలన్నారు. ప్రజల ఫిర్యాదులపై త్వరితంగా స్పందించాలని అధికారులకు స్పష్టంచేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సికింద్రాబాద్ జోనల్ పరిధిలో వర్షాకాల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం అమలు జరుగుతున్న తీరు, సానిటేషన్ పరిస్థితులు, యాంటి లార్వా చర్యలు, రహదారి నిర్వహణ, డ్రైనేజ్ వ్యవస్థల పనితీరు వంటి అంశాలపై కమిషనర్ జోనల్ కమిషనర్, అధికారులతో సమీక్షించారు. చెత్త సేకరణ కేంద్రాలను పరిశీలించి, బహిరంగ ప్రదేశాల్లో శుభ్రతను పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి పారిశుద్ధ్య కార్యక్రమాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. వారు ప్రస్తావించిన సమస్యలపై తక్షణమే స్పందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కమిషనర్ ఖైరతాబాద్ జోన్‌లోని జూబ్లీ హిల్స్ రోడ్డు నంబర్ 44,45 లో జి హెచ్ ఎం సిపార్క్‌ను జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, తదితర అధికారులతో కలిసి సందర్శించారు. పార్క్ లో చేపట్టిన అభివృద్ధి పనుల అమలు పురోగతిని, సివిల్ పనుల ప్రగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అట్టి పార్క్ ను సుందరంగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన పనులను పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. సిటిజన్ ఫ్రెండ్లీ గా పార్క్ గా మార్చేందుకు చేపట్టిన పనుల ప్రాధాన్యత దృష్ట్యా సకాలంలో పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. డిప్యూటీ కమిషనర్లు,ఆంజనేయులు, సమ్మయ్య ఈ ఈ విజయకుమార్ హార్టికల్చర్ అధికారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలి



**మొయినాబాద్, ఆగస్టు 1 (జనం సాక్షి) :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో, తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలని నెరవేర్చాలని సరూర్ నగర్ తహాసిల్దార్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికలో "తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలాన్ని మరియు ఉద్యమకారులకు 25000 పింఛన్లు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని" అదేవిదంగా "తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి', తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వము స్వతంత్ర సమరయోధులుగా గుర్తించాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెనిగె విష్ణువర్ధన్, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ వీరమళ్ళ రామ్, నరసింహ గౌడ్, మోహినాబాద్ మండల ఉద్యమకారుల అధ్యక్షులు న్యాలాటి మహిపాల్,వసుపరి బలరాం,జోర్కా రామ్ ముదిరాజ్, రాజు నాయక్ తదితరులు అన్నారు.

## కాంగ్రెస్ హయాంలోనే పేద ప్రజలకు సముచిత స్థానం

- అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు
- ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు
- కాంగ్రెస్ పార్టీ 23వ వార్డు ఇంచార్జి భరత్ రెడ్డి



**తాండూరు, అగస్టు 1 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేద ప్రజలకు సముచిత స్థానం లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ 23వ వార్డు ఇంచార్జి భరత్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని వాల్మీకి నగర్ 23 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భరత్ రెడ్డి వార్డులోని అర్హులైన నిరుపేదలకు మొదటి విడతగా మంజూరైన రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అదేశాలతో లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంఫిణి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేసే బాధ్యత తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా రేషన్ కార్డులు లేనివారికి వారికి రెండవ విడతలో ఎమ్మెల్యే సహకారంతో అందించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డితోనే అభివృద్ధి సాధ్యమన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతోనే అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ డంక మోగిస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు మాధవి, మున్సిపల్ వార్డు ఆఫీసర్ మహేశ్వరి ఆర్‌పి రాధిక తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సంఘాల ధర్నాను విజయవంతం చేద్దాం



**జడ్చర్ల, ఆగస్టు 1 (జనం సాక్షి) :** ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యలు పరిష్కారానికై ఈనెల 5వ తేదీన ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి (యు.ఎస్.పి.సి) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదురుగా నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షులు కె. కృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం బాదేపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో ధర్నా కరపత్రాన్ని బాదేపల్లి ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బదిలీలతో కూడిన ప్రమోషన్స్ ఇవ్వాలని, గతంలో ఇచ్చిన హామీ ప్రకారం 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేసి, పదోన్నతుల ద్వారా బర్తి చేయాలని, సర్వీస్ రూల్ రూపోందించి రెగ్యులర్ ఎంఈఓ, డివై ఈవో లను నియమించాలని, నూతన పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని, ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్న డిఏ లను, పీఆర్సీని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిఓ 317 కారణంగా స్థానికత కోల్పోయిన వారికి న్యాయం చేయాలని అన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు మన్యం, శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి జి. నరేష్, నాయకులు శంకర్ బాబు, శివ కుమార్, నజీర్, శ్రీనివాస్ ఆర్యా, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకనగర్ కాలనీలో అభివృద్ధి చేసి చూపిస్తా..

**హయత్‌నగర్, ఆగస్టు 1 (జనం సాక్షి) :** మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ వినాయక నగర్ కాలనీలో మార్నింగ్ వాక్‌లో భాగంగా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి వివేకానంద స్కూల్ వద్ద నుండి పోచమ్మ టెంపుల్ చౌరస్తా, లైబ్రరీ వరకు జరుగుతున్న సి.సి రోడ్డు పనులను కాలనీ సంక్షేమ సంఘం సభ్యుల తో కలిసి పర్యవేక్షించారు. కాలనీలో వెంకటేశ్వర స్కూల్ రోడ్డు నెంబర్ 29, 30, 31 లలో రూపాయలు 55.00 లక్షల వ్యయం తో కూడిన వాటర్ స్టాగేషణ్ పాయింట్ సి.సి రోడ్డు పనులను 2 నుండి 4 రోజులలో పనులు ప్రారంభిస్తారని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డు నెంబర్ 29, 30, 31 లలో ఎన్నో సంవత్సరాల నుండి ఎదుర్కొంటున్న సమస్య భూగర్భ డ్రైనేజ్ పనులను పునర్నిర్మానం చేయించి సమస్య తలెత్తకుండా చేశానని వారు తెలిపారు. వర్ష కాలంలో రోడ్ల వద్ద వాటర్ స్టాగేషణ్ ఎక్కువ ఉండడం తో జోనల్ కమిషనర్ కి ప్రత్యేకం గా వివరించి ఏర్పడిన సమస్యను వీడియో ద్వారా చూయించి, రోడ్డు లేవల్స్ ను పెంచడం ద్వారా సమస్య నెరవేరుతుందని వివరించడం తో 55 లక్షల రూపాయల తో నిధుల విడుదల చేయడం జరిగిందని వారు తెలిపారు. వివేకానంద స్కూల్ వద్ద నుండి వేస్తున్న రోడ్లను వెడల్పు వేయడం వలన మీ వాహనాలను బయట పార్కింగ్ చేసిన ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉంటుందని అన్నారు.



ఇంటి బయట ఉన్న ట్రీగార్డ్ గోడలను, రాంపులను తొలగించుకొని విశాలమైన రోడ్డు నిర్మించుకుందామని కాలనీవాసులకు వారు సూచించారు. సరైన లెవెల్స్ పాటిస్తూ అది తొందరగా రోడ్డున కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకురావాలని గుత్తేందారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సభ్యులు కళ్ళెం శంకర్ రెడ్డి, కొండల్ రెడ్డి, రమణారెడ్డి, ఆర్ వెంకట్ రెడ్డి, పి.దామోదర్ రెడ్డి, సాయి రామ్ గౌడ్, సోమి రెడ్డి, దాసరి మల్లారెడ్డి, బుచ్చిరెడ్డి, కాలనీ వాసులు, బిజెపి నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, కడారి యాదగిరి యాదవ్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ కల్పించాలని మానవ హక్కుల కమిషనర్‌ను ఆశ్రయించిన కార్పొరేటర్లు



**మల్కాజిగిరి, ఆగస్టు 1 (జనంసాక్షి) :** అల్వాల్‌లో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో తమపై జరిగిన దాడి సంఘటనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోటీలోని తెలంగాణ మానవ హక్కుల కమిషన్ కార్యాలయంలోమల్కాజిగిరి నియోజకవర్గ మహిళా కార్పొరేటర్లు మానవ హక్కుల కమిషనర్ ను ఆశ్రయించి రక్షణ కల్పించాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు మరియు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ తో పాటు కొంతమంది కాంగ్రెస్ నాయకులు తమపై దుశప్రచారం చేస్తూ సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు సోషల్ బ్యానర్లు పెడుతున్నారని వాళ్లపై చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల కమిషనర్ ను కోరడం జరిగినట్లు కార్పొరేటర్లు తెలిపారు. అలాగే బోనాల చెక్కుల పంపిణీ ఘటనలో తమపై దాడికి పాల్పడ్డ వారిని పై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేని అల్వాల్ సీఐ మరియు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు కార్పొరేటర్లు మేకల సునీత రాము యాదవ్, అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాసరెడ్డి, వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబిత కిషోర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్, బైరూ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నాలాల్లో ఆటంకాలు లేకుండా చూడండి

- బోరబండ హైటెన్షన్ రోడ్డు విస్తరణపై దృష్టి పెట్టండి
- బోరబండ ప్రాంతంలో నాళాలను పరిశీలించిన హైడ్రా కమిషనర్

**హైదరాబాద్, ఆగస్టు 1 (జనంసాక్షి) :** బోరబండ, సున్నం చెరువు ప్రాంతాలను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శుక్రవారం పరిశీలించారు. సున్నం చెరువు ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో మురుగు నీటి కాలువల డైవర్షన్ పనులను పరిశీలించారు. వరద నీరు సున్నం చెరువులో కలిసేలా మురుగు నీరు కిందకు పోయేలా నాలాల నిర్మాణం ఉండాలని సూచించారు. అల్లాపూర్, బోరబండ డివిజన్లు కలుపుతూ సాగే నాలాలను విస్తరించాలని సూచించారు. పద్మావతి నగర్ వద్ద నాలాను ఆక్రమించి ఇటీవల నిర్మించిన షెడ్డులను తొలగించాలని స్థానికులు కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. బోరబండ మీదుగా హైటెన్షన్ కరెంటు తీగల రోడ్డులో ఆక్రమణలు రావడాన్ని కమిషనర్ కు చూపించారు. నిబంధనల ప్రకారం ఆక్రమణలను తొలగించి రోడ్డు విస్తరణకు చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్ సూచించారు. నాలాలు, రహదారుల విస్తరణతో పాటు సున్నం చెరువు పూర్తి స్థాయిలో అభివృద్ధి జరిగితే యిక్కడ ఆరోగ్యకరమైన వాతావరణం



ఏర్పడుతోందని కమిషనర్ చెప్పారు. సున్నం చెరువును పునరుద్ధరణ పనులను బోరబండ, అల్లాపూర్ కార్పొరేటర్లు బాబా ఫసియుద్దీన్,సబీహా బేగం స్వాగతించారు. నాలాలను కూడా త్వరితగతిన వెడల్పు చేయాలని కోరారు. సున్నం చెరువు పై భాగంలో కూడా రోడ్డు వస్తె అయ్యప్ప సొసైటీ రోడ్డులోని వంద అడుగుల రహదారికి సులభంగా చేరుకోవచ్చునని స్థానికులు అన్నారు. ఈ ప్రతిపాదనను పరిశీలిస్తామని కమిషనర్ చెప్పారు. సున్నం చెరువును అభివృద్ధి చేస్తున్న హైడ్రా కమీషనరు ను ఈ సందర్భంగా కార్పొరేటర్లు బాబా ఫసియుద్దీన్, సబీహా బేగం సన్మానించారు. హైడ్రా చర్యలను అభినందించారు.

## వ్యర్థాలు, చెత్త సమస్యలపై వాట్సాప్ ద్వారా ఫిర్యాదు

**హైదరాబాద్, ఆగస్టు 1 (జనంసాక్షి) :** నగర ప్రజలకు మరింత సౌకర్యం కల్పించేందుకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) భవన నిర్మాణ వ్యర్థాలు, చెత్త తొలగింపు వంటి సమస్యలపై పౌరులు తక్షణమే ఫిర్యాదు చేయగలగే విధంగా ప్రత్యేక వాట్సాప్ నంబర్‌ను ఏర్పాటు చేసినట్టు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ వెల్లడించారు. ఇంతకుముందు మై జీహెచ్ఎంసీ యాప్ ద్వారా మాత్రమే ఫిర్యాదు చేసే అవకాశం ఉండేది. అయితే సమస్యలపై మరింత వేగంగా స్పందించేందుకు ఇప్పుడు వాట్సాప్ నంబర్ 81259 66586 ను ప్రారంభించామని ఆయన తెలిపారు. పౌరులు తమ ప్రాంతంలో ఎదురవుతున్న భవన నిర్మాణ వ్యర్థాలు, గార్బేజ్ బిన్ ఓవర్‌ఫ్లో జీవిపి పాయింట్‌ల వద్ద పేరుకొని పోయిన చెత్త తొలగింపు వంటి సమస్యల ఫోటోలు, లొకేషన్ వివరాలు ఈ నంబర్‌కు పంపించవచ్చు. ఇలా వచ్చిన ఫిర్యాదులను అధికారులు తక్షణమే పరిష్కారం చూపుతారని ఆయన తెలిపారు. జీహెచ్ఎంసీ ప్రజల సహకారంతో పరిశుభ్ర నగర లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరూ ఈ సేవను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ఆర్ వి కర్ణన్ పేర్కొన్నారు.

## శంషాబాద్‌లో ఘనంగా బోనాలు


**రాజేంద్రనగర్, ఆగస్టు 1 (జనం సాక్షి) :** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో బోనాలు ఘనంగా జరిగాయి. శుక్రవారం శంషాబాద్ కూరగాయల మార్కెట్ బోనాల ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి, శంషాబాద్ మాజీ చైర్‌పర్సన్ సుష్మ మహేందర్ రెడ్డి, బిజెపి మహేశ్వరం ఇన్చార్జ్ అందేలా శ్రీరాములు యాదవ్‌లు పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా డిసిసిబి మల్కారం పిఏసిఎస్ చైర్మన్ బూర్కుంట సతీష్ వారిని స్వాగతించి ఘనంగా సన్మానించారు. అనంతరం నల్ల పోచమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకొని పూజలు జరిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో



వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిఆర్ఎస్ నాయకులు త్రినేత్ర ఫౌండేషన్ అధ్యక్షురాలు మడపతి పరమేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## మనసురాబాద్, వివేకానందనగర్ రోడ్ల కబ్జాపై స్థానికుల ఫిర్యాదు

- ప్రజా విజ్ఞప్తికి స్పందనగా రంగంలోకి హైడ్రా



**హయత్‌నగర్, ఆగస్టు 1 (జనం సాక్షి) :** మన్సూరాబాద్ డివిజన్, చింతలకుంట, కెఎల్ఎం వద్ద జరుగుతున్న అండర్పాస్ టన్నెలింగ్ పనులను పరిశీలించి చిన్న చెరువు, పెద్ద చెరువులను చూసుకుంటూ మన్సూరాబాద్ రెవెన్యూ సర్వే నెంబర్ 30, వివేకానంద నగర్ కాలనీలో 20 ఏళ్ల నుండి స్థానిక నివాసులు నాయుడు, రాములు గౌడ్ వాళ్ళ సమస్యలకు సంబంధించి డిస్ప్యూట్ రోడ్ల పై జరిగిన అనధికార కబ్జాలపై స్థానిక కాలనీ వాసుల నుండి పలుమార్లు నా దృష్టికి తీసుకొచ్చిన విషయాన్ని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి, వివేకానంద నగర్ కాలనీ వాసులు కలిసి హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి ఫిర్యాదు మేరకు స్వయంగా వచ్చి సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా స్థానికంగా రోడ్ల కబ్జాల విషయం గురించి సంబంధిత మదర్ డాక్యుమెంట్ల ఆధారంగా కమిషనర్ "డాక్యుమెంట్లలో పేర్కొన్నట్టు ఎక్కడ రోడ్లు ఉన్నాయో ఖచ్చితంగా గుర్తించి, ప్రజా ప్రయోజనాలను కాపాడేలా తగిన చర్యలు తీసుకుంటాం" అని వారు హామీ ఇచ్చారు. ఈ పరిణామానికి అండగా, భవిష్యత్‌లో ఇటువంటి సమస్యలు రాకుండా నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వివేకనంద నగర్ కాలనీ వాసులు, జిహెచ్ఎంసి పలు శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ పూర్తి చేసి వెంటనే పంపిణీ చేయాలి

- సిపిఎం ప్రజా సంఘాల డిమాండ్

**తాండూరు, ఆగస్టు 1 (జనంసాక్షి) :** పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ పూర్తి చేసి వెంటనే పంపిణీ చేయాలని సిపిఎం ప్రజా సంఘాల డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలో హైదరాబాద్ రోడ్ మార్గంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేసి ఇండ్లు లేని పేద ప్రజలకు పంపిణీ చేయాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే. శ్రీనివాస్ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి యు మల్కయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలన పేరుతోనే సంవత్సరం పైన గడిచిన డబుల్ బెడ్‌రూమ్‌లు పూర్తి చేయకుండా ప్రజలకు పంపిణీ చేయకుండా పట్టించుకునే పరిస్థితి లేదు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అరులైన నిరుపేదలకు గుర్తించి ఇవ్వకుండా అనేక మంది నిరుపేదలు అద్దె కిరాయి ఇండ్లలో చాలామంది నిరుపేదలు ప్రతిరోజు కూలి నాలి చేసుకొని బ్రతుకు తెరువు కొనసాగిస్తున్నారు. విపరీతంగా ధరలు పెరుగుదల వల్లన



ప్రజలకు కార్మికులకు తాండూరు పట్టణంలో చాలామంది కిరాయి ఇండ్లలో అద్దె కట్టలేని పరిస్థితి ఉంది. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు పేద ప్రజలకు అనేక హామీలు ఇచ్చి వాటిని ఇప్పటి వరకు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుంది. తాండూరు పట్టణంలో ఉన్న నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ వెంటనే పంపిణీ చేయాలని గత ప్రభుత్వం అనేకసార్లు డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని హైదరాబాద్ రోడ్డు మార్గంలో డబల్ బెడ్ రూమ్ నిర్మించి పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారు. పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇస్తామని వాటి పేరుతో రెండుసార్లు అధికారంలోకి వచ్చిన వాటిని పూర్తి చేయకుండా పేద ప్రజలందరికీ డబుల్ బెడ్ రూమ్ పంపిణీ చేయకుండా నిర్లక్ష్యం చేసింది. కాబట్టి ఆ ప్రభుత్వాన్ని ఎన్నికల్లో ఓడించారు. ఇపుడు ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లను గ్రామాలలో అర్హులైన వారికి గుర్తించి ఇవ్వాలని కార్మికులకు మున్సిపల్ వర్కర్స్ ఇందిరమ్మ ఇండ్లలో ప్రాధాన్యత ఇవ్వాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ఇండ్లు లేని నిరుపేదలందరు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. రైతు సంఘం జిల్లా నాయకులు మహిపాల్ డివైఎఫ్ఐ జిల్లా నాయకులు సతీష్ ,రాములు, చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
02 ఆగస్టు 2025

# అన్ని రంగాలలో మా వాటా మాకు కావాలి

- విశ్వకర్మ జేఏసీ చైర్మన్ రాయబండి పాండురంగ చారి



**హయత్‌నగర్, ఆగస్టు 1 (జనం సాక్షి) :** శ్రీకాంతాచారి చౌరస్తా ఎల్బీనగర్ లో ఉన్న మహానుభావులు విగ్రహాలకు పూలమాలలు వేసి, ఈనెల ఆగస్టు 12న తలపెట్టిన విశ్వకర్మ జేఏసీ ఆధ్వర్యంలో జరిగే పాదయాత్ర గోడ పత్రిక ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాయబండి పాండురంగ చారి మాట్లాడుతూ విద్యా, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయం గా అన్ని రంగాల్లో మా వాటా మాకు కావాల్సిందేనని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విశ్వకర్మ లేని ఉద్యమం లేదు, దేశ, రాష్ట్ర సంపదలో కమ్మరి, వడ్రంగం, కంచర, శిలా శిల్పి, స్వర్ణకారుల పంచదాయి లు అగ్ర భాగాన సంపద సృష్టిస్తే, వికేంద్రీకరణలో మాత్రం శూన్యం చేసిన పాపం పాలకులదే నని వారు ప్రభుత్వాన్ని ఎద్దేవ చేశారు. తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేయాలని, తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారి విగ్రహాన్ని ట్యాంక్బండ్‌పై ప్రతిష్టించాలని, విశ్వబ్రాహ్మణ సహకార సొసైటీ కార్పొరేషన్‌లో జనాభా ప్రాతిపదిక నిధులు కేటాయించి పాలకమండలి వెంటనే ఏర్పాటు చేయాలని, విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవనానికి 10 కోట్లు నిధులు కేటాయించి నిర్మాణం చేపట్టాలని, జరగబోయే స్థానిక ఎన్నికల్లో మా వాటా మాకు కేటాయించాలని, వలసవాదులు మార్వాడి, గుజరాత్, రాజస్థాన్ వ్యాపారాలను తెలంగాణలో రద్దు చేయాలని తదితర అంశాలతో ఈ పాదయాత్రకు రాష్ట్రం నలుమూలల నుండి పెద్ద ఎత్తున హాజరవుతున్నారని వారు తెలియజేశారు. ఇప్పటికైనా సవతి తల్లి ప్రేమ కాకుండా, కన్నతల్లి ప్రేమ చూపించి మా డిమాండ్స్ నెరవేర్చాలని, లేని పక్షం లో విశ్వకర్మ జేఏసీ ఆధ్వర్యంలో జరిగే పాదయాత్ర ద్వారా మా హక్కులు సాధించుకుంటామని వారు ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కార్యక్రమాన్ని మేధావులు, విద్యావంతులు, జయప్రదం చేయాలని వారు కోరారు. తెలంగాణ వనరుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ఘోర శ్యాంసుందర్ గౌడ్, బీసీ ఉద్యమ నాయకురాలు ఉపేంద్ర లు ప్రసంగించి, సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమం లో విశ్వకర్మ జేఏసీ నాయకులు నారోజు కుమారస్వామి, కొత్తోజు సంతోష్ చారి, శ్రీరామోజు బాల నరసింహ చారి, మారోజు రామాచారి, పోలోజు స్వామి చారి, పోలోజు లోకేష్ చారి, అశోక్ చారి, ఫిరంగి ధర్మాచారి, ఆంజనేయ చారి, వెంకటేష్ చారి, ప్రశాంత్ చారి, ఫిరంగి భాస్కరాచారి, కపిలవాయి రమేష్ చారి, సింహాద్రి సోమేశ్వర చారి, అన్నదానం భాస్కర్, రాయబండి కరుణాచారి, నారోజు వెంకటేష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు నిరంతర కృషి



**రాజేంద్రనగర్, ఆగస్టు 1 (జనం సాక్షి) :** మౌలిక వసతుల కల్పనకై నిరంతరం కృషి చేస్తున్నానని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్, శంషాబాద్ మాజీ జడ్పిటిసి బూర్కుంట సతీష్ పేర్కొన్నారు. శుక్రవారం శంషాబాద్ నుండి షాబాద్ రోడ్డు వరకు దీర్ఘకాలికంగా క్షీణించి ప్రమాదాలకు నిలయం గా మారిన పురాతన సిమెంట్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో నూతన స్టీలు స్తంభాలను ఆయన దగ్గరుండి ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ప్రమాదాలు జరగకుండా విద్యుత్ శాఖ అధికారులతో చర్చించి ఈ నూతన ఇనుప స్తంభాలను వేయించడం జరిగిందని, స్థానిక ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తిన తన దృష్టికి తీసుకువస్తే అట్టి సమస్యకు పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. రైతులకు అనునిత్యం అండగా ఉంటానని రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్, శంషాబాద్ మాజీ జడ్పిటిసి బూర్కుంట సతీష్ పేర్కొన్నారు. శుక్రవారం మల్కాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఆయన రైతులకు దీర్ఘకాలిక రుణాల కింద 6గురు రైతులకు రూ. 50 లక్షల రుణాలను మంజూరు చేయించారు. ఈ కార్యక్రమంలో రైతులు, బ్యాంకు సిఓ సురేందర్ ఉన్నారు.

## బాల కార్మికులకు విముక్తి

- ఎస్పీ రోహిత్ రాజ్



**భద్రాచలం, ఆగస్టు 1 (జనంసాక్షి) :** బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ 11వ విడతలో జిల్లా వ్యాప్తంగా 54 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆపరేషన్ ముస్కాన్ %*×% విజయవంతం కోసం జిల్లాలో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఇందులో భాగంగా జూలై 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ ముస్కాన్ – %*×% కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఇందులో 54 మంది బాలకార్మికులను గుర్తించడమైనదని తెలిపారు. ఇందులో 44 మంది మగ పిల్లలు,10 మంది బాలికలు ఉన్నారని తెలిపారు. ఈ 53 మందిని వారి తల్లిదండ్రులకు, ఒకరిని హోమ్ కి అప్పగించడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 39 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని, 13 మందికి నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని ఆయన కోరారు. అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100/112 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్ 11లో భాగంగా బాలకార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజ్ అభినందించారు.


## ఆల్మట్టి, జూరాల డ్యాంలు నిండిన చెరువులు, కుంటలు ఎందుకు నింపడం లేదు...?

- ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం తగదు



**మల్దకల్, ఆగస్టు 1 (జనంసాక్షి) :** గత రెండు నెలల నుండివర్షాలు కురుస్తున్న ఆల్మట్టి,జూరాల డ్యాము నిండుకుండలా నిండిపోయాయి.జూరాల డ్యామ్ నిండి వేల క్యూసెక్కుల నీరు కిందికి వృధాగా పోతున్న పోతున్న సంబంధిత పాలకులు,అధికారులు పట్టించుకోవడంలేదని సిపిఐ మండల కార్యదర్శిఎల్కూర్ రంగన్న ఆరోపించారు.వర్షాలు కురిసి జూరాల డ్యాంనిండుగా ఉండి నీరు కృష్ణా నది పొడవునా నీరు కిందికి వృధాగా పారుతూ ఉంటే నడిగడ్డ లోని చెరువులు,కుంటలు,ఎందుకు నింపడంనిండడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నడిగడ్డ ప్రాంతంలోని తక్కువ వర్షాలు కురవడంతో పత్తి పంటలు మొగ్గ దశకు వచ్చిన వర్షాల్లేక పత్తి పంటలు ఎండి మొగ్గలు రాలుతూ రైతుల కళ్ళల్లో రుతుపవనాలు,మే నెలలోనే సంతోషం నింపిన ప్రస్తుతం మాత్రం రైతు కళ్ళల్లో నీరుగారుస్తున్నాయి.రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ అధికారులు నడిగడ్డలోని తుంగభద్ర కృష్ణానది నదుల తీరాల మధ్య ఉన్న నాగర్‌దొడ్డి, ముచోనిపల్లి ర్యాలంపాడు, తాటికుంట రిజర్వాయర్లను వెంటనే నింపి దిగువన ఉన్న చెరువులను కుంటలను నింపి రైతుల అవసరాలను తీర్చుకునే విధంగా ప్రభుత్వ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ మల్దకల్ మండల కార్యదర్శి రంగన్న, సిపిఐ గ్రామ కార్యదర్శి లక్ష్మన్న, రైతులు మల్దన్న,నీలరంగన్న, బంగి రామయ్య, డొంగు నారాయణ,ఆర్ నర్సింలు, గోపాల్, ఆంజనేయులు,మహబూబ్,వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## కొనగట్టు క్షేత్రంలో శ్రావణమాస ప్రత్యేక పూజలు



**చేవెళ్ల, ఆగస్టు 1 (జనంసాక్షి) :** శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలోని కొనగట్టు క్షేత్రంలో ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఈ పూజల్లో చేవెళ్ల తహశీల్దార్ కృష్ణయ్య, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్రెడ్డిలు శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం తహశీల్దార్ కృష్ణయ్య, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దె వర వెంకట్ రెడ్డిలను ఆలయ ధర్మకర్త, చైర్మన్ సున్నపు వసంతం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేసారం గ్రామ మాజీ సర్పంచ్ కాసుల రమేష్ గౌడ్, రాము గౌడ్, బేగరి శ్రీనివాస్. తాళ్ల సాయి కిరణ్ గౌడ్. సీతారామ్ రెడ్డి. విఘ్నేష్ గౌడ్, నరసింహరెడ్డి, రామ్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులున్నారు.

# పేదలకు ఆహార భద్రత కల్పించడమే మా లక్ష్యం

- రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ
- దశాబ్ద కాలం రేషన్ కార్డులు, ఇల్లులు ఇవ్వలేదు
- అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు
- ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి
- కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి



**కోదాడ, ఆగస్టు 1 (జనం సాక్షి) :** సన్న బియ్యం పంపిణీ,నూతన రేషన్ కార్డుల మంజూరు చేయటం ద్వారా పేదలకు ఆహార భద్రత కల్పించడం జరుగుతుందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి మోతె మండల కేంద్రంలోని రైతువేదిక నందు శుక్రవారం మోతె మండలానికి చెందిన లబ్దిదారులకి నూతన రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉగాది పర్వదినాన హుజూర్నగర్ పట్టణం నందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ల కృషి తో పేదవారు కడుపునిండా అన్నం తినే విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని, అలాగే ఇటీవల జూలై 14 న తిరుమలగిరి నందు రాష్ట్రవ్యాప్తంగా నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం జరిగిందని ఈ రెండు కార్యక్రమాలు మన జిల్లాలో జరగటం మన అదృష్టం అని తెలిపారు. మోతె మండలంలో ఈరోజు 277 మందికి నూతన రేషన్ కార్డులు, అలాగే 1091 కార్డులలో అదనపు కుటుంబ సభ్యులను చేర్చడం జరిగిందని, ఇంకా ఎవరైనా రేషన్ కార్డులు రానివారు కొత్త కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవాలని తదుపరి అధికారులు అర్హత ఉంటే రేషన్ కార్డు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. దశాబ్ద కాలం పాటు సామాన్యులకు అత్యవసరమైన ఇండ్లు, రేషన్ కార్డులు గత పాలకులు ఇవ్వలేదని మీరు నమ్మకంతో ఈ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని ,ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రజలకు కడుపునిండా అన్నం తినాలని ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని అలాగే నూతన రేషన్ కార్డులు,అదనపు కుటుంబ సభ్యుల నమోదు చేయడం జరుగుతుందని , నూతన రేషన్ కార్డు ఇవ్వటం మా అదృష్టంగా భావించి మీ కుటుంబ సభ్యులకు అందరూ కడుపునిండా అన్నం తినే విధంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, మోతే మండలంలో 28 షాపుల నందు 14497 కార్డులు ఉన్నాయని వీటిలో 42 వేల కుటుంబ సభ్యులు ఉన్నారని తెలిపారు. మోతె మండలంలో దరఖాస్తు చేసుకున్న 97% మందికి రేషన్ కార్డు ఇవ్వడం జరిగిందని ఇంకా ఎవరికైనా రేషన్ కార్డులు రాని వారు దరఖాస్తు చేసుకోవాలని తదుపరి అధికారులు పరిశీలించి అర్హత ఉంటే రేషన్ కార్డు మంజూరు చేస్తారని తెలిపారు. మీ అందరికీ ప్రభుత్వం తరపున మంచి సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వేణు మాధవరావు, డిఎస్ఓ మోహన్ బాబు,తహసిల్దార్ వెంకన్న,ఎంపీడీవో ఆంజనేయులు, డిటి పుష్ప, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 1 (జనంసాక్షి) :** జిల్లా వ్యాప్తంగా వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అలాగే ఒకటే భవనంలో రెండు మూడు వసతి గృహాలు కొనసాగుతున్నాయని దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం వేరు వేరు వసతి భవనాలు కేటాయించి వసతులను కల్పించాలని కోరారు. అదేవిధంగా విద్యార్థుల భద్రత కోసం వాచ్మెన్లను నియమించాలని కోరారు. హాస్టల్లో నెలకొన్న సమస్యలను విద్యార్థుల ద్వారా ఎస్ఎఫ్ఐ నాయకులు తెలుసుకున్నారు. హాస్టల్ విద్యార్థులకు గత ఫిబ్రవరి నుంచి ఇప్పటివరకు మెస్ ఛార్జీలు కాస్మోటిక్ చార్జీలు ఇవ్వకపోవడం బాధాకరమని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు ఇవ్వలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షాన విద్యార్థులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆదిల్ మహేష్, హరీష్, సుఫన్, అయాన్, అనస్, తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడ ఎంపీడీవో మునయ్యకు షోకాజ్ నోటీసు



**మర్రిగూడ, ఆగస్టు 1 (జనం సాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలో భాగంగా ఇండ్ల గ్రౌండింగ్‌లో నిర్లక్ష్యం వహించడంతోపాటు,పి ఎం ఏవై గ్రామీన్ ఆన్ లైన్ ఎంట్రీ వివరాల నమోదులో కూడా నిర్లక్ష్యం వహించిన కారణంగా మర్రిగూడ ఎంపీడీవో మునయ్య కు షో కాజ్ నోటీసులు జారీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం మునుగోడు ఎంపీడీవో కార్యాలయంలో చండూరు డివిజన్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లపై నిర్వహించిన సమీక్ష సందర్భంగా మర్రిగూడ ఎంపీడీవో మునయ్య ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ లో నిర్లక్ష్యం వహించారని అంతేకాక తప్పనిసరిగా నమోదు చేయాల్సిన వివరాలను సైతం ఆన్లైన్లో నమోదు చేయడం లేదని తెలిపారు. అందువల్ల షో కాజ్ నోటీస్ జారీ చేసినట్లు తెలిపారు. చండూరు డివిజన్లో సోమవారం నాటికి ఇండ్ల గ్రౌండింగ్ 50 శాతం పురోగతి తీసుకురావాలని చెప్పారు.ఇళ్లు మంజూరై కట్టుకునేందుకు ఆర్థికంగా స్తోమత లేని లబ్ధిదారులను గుర్తించి స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా రుణం ఇప్పించేలా ప్రోత్సహించాలని తెలిపారు.ఎల్ 3 నుండి ఎల్ 1 కు వచ్చే లబ్ధిదారుల జాబితా పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఎట్టి పరిస్థితులలో జాబితాలో అనర్హులు రావడానికి వీలులేదని తెలిపారు.

## ఖిల్లా రోప్ వేతో పర్యాటక అభివృద్ధి



**ఖమ్మం, ఆగస్ట్ 1 (జనంసాక్షి) :** ఖమ్మం ఖిల్లాకు రోప్ వే నిర్మించడంతో పర్యాటకంగా జిల్లా అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు భూ నిర్వాసితులకు శుక్రవారం పట్టాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం ఖిల్లా కు రోప్ వే ఏర్పాటు చేయడం ద్వారా జిల్లా పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. కలెక్టర్ వెంట ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## శ్రీమహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి గ్రామసభ

- ఇండ్లు, భూములు, బిల్డింగులు కోల్పోయిన వారికి నష్టపరిహారం



**కొడంగల్, ఆగస్టు 1 (జనం సాక్షి) :** మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధిలో భాగంగా భూ సేకరణ కొరకు జులై 17న దినపత్రికలలో గెజిట్ ప్రచురించడం జరిగింది. ఇట్టి భూసేకరణ చట్టం ప్రకారం శుక్రవారం కాడ కార్యాలయంలో దేవాలయం అభివృద్ధిలో భాగంగా ఇండ్లు కోల్పోతున్న 96 మంది ఇంటి వ్యక్తులతో అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్ భూ సేకరణ అధికారి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ ఇండ్లు కోల్పోతున్న భూములు కోల్పోయిన బిల్డింగులు కోల్పోయిన వారికి నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందిని తెలిపారు. ఆర్ ఆర్ ప్యాకేజీ చట్ట ప్రకారం అమౌంట్ ఇవ్వడం జరుగుతుంది.ఈ గజట్ లొ చూపబడిన ప్రకారం గజిట్ నెంబర్ 19. ప్రకారం జూలై 14 న చూపబడిన ప్రకారం ఇండ్లు కోల్పోతున్న జాగాకు స్థలానికి ఎక్కడైనా తక్కువ, ఎక్కువ తప్పిపోయినచో లిఖితపూర్వకంగా దరఖాస్తును జిల్లా అడిషనల్ కలెక్టర్, రెవెన్యూ, మున్సిపల్ ఆఫీసులో దరఖాస్తులు ఇవ్వవచ్చును అన్నారు. త్వరలోనే ఎంజాయ్మెంట్ సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామసభలో మండల తహసీల్దార్ విజయ్ కుమార్ మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్,ఎండోమెంట్ అధికారి స్థానిక ఎస్సై సత్య నారాయణ పాల్గొన్నారు.

# జీ ప్లస్ త్రీ మోడల్ ఇండ్ల నిర్మాణానికి స్థలసేకరణ పనులు వేగవంతం చేయాలి

- టు బిహెచ్‌కే స్వాధీనం చేసుకోలేని వారికి మరోసారి నోటీసులు
- పి. ప్రావిణ్య, జిల్లా కలెక్టర్



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 1 (జనం సాక్షి) :** జిల్లాలో జి ప్లస్ 3 మోడల్ గృహ నిర్మాణానికి భూదాన్ భూముల గుర్తింపు చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి జిహెచ్ఎంసి పరిధిలోని మండలాలకు చెందిన రెవెన్యూ , గృహ నిర్మాణ శాఖ, జిహెచ్ఎంసి అధికారులతో శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయములో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో జిహెచ్ఎంసి పరిధిలోని మండలాలలో జీ+3 మోడల్ గృహ నిర్మాణాల కోసం తహసీల్దార్లు, తమ పరిధిలో భూదాన్ భూములను గుర్తించే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జిహెచ్ఎంసి, మున్సిపల్ పరిపాలనా పరిధిలో ఉన్న స్లమ్ ప్రాంతాలను గుర్తించి, అక్కడ నివాసిస్తున్న ప్రజలకు సురక్షితమైన 2 బిహెచ్‌కె గృహాలు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిహెచ్ఎంసి పరిధిలో మొత్తం 5956 గృహాలు మంజూరైనట్లు తెలిపారు. జిల్లాలోని పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో 2 బిహెచ్‌కె గృహాల కోసం ఇప్పటికే 592 మందికి గృహాలు లబ్ధిదారులకు కేటాయించబడినప్పటికీ, కొన్ని కారణాల వల్లన మంజూరు అయిన ఇండ్లను వారు స్వాధీన పరుచుకోలేకపోయిన నేపథ్యంలో వారికి మరోసారి నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 2 బిహెచ్‌కే గృహ ప్రాజెక్టులను విజయవంతంగా అమలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. 2 బిహెచ్ కె గృహ సముదాయాల నిర్వహణ బాధ్యత రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆర్డబ్ల్యూఏ)లకు ఉండేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. అయితే ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో ఆ సంఘాలను ఏర్పాటు చేయాలని జిల్లా సహకార శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి చలపతి రావు, పటాన్చెరువు నియోజకవర్గ తహసీల్దార్లు, మునిసిపల్ కమిషనర్లు, జిహెచ్‌హెంసి అధికారులు జిహెచ్ఎంసి అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలి

- ఆరేపల్లి హైస్కూల్లో కలెక్టర్ తనిఖీ



**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 1 (జనంసాక్షి) :** వరంగల్ నగరంలోని ఆరేపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం నగరంలోని ఆరేపల్లి హైస్కూల్లో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు రిజిస్టర్ లను, అన్ని తరగతి గదులను, పాఠశాల ఆవరణను పరిశీలించి ఆవరణలో కలుపు పిచ్చి మొక్కలు ఉండడం పట్ల ప్రధానోపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. అనుమతి లేకుండా విధులకు గైరాజరైన వాచ్ మెన్ పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ ప్రశ్నించారు. విద్యార్థుల చేత హిందీ, ఇంగ్లీష్ పుస్తకాలను చదివించి పఠన సామర్థ్యాన్ని పరిశీలించి, ఇష్టపడి చదివి పాఠశాలకు మంచిపేరు తేవాలని సూచించారు. యూనిఫామ్స్ నోట్ బుక్స్ వచ్చాయని అంటూ వాకాబు చేశారు. పదో తరగతి విద్యార్థి యూనిఫామ్ వేసుకోకుండా ఉండడం గమనించిన కలెక్టర్ సంబంధిత ఉపాధ్యాయుని యూనిఫామ్ లేనిది అనుమతించకూడదని తెలుపుతూ విద్యార్థి తల్లిదండ్రులతో చరవాణిలో మాట్లాడి యూనిఫామ్ ప్రాముఖ్యతను గురించి కలెక్టర్ వివరించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, టాయిలెట్స్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిశుభ్రకరమైన వాతావరణ ఉండేలా చూసుకోవాలని అధ్యాపకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్, ప్రధానోపాధ్యాయులు వెంకన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- విధులకు గైర్హాజరైన వైద్య సిబ్బందికి షోకాజ్ నోటీసులు
- ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాం
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**జైపూర్, ఆగస్టు 1 (జనంసాక్షి) :** ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గంగిపల్లి గ్రామంలోని పల్లె దవాఖానా, కుందారం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం అయినందున అంటువ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వార్డులు, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధులలో సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. జైపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గంగిపల్లి పల్లె దవాఖానాలో విధులకు గైర్హాజరైన వైద్యులు, సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గంగిపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అర్హులైన నిరుపేదలకు గూడు కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన వారికి ఇండ్లు కేటాయించడం జరుగుతుందని, పథకం లబ్ది పొందిన లబ్దిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని, బిల్లులు త్వరగా మంజూరు అవుతాయని తెలిపారు. జైపూర్ మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి వంటశాల, మూత్రశాలలు, తరగతి గదులు, పరిసరాలతో పాటు అదనపు భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యాబోధన అందిస్తుందని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి వివిధ సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి వారి పఠనా సామర్థ్యాలను తెలుసుకున్నారు. నిర్మాణంలో ఉన్న అదనపు భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర విద్యాలయాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సత్యనారాయణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చెట్లతోనే మానవాళి మనుగడ

- వీచే గాలి స్వచ్ఛంగా ఉంటే ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరంగా ఉంటారు
- ములుగు జిల్లాను అడవి జిల్లాగా తీర్చిదిద్దుదాం
- మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**ములుగు ప్రతినిధి, ఆగస్టు 01(జనంసాక్షి) :** నేటి బాలలే రేపటి భావితరాల పౌరుల తరహాలోనే ఈనాటి మొక్కలే రేపటి భారీ వృక్షాలుగా తయారవుతాయని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ములుగు మండలం ఇంచర్ల గ్రామంలో ని ఏకో పార్కులో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, ఆర్పిఎఫ్ 39 బెటాలియన్ కమాండెంట్ ప్రశాంత్ కుమార్, టిజి ఎస్పీ 5 వ బెటాలియన్ కమాండెంట్ సుబ్రమణ్యం, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ 25 వేల మొక్కలు నాటాలని లక్ష్యంతో సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం ఆశించదగ్గ విషయమని అన్నారు. ములుగు జిల్లా పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని పర్యటక ప్రాంతం తో పాటు దట్టమైన అడవులు ఉండటం పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని అన్నారు. ఈకో ప్రాంతంలో వాచ్ టవర్, వాక్ ఫాల్స్ ఏర్పాటు చేయడం చెప్పుకోదగ్గ విషయమని, అడవులను రక్షిస్తూనే పచ్చదనాన్ని కాపాడుకోవాలని సూచించారు. స్వచ్ఛమైన గాలి ద్వారా వారి ఆయుష్ పెరుగుతుందని, అడువులను కాపాడే విషయంలో తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ములుగు జిల్లాను అడవి జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేస్తూ పర్యావరణాన్ని కాపాడుకోవాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మా చిన్నతనంలో వన మహోత్సవం గురించి పుస్తకాలలో ప్రత్యేకంగా చదువుకున్నామని కానీ నేడు ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న వనమోత్సవం కార్యక్రమంలో భాగస్వాములు అవడం చాలా సంతోషంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ములుగు జిల్లా ఎక్కువ అటవీ విస్తీర్ణం కలిగి ఉందని, జిల్లాలో వనదేవతలు కొలువై ఉన్నారని పేర్కొన్నారు. జిల్లా లో అన్ని వసతులతో కూడిన అద్భుతమైన పార్కు ఏర్పాటుకు అటవీ శాఖ అధికారులు కృషి చేశారన్నారు. ముఖ్యంగా విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే సామాజిక విలువలు, అడవుల వల్ల కలిగే లాభాలు, ఉపయోగాలు గురించి తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, ఏపిడి వెంకటనారాయణ, ఎఫ్ఆర్ఓ లు, ఎఫ్బీఓ లు, రేంజర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీభవన్ ప్రజావాణిలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి, ఆగస్టు 01 (జనంసాక్షి) :** హైదరాబాద్ లోని గాంధీ భవన్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పౌరుల వినతులను ఆత్మీయంగా స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు, అభ్యర్థనలతో స్వయంగా ఎదురుగా వచ్చి మాట్లాడిన సమయంలో, వారు ఓర్పుతో వినటమే కాక, కొన్ని విషయంలో అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ప్రతి ఒక్క పౌరుడి సమస్యను గౌరవంతో తీసుకుంటాం. అధికార యంత్రాంగం స్పందించకపోతే, ప్రజలు తమ హక్కుల కోసం ఎక్కడైనా అడగవచ్చు. ప్రజలతో కలసి ఉండటం, వారి అవసరాలకు సహకరించడం నా బాధ్యత అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పలువురు ప్రజలు తమకు ఉన్న భూ సమస్యలు, పెండింగ్ పింఛన్లు, రేషన్ కార్డులు, ఆరోగ్య సమస్యలు వంటి అంశాలపై వినతులు సమర్పించారు. ఎవరూ భయపడకుండా, నేరుగా ప్రజాప్రతినిధులకు తమ సమస్యలు తెలియజేసే అవకాశం ప్రజావాణి కార్యక్రమం ద్వారా లభిస్తోందని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గాంధీ భవన్ సిబ్బంది, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఎడ్లబండితో బురదలో దిగి ఎద్దు మృతి



**నేరడిగొండ, ఆగస్టు1(జనంసాక్షి) :** మండలంలోని కుమారి గ్రామానికి చెందిన సూది రమేష్ శుక్రవారం ఎడ్లబండితో వ్యవసాయ పని నిమిత్తం వ్యవసాయ దారిగుండా ఆయన పొద్దున పొలం పనులకు ఎద్దులను తీసుకొని వ్యవసాయ పనులు ముగించుకొని తిరిగి ఇంటికి తిరుగు ప్రయాణంలో వ్యవసాయ దారి మార్గమధ్యంలో మట్టి రోడ్డుపై బురద ఉండడం వలన ఆ బురదలో ఎడ్లబండితో సహా ఎద్దు దిగబడి మరణించడం జరిగిందని,వ్యవసాయ పని కోసం కిరాయి తెచ్చుకున్న ఎద్దు మరణించడంతో రైతు కూలి దుఃఖ సముద్రంలో మునిగిపోయాడు. ఎటు తోచని పరిస్థితిలో ఆయన కన్నీరు మున్నిరు అయ్యాడు. ప్రభుత్వం కూలి రైతును ఆదుకోవాలని కోరుతున్నారు.

# ప్రజా పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్సీ దండే విటల్



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 1 (జనం సాక్షి) :** ప్రజా పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్సీ దండే విటల్ అన్నారు. శుక్రవారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ మండల కేంద్రంలో లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను ఎమ్మెల్సీ దండ విటల్ కలెక్టర్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా ఒక్కొక్కటి అమలు చేస్తుందని అన్నారు. ప్రజలకు ఉచిత నాణ్యమైన విద్యుత్తు, గృహలక్ష్మి, రైతు భరోసా, రైతు బీమా, ఇందిరమ్మ ఇండ్లు ఇలా చెప్పుకుంటూ పోతే .. అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలతో తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. వచ్చే స్థానికఎన్నికల్లో కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా విచ్చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్, శ్రద్ధ శుక్ల, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శుద్ధల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.


# శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి గనుల బొగ్గు ఉత్పత్తి 88శాతం



**శ్రీరాంపూర్ (జనంసాక్షి) :** ఏరియా సింగరేణి బొగ్గు గనులు జూలై నెలలో 88శాతం ఉత్పత్తి సాధించాయని ఏరియా జిఎం.శ్రీనివాస్ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బొగ్గు ఉత్పత్తి గణాంక వివరాలలో భాగంగా తెలియజేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ జులై నెలలో భూగర్భ గనుల బొగ్గు ఉత్పత్తి లక్ష్య 34వేల టన్నులకు గాను లక్ష్య 13వేల టన్నుల ఉత్పత్తి తో 85శాతం,ఉపరితల గనులు 3లక్ష్యల 55వేల టన్నులకు 3లక్ష్యల 16వేల టన్నుల తో 89శాతం ఉత్పత్తి సాధించాయన్నారు. ఉపరితల గనులలో 50శాతం ఓబీ వెలికితీయడం జరిగిందని,రోడ్,రైలు ద్వారా 4లక్ష్యల 71 వేల టన్నుల బొగ్గు రవాణా జరిగిందని తెలిపారు. ఏరియాలో ఐదు గనులు వంద శాతం ఉత్పత్తి సాధించడం హర్షించదగిన విషయమన్నారు. అధిక వర్షపాతం వల్ల జులై నెలలో ఓసీ గనులలో అనుకున్నదానికంటే ఉత్పత్తి శాతం తగ్గిందన్నారు. జూలై నెలలో ఏరియా సందర్శనకు విచ్చేసిన డైరెక్టర్ పా గౌతమ్ పోట్రు వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటడం కార్యక్రమం, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వర్లు చేతుల మీద గోదావరి ఫంక్షన్ హాల్ ని ప్రారంభించడం, హైదరాబాద్ రీజియన్-2 డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్) ఎన్ నాగేశ్వరరావు పాల్గొనగా 23వ ఏరియా స్థాయి త్రైపాక్షిక రక్షణ సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ అనిల్ కుమార్,డిజిఎం ఐఇడి రాజన్న, డిజిఎం సివిల్ ఆనంద్ కుమార్, సీనియర్ పిఓ పి.కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

- సీజనల్ వ్యాధులు రాకుండా అవగాహన కల్పించాలి
- క్షేత్రస్థాయిలో వైద్య క్యాంపులు నిర్వహించాలి
- నిత్యం ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండాలి
- సరిపడా మందుల నిల్వలు ఉండాలి
- స్పెషల్ ఆఫీసర్ తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి



**ములుగు ప్రతినిధి, ఆగస్టు 01(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యుల ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధుల నియంత్రణ, పర్యవేక్షణ ప్రత్యేక అధికారి గా నియమాకం అయిన (ఉమ్మడి వరంగల్ జిల్లాలకు) తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధుల నియంత్రణ పర్యవేక్షణ ప్రత్యేక అధికారి (ఉమ్మడి వరంగల్ జిల్లాలకు) తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్టు డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో సీజనల్ వ్యాధులను నియంత్రించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు, సెక్రటరీ, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ లు ప్రత్యేక అధికారి గా నియమించిన సందర్భంగా.. శుక్రవారం ప్రత్యేక అధికారి ములుగు జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా హాస్పటల్ యందు ఫీవర్ వార్డును పరిశీలించి జ్వరంతో చికిత్స పొందుతున్న రోగుల వివరాలను అడిగి తెలుసుకుని వారికి వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నాయని, వైద్యులు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నారా అని ఆరా తీశారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధ్యక్షతన వైద్య ఆరోగ్యశాఖతో సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై జరిగిన సమీక్ష సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సీజనల్ వ్యాధుల పై ప్రభుత్వము నియమించిన స్పెషల్ ఆఫీసర్ తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో దోమల నియంత్రణకు యాంటీ లార్వా స్ప్రే చేయాలని, నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాలు వేసి దోమల నియంత్రణ గావించి మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా లాంటి వ్యాధులను నియంత్రించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో రాపిడ్ రెస్పాన్స్ టీమ్లను ఉప కేంద్రాలలో మానిటరింగ్ సూపర్వైజర్ లను నియమించి ఈ వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ వ్యాధులను నియంత్రించడానికి పటిష్టమైన ప్రణాళికలను తయారు చేశామని, ఆరోగ్య కేంద్రాలలో పరీక్షల కొరకు రి ఏజెంట్లను కొనుగోలు చేయుటకు మరియు ఎమర్జెన్సీ మందుల నిమిత్తము నిధులను మంజూరు చేశామని గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించడానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు తోపాటు ఆర్బీఎస్కె ఎంసిహెచ్ ఎప్పుడేమిక్ టీం లతో పాటు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్లో పనిచేసే పల్లె దవకాన వైద్యాధికారులను నియమించామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు, డిపిఓ దేవ్ రాజ్, మున్సిపల్ కమిషనర్ సంపత్, సామాజిక ఆరోగ్య కేంద్రం ఏటూరునాగారం సూపరిండెంట్ డాక్టర్ సురేష్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్ కుమార్, డెమో సంపత్, ఏఎంఓ దుర్గారావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, వెంకట్ రెడ్డి, భూపాల్ రెడ్డి, సాంబయ్య,మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు, ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల మిడ్లేవల్ హెల్త్ ప్రొవైడర్స్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ రోస్టర్‌లో మాలలకు అన్యాయం

- న్యాయం చేయాలని ఏఓకు వినతిపత్రం



**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** ఎస్సీ వర్గీకరణ రోస్టర్ అమలులో మాలలకు తీవ్ర అన్యాయం జరిగిందని నిరసిస్తూ శుక్రవారం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా మాల సంక్షేమ సంఘం నాయకులు కలెక్టరేట్ కార్యాలయంలో తమకు న్యాయం చేయాలని కోరుతూ ఏఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మాట్లాడుతూ తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ రోస్టర్ అమలులో మాలలకు తీవ్రమైన, అన్యాయం జరిగిందని అన్నారు. వెంటనే మాలలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ విషయంపై రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కలెక్టర్ కార్యాలయంలో న్యాయం చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు పాశం రాఘవేంద్ర, సింగరి అశోక్, స్వామి, గంగన్న ఉషన్న, లక్ష్మణ్, ప్రభాకర్, రవి, నరేందర్, మేకల మల్లన్న లు పాల్గొన్నారు.

# లాభాల వాటా తక్షణమే చెల్లించాలి

**కాసిపేట ఆగస్టు 1(జనం సాక్షి) :** కార్మికులకు లాభాల వాటాను 35 శాతం తక్షణమే చెల్లించాలని శుక్రవారం కాసిపేట ఒకటో గని పై ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రెటరీ ఎండి అక్బర్ ఆలీ అన్నారు( 14) డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని గని మేనేజర్ సతీష్ కు సమర్పించారు సొంతింటి పథకాన్ని అమలు చేయాలని మిగులు క్వాటర్స్ లేదా 300 గజాల స్థలం ఇవ్వాలని పెర్క్ పై ఇన్కమ్ టాక్స్ యాజమాన్యం కార్మికులకు చెల్లించాలని మెడికల్ చార్జీల పేరిట కార్మికుల నుండి వసూలు చేసిన డబ్బులు తిరిగి చెల్లించాలని ఎలాంటి రికవరీలు చేయకుండా చర్యలు తీసుకోవాలని కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించారని తెలిపారు ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, బ్రాంచ్ కోశాధికారి నాగేశ్వరరావు ,హిట్ కార్యదర్శి మీనుగు లక్ష్మీనారాయణ, పార్వతి సురేష్, రంజిత్ కుమార్, అశోక్ నాయక్, గణేష్, చౌద లింగయ్య, ఆడే రవీందర్, శంకర్, మహేష్, కామెర రాములు, గంగుల సతీష్, ఇల్లందు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

**మల్హర్, ఆగస్టు 01(జనం సాక్షి) :** భూపాలపల్లి జిల్లా మాలహర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో శనివారం తెలంగాణ రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటన లో భాగంగా పలు ప్రారంభోత్సవాలు చెయనున్నారు అని పాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య తెలిపారు. మాజీ ఎంపిపి చింతల పల్లి మాలహల్ రావు మాట్లాడుచు మంత్రి పర్యటన పూర్తి వివరాలు ఉదయం 8-00 గంటలకు మలహర్ రావు మండలం తాడిచెర్ల గ్రామంలో 50 లక్షల నిధులతో నిర్మించిన నూతన పిఎ సి ఎస్ భవనాన్ని, 20 లక్షల నిధులతో నూతన గ్రంధాలయం భవనాన్ని,15 లక్షలతో సిసి రోడ్లను,ప్రారంభోత్సవం,ఎమ్మార్వో ఆఫీస్ కాంపౌండ్ వాల్ శంకుస్థాపన చేయనున్నారు అని తెలిపారు. కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలి అని కోరారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
02 ఆగస్టు 2025

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**గణపురం, ఆగస్టు 1 (జనం సాక్షి) :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం గణపురం మండలంలో ఎస్సి కాలనీ, బుర్రకాయలగూడెంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం ప్రాథమిక సహకార సంఘం ఎరువుల దుకాణం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశువుల ఆసుపత్రి, తహసీల్దార్ కార్యాలయంలో భూ భారతి దరఖాస్తులు, స్టోర్ రూము లుతనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడారు. నిర్మాణ పనుల్లో జాప్యం జరుగకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. లబ్ధిదారులకు నిర్మాణ పద్ధతులపై అవగాహన కల్పించి, అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చే దిశగా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటి నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులు వీలైనంత తొందరగా గృహ ప్రవేశం చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేస్తూ సత్వరం పనులు పూర్తి అయ్యేలా పని చేస్తేనే లక్ష్యాన్ని సాధించగలమన్నారు. గణపురం మండలంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిని గృహ నిర్మాణ శాఖ పిడిని అడిగి తెలుసుకున్నారు. ఇసుక ఎక్కడి నుండి తెస్తున్నారని అడిగారు ఇసుక ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాల్వపల్లి నుండి ఇసుక తెస్తున్నట్లు పిడి తెలిపారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పశు వైద్య శాలను తనిఖీ చేశారు. పశువుల చికిత్స కు వచ్చిన రైతులతో



వైద్యసేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మందులు స్టాకు ఉంచాలని, పశువులు వ్యాధులకు గురికాకుండా టీకాలు వేయాలని సూచించారు. పశు సంపదను కాపాడుకోవాలని తెలిపారు. అవసరమైన మందుల కొరకు ప్రతిపాదనలు ఇవ్వాలని పశు సంవర్ధక శాఖ డిడిని సూచించారు. ఈ సందర్భంగా గొర్రెల వైద్య సేవలకు వచ్చిన రైతు జిల్లా కాలెక్టర్‌కు గొర్రె పిల్లను బహుకరించారు. వ్యాధులతో బాధ పడే ప్రజలు వైద్యుల సలహాలు, సూచనలతో మేరకు క్రమం తప్పక మందులు వాడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం గణపురం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సేవలకు వచ్చిన ప్రజలతో సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీ పేరేంటి అని గట్టయ్యను అడిగి తెలుసుకుని ఏమి సమస్య ఉంది, వైద్యులు మంచిగా చూశారా లేదా మందులు ఇచ్చారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం లక్ష్మీ అనే మహిళతో మాట్లాడారు. ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ తేలు కుట్టినందున వైద్య సేవలకు వచ్చానని తెలుపగా మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలని వైద్యురాలు డాక్టర్ అల్లూరి అనూషకు సూచించారు. ఓపి రిజిస్టర్, స్టోర్ రూమును పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని స్పష్టం చేశారు. ప్రాథమిక సహకార సంఘం ఎరువుల విక్రయ కేంద్రాన్ని తనిఖీ చేసి ఎరువుల నిల్వలు పరిశీలించారు. జిల్లాలో ఎరువుల కొరత లేదని, రైతులు అవసరం మేర తీసుకోవాలని సూచించారు. ధరల పట్టిక, స్టాకు రిజిస్టర్ పరిశీలించారు. ఈ రోజు ఇప్పటి వరకు ఎంత మంది రైతులు యూరియా తీసుకున్నారని వివరాలు అడుగగా 13 మంది రైతులకు 30 బస్తాలు యూరియా ఇచ్చామని తెలిపారు. ఎరువులు, విత్తన దుకాణాలను నిత్యం పర్యవేక్షణ చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయంలో భూ భారతి దరఖాస్తులు, స్టోర్ రూములను పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు భూ భారతి దరఖాస్తులు. పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ను ఆదేశించారు. నోటీసు లు జారీ, విచారణ ప్రక్రియ, దరఖాస్తులు తిరస్కరణ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. తిరస్కరించిన దరఖాస్తు దారులకు కారణాలు తెలియచేయాలని తెలిపారు. తహసీల్దార్ కార్యాలయ సందర్శనలో కార్యాలయానికి వచ్చిన వయోవృద్ధునితో ఏ సమస్య కొరకు వచ్చారని అడిగి తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ భాస్కర్ పాల్గొన్నారు.

## గంజాయి మత్తులో యువకుల హల్‌చల్

- 100కు ఫోన్ చేసిన స్పందన కరువే..
- ముఖ్యమంత్రి ఈగల్ లక్ష్యం నేరవేరేది

**బోడుప్పల్, ఆగస్టు 1 (జనంసాక్షి) :** గంజాయి మత్తులో యువకులు వీరంగం సృష్టించి అడ్డుకున్న మీడియా ప్రతినిధులపై దాడికి యత్నించిన సంఘటన మేడిపల్లి పీఎస్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది.... శుక్రవారం సాయంత్రం సమయంలో మేడిపల్లి ప్రెస్ క్లబ్ సమీపంలో కొందరు యువకులు ప్రెస్ క్లబ్ సమీపంలో సిగరేట్ తాగుతుండగా ఇక్కడ తాగోద్దని ప్రెస్ క్లబ్ ప్రతినిధులు హెచ్చరించగా అప్పటికే గంజాయి తాగిఉన్న యువకులు మీరేం ఏం చేయలేరు మేం లోకల్ మీరే ఎక్కడి నుండో వచ్చారు అంటూ దాడికి యత్నించగా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు తిరగబడడంతో సదరు యువకులు ద్వీ చక్ర వాహనాలు వదిలి వెళ్లారు. యువకులు ఘర్షణకు దిగిన సమయంలో 100 కు ఫోన్ సమాచారం ఇస్తే అర్ధగంట అనంతరం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోవాడం కొసమెరుపు.

## వ్యక్తి అదృశ్యం

- ఆలస్యంగా ఫిర్యాదు

**షాబాద్, ఆగస్టు 1 (జనం సాక్షి) :** ఇంట్లో చెప్పకుండా రెండు నెలల క్రితం అదృశ్యమైన వ్యక్తి ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శనివారం షాబాద్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి కి మండల పరిధిలోని సోలిపేట నివాసి మేకల సువర్ణ తెలిపిన సమాచారం మేరకు మేకల శ్రీనివాస్ (39) నా భర్త వేరొక మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని తరచూ నాతో గొడవ పడేవాడు,15/05/2025 నాడు చెప్పకుండా ఇంట్లో నుంచి వెళ్లిపోగా ఎంతటికీ ఇంటికి రాకపోగా ఆందోళన చెంది గ్రామంలో, చుట్టుపక్క గ్రామాలలో, అలాగే బంధు మిత్రులందరినీ విచారించగా ఎంతటికీ సమాచారం దొరకక పోగా షాబాద్ పోలీస్ స్టేషన్ లో ఆలస్యంగా ఫిర్యాదు నమోదు చేస్తున్నామని తెలిపి, చట్టపరమైన చర్య తీసుకోగలరని పోలీసులను కోరారు.

## విశ్వకర్మబిడ్డ పైచదువుకు ఎమ్మెల్సీ కవిత చేయూత

- అశ్రీత ఇంజనీరింగ్ కొరకు 1లక్ష 50వేల రూపాయల చెక్కు అందజేసిన ఎమ్మెల్సీ కవిత



**కౌడిపల్లి, ఆగస్టు 1 (జనంసాక్షి) :** ఆర్థిక స్తోమత లేని అశ్రీత ఉన్నత చదువు కోసం ఆర్థిక సాయం అందజేసిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఆధ్వర్యంలో విశ్వకర్మ ఆడబిడ్డ ముషీరాబాద్ డివిజన్ రాంనగర్ నారాయణగూడ లో నివాసం ఉంటున్న షామీర్పేట అశ్రీత, తండ్రి షామీర్పేట నరేందర్ చారి, వృత్తి కార్పెంటర్ తండ్రి గత సంవత్సరం గుండెపోటుతో మరణించడం జరిగింది. తండ్రి మరణంతో పూర్తిగా కుటుంబ బాధ్యతలు తల్లి పై పడడంతో ఇంటర్మీడియట్ పూర్తయిన అశ్రీత తాతగారైన బాలా చారి, విషయం కొండోజు నరసింహ చారి దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్సీ కవిత నివాసానికి వెళ్లి అశ్రీత కుటుంబ పరిస్థితి తెలియజేయడంతో కంటతడి పెట్టిన ఎమ్మెల్సీ కవిత తన ఉన్నత చదువుకు కావలసిన పూర్తి బాధ్యత నేను తీసుకుంటానంటూ మాటిచ్చి ఇంజనీరింగ్ కొరకు మొదటి సంవత్సరానికి కావలసిన మొత్తం రూపాయలు 1,50,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో నవీన్ చారి నాగరాజు చారి, రాజు చారి, అశ్రీత తో విశ్వకర్మ స్వర్ణకారులు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ సెక్యూరిటీ పథకాల్లో అర్హులంతా నమోదు చేసుకోవాలి




**యాచారం, ఆగస్టు 1 (జనం సాక్షి) :** మాల్‌లో మాల్ యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో సామాజిక భద్రతా పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీజీఎం అరవింద్ కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సామాజిక భద్రతా పథకాలలో భాగంగా పీఎం ఎస్బివై, పీఎంజెజెబివై, పిఎంజెడివై, ఏపీవై స్కీమ్ లలో అర్హులైన వారందరూ నమోదు చేసుకోవాలని కోరారు. ఏటీఎం ఏజీఎం మహేశ్వర స్వామి మాట్లాడుతూ కేవలం సంవత్సరానికే రూ. 220లకే 2 లక్షల ప్రమాద బీమా, రూ. 436లకే రెండు లక్షల ఇన్సూరెన్స్ పొందవచ్చని వివరించారు. సీసీ బాలు మాట్లాడుతూ.. అర్హులైన వారందరూ ఈ స్కీం లలో నమోదు చేసుకొని బీమా సౌకర్యాన్ని పొందాలని చెప్పారు. సెర్ప్ సీసీల సేవలను ప్రశంసిస్తూ సన్మానించారు. కార్యక్రమంలో పలువురు బ్యాంకు అధికారులు, సెర్ప్ సిసిలు, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## బడుగులకు సీఎం భరోసా...

- స్మశానవాటికలో నివాసం
- చేయూత అందించాలని అధికారులకు ఆదేశం
- విచారణ చేపట్టిన అధికారులు
- స్థిరనివాసం చెవిటి మూగ బాబుకు విద్య అందించడానికి చర్యలు



**వికారాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 1 (జనం సాక్షి) :** ఎంతటి వారైనా చివరికి కాటికి చేరాల్సిందే... కాటికి చేరకముందే ఒక బడుగు కుటుంబం స్మశాన వాటికలో స్థిర నివాసము ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారు. ఈ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి కి చేరింది. తన జిల్లాలో ఒక బడుగు జీవి దుస్థితిని గురించి తెలుసుకున్న సీఎం శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకున్నారు. వెంటనే బడుగు జీవులకు ఆసరా కల్పించాలని అధికారులకు ఆగ మేఘాలపై ఆదేశాలు అందాయి. దీంతో అధికార యంత్రాంగం దిద్దుబాటు చర్యలు చేపట్టారు. వివరాల్లోకి వెళితే... పరిగి పట్టణానికి చెందిన నారాయణ అనే వ్యక్తి రిక్షా నడుపుకుంటూ జీవనోపాధి సాధించాడు. కాలక్రమేన కుటుంబ పోషణ భారంగా మారింది. ఒక అద్దె ఇంట్లో ఉంటూ జీవన ఉపాధి సాగించిన నారాయణకు అద్దె చెల్లించి స్తోమత లేకపోవడంతో గంగపుత్ర స్మశాన వాటికలో తలదాచుకుంటున్నాడు. గత ఆరు నెలలుగా స్మశాన వాటికలో నివాసం ఉంటున్నారు. వారి దీనస్థితి గురించి ఒక జర్నలిస్ట్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ కు ఆదేశాలంధ్యాయి. ఈ మేరకు పరిగి రెవిన్యూ యంత్రాంగం .పి డి ఆర్ డి ఏ. కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ చేపట్టారు. దాదాపు 40 సంవత్సరాల క్రితం కర్ణాటక చెందిన నారాయణ పరిధిలో తలదాచుకుని రిక్షా నడుపుకొని జీవనోపాధి సాగించుకుంటున్నారు. ఇంతకాలం అద్దె ఇంట్లో నివాసం ఉండగా ఆర్థిక పరిస్థితి బాగాలేక స్మశాన వాటికలో నివాసం ఉంటున్నారు. ఆయనకు ఒక కొడుకు కోడలు తో పాటు చెల్లెలి కొడుకు ఉన్నాడు. వీరంతా స్మశాన వాటికలోనే నివాసం ఉంటున్నారు. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వారికి స్థిర నివాసం తో పాటు మూగ చెవిటి గా ఉన్న బాబుకు విద్య అందించడానికి అధికారులు చర్యలు చేపట్టారు. పరిధిలో తాత్కాలికంగా ఎక్కడైనా ప్రభుత్వ గదుల్లో నివాసం కల్పిస్తామని తరువాత స్థలాన్ని సేకరించి ఇల్లు నిర్మించడానికి రెవిన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. అలాగే మూగ చెవిటి గా ఉన్న బాబుకు స్పెషల్ హాస్టల్లో చదువుకోవడానికి వసతి కల్పించడానికి చర్యలు చేపట్టారు. బడుగు జీవి నారాయణ సమస్యను రెండు రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపిస్తామని అధికారులు తెలియజేశారు.

## భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి



**ఖమ్మం, ఆగస్టు 1 (జనంసాక్షి) :** ఖమ్మం మున్నేరు అభివృద్ధి పనులతో పాటు అవసరమైన భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ క్యాంప్ కార్యాలయంలో మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పురోగతి అభివృద్ధి పనులు, భూ సేకరణ, భూ నిర్వాసితులకు ఇచ్చే లే -ఔట్ పనులపై శుక్రవారం అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు సవసరమైన భూ సేకరణలో భూ నిర్వాసితులకు స్థలాలు ఇవ్వనున్న లే ఔట్ పనుల పురోగతిని, ప్రధాన రహదారి, 10 మీటర్ల ఓవర్ బ్రిడ్జి నిర్మాణ నమునా తదితర అంశాలను అధికారులు వివరించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ వర్కింగ్ మ్యాప్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఖమ్మం రూరల్, అర్బన్ మండలాల్లో రైతులు అంగీకరించిన స్థలం, ప్రభుత్వ పట్టా భూముల్లో పనులు వేగవంతం చేయాలని అన్నారు. రైతుల పొలాలకు ప్రత్యామ్నాయంగా ప్లాట్ లను కేటాయిస్తున్నామని అన్నారు. రైతులకు అందించే లేఔట్ ప్లాట్ లలో అంతర్గత రోడ్లు, స్ట్రీట్ లైట్ , విద్యుత్ సరఫరా పనులు వేగవంతం చేయాలని అన్నారు. రైతులకు లేఔట్ లో జరిగే అభివృద్ధి పనులు చూపించి రిటైనింగ్ వాల్ నిర్మాణానికి భూములు స్వచ్ఛందంగా అప్పగించేలా కృషి చేయాలని అన్నారు. లేఔట్ లో 10 మీటర్ల బ్రిడ్జి నిర్మాణం పనులకు డిజైన్ ఫైనల్ చేయాలని అన్నారు. హైదరాబాద్ లోని ప్రైవేట్ లేఔట్ తరహాలో మన లేఔట్ అభివృద్ధి చేయాలని, ఈ పనులు ఎప్పుడు పూర్తి అవుతాయో స్పష్టమైన గడువు నిర్దేశించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నీటి పారుదల శాఖ డిప్యూటీ ఇఇ. రమేష్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్‌లో నల్గొండ జిల్లా రికార్డు

- భారీ స్థాయిలో బాల కార్మికులకు విముక్తి
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్గొండ బ్యూరో, ఆగస్టు 1 (జనం సాక్షి) :** పలకా బలపం పట్టి బడిబాట పట్టాల్సిన బాలలను, వెట్టిచాకిరీతో బంధీ అవుతున్న వారి పసిబాల్యాన్ని తమ చేతులతో ఒడిసి పట్టుకుని విముక్తుల్ని చేశారు నల్లగొండ జిల్లా పోలీసులు. ఒక్కరు కాదు, ఇద్దరు కాదు ఏకంగా 106 మంది పసిపిల్లల భవితవ్యం అంధకారంలో మునిగిపో కుండా సరికొత్త జీవితాలు అందిం చారు. కేంద్ర హెూంశాఖ ఆదేశాల ప్రకారం రాష్ట్ర పోలీస్ శాఖ నేతృత్వంలో ప్రతీ ఆరు నెలల కొకసారి ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ పేరుతో బాలకార్మికులు, వ్యభిచార కూపంలో చిక్కుకుపోయిన మైనర్లను, వీధి బాలలను, ఇటుక బట్టీలలో నిర్బంధ కార్మికులుగా ఉన్నవారిని, ముష్టి మాఫియా చేతుల్లో బందీలుగా ఉన్నవారిని, ఇండస్ట్రియల్ కంపె నీల్లో పని చేసే వారిని కాపాడేందుకు ఈ



కార్యక్రమాలను చేపడుతున్న విషయం అందరికీ తెలిసిందే. నల్లగొండ జిల్లా పరిధిలోని మూడు సబ్ డివిజన్ లలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ నేతృత్వంలో పోలీస్ శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంటు అధికారుల సమన్వయంతో టీమ్ లుగా ఏర్పడి ఒక్క జూలై నెలలోనే 90 కేసుల్లో 106 మంది పిల్లలను రెస్క్యూ చేయడం జరిగింది. వీరిలో 94 మంది బాలలు 12 మంది బాలికలు ఉన్నారు. వీరంతా ఎక్కువగా ఇతర రాష్ట్రాలు బీహార్, ఛత్తీస్గఢ్, ఒరిస్సా, యూపీ మరియు ఆంధ్రప్రదేశ్ కి చెందిన వారు కావడం గమనార్హం.

### బాలకార్మికులతో పని చేయిస్తే కఠిన చర్యలు

నల్లగొండ జిల్లాలో బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు. బాల కార్మికుల చేత పనులు చేయిస్తున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. వీధి బాలల ను, బాల కార్మికులను చూసినప్పుడు, డయల్ - 100 లేదా 1098 లే దా స్థానిక పోలీస్ వారికి సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# నిస్వార్థ ప్రజా నాయకుడు నవీన్ గుప్తా

**శివ్వంపేట, ఆగస్టు 1 (జనంసాక్షి) :** నిస్వార్ధ ప్రజా నాయకుడు పులిమామిడి నవీన్ గుప్తా అని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజీ రెడ్డి పేర్కొన్నారు. శివంపేట మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకుడు పులిమామిడి నవీన్ గుప్తా పుట్టినరోజు వేడుకలు మండల కేంద్రమైన శివంపేటలో శుక్రవారం ఘనంగా జరిగాయి. నవీన్ గుప్తా జన్మదినోత్సవం సందర్భంగా పీఎన్జీ అభిమాన సంఘం ఆధ్వర్యంలో తూప్రాన్ - నర్సాపూర్ ప్రధాన రోడ్డుపై ఆయన ఫోటో తో కూడిన పెద్ద గ్లోబ్ ఏర్పాటు చేయడంతో అది చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద హెూల్డింగ్ లతో కూడిన బ్యానర్లు ఏర్పాటుచేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు. సాయంత్రం నవీన్ గుప్తా నివాసం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆవుల రాజిరెడ్డి, స్థానిక పాక్స్ చైర్మన్ చింతల వెంకట్ రాంరెడ్డి, మండల ముఖ్య నాయకులు మాధవరెడ్డి, రాష్ట్ర నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి, లక్ష్మికాంతారావు, సుధీర్ రెడ్డి, ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, నియోజవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు, మాజీ జెడ్పీటీసీ కమలా పూల్ సింగ్ దంపతులు గతపాటు మండల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై నవీన్ గుప్తాను శాలువాలు, బోకేలు, కేకులు, క్రెన్ సహాయం తో గజమాల, పూలమాలతో ఘనంగా సత్కరించి,



ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ నవీన్ గుప్తాకు రాజకీయంగా మంచి భవిష్యత్తు ఉందని, తన ఎదుగుదలకు తామంత సహకరిస్తామన్నారు. మండలంలో కాంగ్రెస్ పార్టీని పటిష్ట పరచడంలో నవీన్ గుప్తా కృషి అమోఘమన్నారు. మన ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో నవీన్ గుప్తా నిర్విరామ కృషి చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. నవీన్ గుప్తా తన సొంత డబ్బులు లక్షలాది రూపాయలు ఖర్చు చేసి సామాజిక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని, అందులో భాగంగానే శివంపేట ప్రాథమిక పాఠశాలను ఆధునీకరించడం, అలాగే కోతుల బెడదను తొలగించడానికి కోతులను పట్టే వాహనాన్ని రూపొందించారని, తన తల్లిదండ్రులైన దివంగత పులిమామిడి మల్లేశం గుప్తా అంజమ్మ దంపతుల జ్ఞాపకార్ధంగా వాటర్ ప్లాంట్ ద్వారా శివ్వంపేట ప్రజలకు ఉచితంగా ఫిల్టర్ నీళ్లు అందిస్తున్నారని రాజిరెడ్డి గుర్తు చేశారు. అదేవిధంగా దీనావస్థలో ఉన్న కుటుంబాలను పరామర్శించి, వారికి ఆర్థిక సహాయం చేయడం, విద్యార్థులకు ఉన్నత చదువు కోసం తోడ్పాటు అందించడం ఇలా అనేక విధాల సహాయ సహకారాలు చేస్తున్నారని నవీన్ గుప్తా సేవలను వక్తలు కొనియాడారు. అంతకుముందు నవీన్ గుప్తా పేరిట రూపొందించిన పాటల సీడీ నీ రాజిరెడ్డి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్, ఈసారిపు శ్రీనివాస్ గౌడ్, ప్రభులింగం, పుట్ట మహేందర్, అయ్యగారి యాదగిరి, మురళీ దర్ రెడ్డి, ఇసుగారి అరుణ్, తిరుపతి రాథోడ్, బి. సత్తయ్య, బి. అంజయ్య, వంజరి నర్సయ్య, వంజరి గౌరీ శంకర్, సరిగారి నారాయణ, వజ్జ శ్రీనివాస్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చెలరేగుతున్న ఇసుక మాఫియా..

- ప్రశ్నించిన వారిపై విచక్షణ రహితంగా దాడులు

**చారకొండ, ఆగస్టు 1 (జనంసాక్షి) :** మండలంలో గోకారం చెరువులో ఇసుక మాఫియా చెలరేగిపోతున్నది. రాత్రి, పగలు తేడా లేకుండా అడ్డగోలుగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. ప్రశ్నించిన వారిని, ఫిర్యాదు చేసిన వారిని బెదిరిస్తూ దాడులకు పాల్పడుతున్నారు వ్యవసాయ భూములు,దారులన్నీ సర్వనాశనం, బోర్లన్నీ అడుగంటి పోతున్నాయి. గోకారం గ్రామంలో గల చెరువు నుండి రోజుకు వందల సంఖ్యల్లో అక్రమ ఇసుక రవాణా



చేస్తూ అడ్డొచ్చిన వారిపై దాడులకు పాల్పడుతున్నారు. శుక్రవారం గోకారం గ్రామానికి చెందిన యువకుడు గ్రామాల్లో ఇసుక ట్రాక్టర్లు వేగంగా వెళుతున్నాయని గేదెలకు జీవాలకు తగులుతున్నాయని, నెమ్మదిగా వెళ్ళమని ని చెప్పడంతో ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ యువకుని పై విచక్షణ రైతంగా దాడి చేసిన సంఘటన జరిగింది. అనుమతుల పేరుతో ఇతర మండలాలకు అక్రమ ఇసుకను రవాణా చేస్తున్నారని ప్రశ్నించిన గ్రామస్తులను దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాకు అడ్డు కట్ట వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.




# మళ్లీ బేర్‌మన్నాయి..

## సరికొత్త బీఎస్‌ఏ బైకులు..



**జనంసాక్షి:**బ్రిటిష్ బ్రాండ్ 'బీఎస్‌ఏ మోటార్‌సైకిల్స్' తన సరికొత్త బీఎస్‌ఏ స్క్రాంబ్లర్ 650, బీఎస్‌ఏ బాంటమ్ 350 లను ఆవిష్కరించింది. 1861 నాటి వారసత్వం కనిపించేలా వీటిని డిజైన్ చేయడం జరిగింది. కొత్త బీఎస్‌ఏ స్క్రాంబ్లర్ 650 క్లాసిక్ 652సీసీ లిక్విడ్ కూల్డ్ సింగిల్ సిలిండర్ %ణూఎంజ% ఇంజిన్ ద్వారా 45 పీఎస్ పవర్, 55 ఎన్‌ఎమ్ టార్క్ ప్రొడ్యూస్ చేస్తుంది. ఇది 5 స్పీడ్ ట్రాన్స్‌మిషన్ పొందుతుంది. స్లిప్ అండ్ అసిస్ట్ క్లచ్, 41%ఎఎ% టెలిస్కోపిక్ ఫోర్కులు, 5-స్టెప్ అడ్జస్టబుల్ ప్రీ లోడ్‌తో కూడిన ట్విన్ షాక్ అబ్జార్బర్‌లు ఇందులో ఉన్నాయి. థండర్ గ్రే, రావెన్ బ్లాక్, విక్టర్ యెల్లో అనే మూడు రంగులలో లభించే ఈ బైక్.. డ్యూయల్ ఛానల్‌తో బ్రెంబో బ్రేక్‌లు, గ్రిప్పీ పిరెల్లి స్కార్పియన్ ర్యాలీ ఎస్టీఆర్ టైర్లు, వైర్ స్పోక్ అల్లాయ్ రిమ్ వంటివి పొందుతుంది. 12 లీటర్ ఇంధన ట్యాంక్ కలిగిన ఈ బైక్ బరువు 218 కేజీలు. బీఎస్‌ఏ బాంటమ్ 350 నిజమైన క్లాసిక్‌కు నిదర్శనం.డ్యూయల్-ఛానల్ ఏబీఎస్, టెలిస్కోపిక్ హైడ్రాలిక్ ఫోర్కులు, ట్విన్ షాక్ అబ్జార్బర్‌లు మొదలైనవి ఇందులో ఉన్నాయి. రౌండ్ హెడ్‌లైట్, టియర్‌డ్రాప్ ఫ్యూయల్ ట్యాంక్, వంపుతిరిగిన రియర్ ఫెండర్ కలిగిన ఈ బైక్ అవలోన్ గ్రే, ఆక్స్‌ఫర్డ్ బ్లూ, ఫైర్‌క్రాకర్ రెడ్, బారెల్ బ్లాక్, విక్టర్ యెల్లో వంటి రంగులలో లభిస్తుంది.

## కేవలం రూ.1కే 30 రోజుల అన్‌లిమిటెడ్ కాల్స్..

**• అదిరిపోయే ఫ్రీడమ్ ఆఫర్**




**జనంసాక్షి:**రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్ వంటి ప్రైవేట్ టెలికాం కంపెనీలు కొత్త కొత్త ప్లాన్స్, ఆఫర్లతో యూజర్లను ఆకట్టుకుంటున్న తరుణంలో.. ప్రభుత్వ టెలికాం సంస్థ బీఎస్‌ఎన్‌ఎల్ సరికొత్త ప్లాన్ తీసుకొచ్చింది.కేవలం ఒక రూపాయితోనే 30 రోజుల అపరిమిత కాల్స్ అంటూ ట్వీట్ చేసింది. భారత స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని.. బీఎస్‌ఎన్‌ఎల్ రూ.1 ప్లాన్ పరిచయం చేసింది. దీని ద్వారా యూజర్ 30 రోజులపాటు అపరిమిత కాల్స్, రోజుకు 2జీబీ డేటా మాత్రమే కాకుండా రోజుకు 100 ఎస్ఎమ్ఎస్‌లను పొందవచ్చు. సిమ్ కార్డు కూడా పూర్తిగా ఉచితం కావడం గమనార్హం. అయితే ఈ ఆఫర్ కేవలం కొత్త వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుందని సంస్థ స్పష్టం చేసింది.

### • భారీ నష్టాల్లో ఫార్మా షేర్లు!



**జనంసాక్షి:**దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాలతో ముగిశాయి. వివిధ వాణిజ్య భాగస్వామ్య దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సుంకాల నేపథ్యంలో బెంచ్ మార్క్ ఇండియన్ ఈక్విటీ సూచీలు ఈ వారం చివరి ట్రేడింగ్ సెషన్ ను ప్రతికూలంగా ముగించాయి.బీఎస్ఈ సెన్సెక్స్ 585.67 పాయింట్లు (0.72 శాతం) క్షీణించి 80,599.91 వద్ద స్థిరపడింది. ఈ రోజు సూచీ 81,317.51 -80,495.57 శ్రేణిలో ట్రేడ్ అయింది.ఇక 24,784.15 -24,535.05 రేంజ్‌లో కదలాడిన ఎన్ఎస్ఈ నిఫ్టీ 50 203 పాయింట్లు లేదా 0.82 శాతం క్షీణించి 24,565.35 వద్ద స్థిరపడింది. ట్రెంట్, ఏషియన్ పెయింట్స్, హెచ్‌యూఎల్, ఐటీసీ, కొటక్ మహీంద్రా బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్ మినహా మిగతా అన్ని షేర్లు నష్టాల్లో ముగిశాయి. సన్ ఫార్మా, టాటా స్టీల్, ఇన్ఫోసిస్, మారుతీ సుజుకీ ఇండియా, టాటా మోటార్స్ 4.43 నుంచి 2.41 శాతం మధ్య నష్టపోయాయి.విస్తృత మార్కెట్లలో నిఫ్టీ మిడ్ క్యాప్ 100, స్మాల్ క్యాప్ 100 సూచీలు వరుసగా 1.33 శాతం, 1.66 శాతం నష్టపోయాయి. నిఫ్టీ ఫార్మా ఇండెక్స్ ఎన్ఎస్ఈలో సెక్టోరల్ ఇండెక్స్‌లో టాప్‌లో ఉండి 3.33 శాతం నష్టపోయింది. నిఫ్టీ ఫార్మా ఇండెక్స్‌లో అరబిందో ఫార్మా, గ్రాన్యూల్స్ ఇండియా వరుసగా 5.17 శాతం, 4.89 శాతం నష్టపోయాయి. అస్థిరత సూచీ, ఇండియా (విఐఎక్స్) 3.74 శాతం పెరిగి 11.98 పాయింట్ల వద్ద స్థిరపడింది.

### సీఈవో రాజీనామా.. కుప్పకూలిన షేర్లు

*పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ షేర్లు శుక్రవారం ప్రారంభ ట్రేడింగ్‌లో 17 శాతం పడిపోయాయి. బీఎస్ఈలో రూ.819.25 వద్ద లోయర్ సర్క్యూట్‌ను తాకాయి.మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో గిరీష్ కౌస్గీ ఉన్నట్టుండి రాజీనామా చేయడంతో ఈ పతనం చోటుచేసుకుంది. ఈ నాయకత్వ మార్పు కంపెనీ వ్యూహాత్మక దిశ, స్థిరత్వంపై పెట్టుబడిదారులలో ఆందోళనను కలిగించింది.2022 అక్టోబర్‌లో నాలుగేళ్ల పదవీకాలానికి బాధ్యతలు చేపట్టిన గిరీష్ కౌస్గీ 2025 అక్టోబర్ 28న అధికారికంగా పదవీ విరమణ చేయాల్సి ఉంది. కానీ తన పదవీకాలం ముగిసేలోపు రాజీనామా చేయడం వల్ల వారసత్వ ప్రణాళిక, నాయకత్వ కొనసాగింపు ప్రశ్నార్థకంగా మారింది.అయితే కంపెనీ మాత్రం తమ వ్యూహాత్మక ప్రాధాన్యతలు, వ్యాపార దృష్టి, వృద్ధి మార్గం యథాతథంగా కొనసాగుతాయని హామీ ఇస్తోంది. కొత్త సీఈవో కోసం బోర్డు అనుభవజ్ఞుడైన వ్యక్తిని అన్వేషించడం ప్రారంభించింది. కౌస్గీ నాయకత్వంలో పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్ స్టాక్ 200 శాతం వృద్ధి చెందింది. ఇది పెట్టుబడిదారుల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది. అయితే శుక్రవారం కంపెనీ షేర్లలో అమ్మకాలు 50-రోజుల సగటు కంటే 1,176 శాతం అధికంగా నమోదయ్యాయి. కొనుగోలు ఆర్డర్ల కంటే అమ్మకాలు 4:1 నిష్పత్తిలో ఉన్నాయి. పీఎన్‌బీ హౌసింగ్ ఫైనాన్స్ 2026 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి జూలై 21న బలమైన ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. రూ.534 కోట్ల నికర లాభం సాధించింది. ఇది వార్షిక ప్రాతిపదికన 23 శాతం వృద్ధి. మొత్తం ఆదాయం రూ.2,082 కోట్లుగా నివేదించింది. ఇందులో వడ్డీ ఆదాయం రూ.1,980 కోట్లు కాగా నికర వడ్డీ ఆదాయం రూ.760 కోట్లు.కంపెనీ ఫండమెంటల్స్ బలంగా ఉన్నప్పటికీ, సీఈవో రాజీనామా, టెక్నికల్ బ్రేక్‌డౌన్ కారణంగా తాత్కాలిక అస్థిరత ఏర్పడింది. ఈ నేపథ్యంలో వేచి చూడాలనే దృక్పథాన్ని కొంతమంది విశ్లేషకులు సూచిస్తున్నారు. కొత్త సీఈవో ఎవరు అవుతారు, మార్కెట్ భావన ఎలా మారుతుంది అన్నది స్పష్టత వచ్చిన తర్వాత నిర్ణయం తీసుకోవడం మంచిదంటున్నారు.*

## ఇంటికొచ్చి వంట చేస్తాడు.. రూ.లక్షల్లో సంపాదిస్తున్నాడు



**జనంసాక్షి:**ఈరోజుల్లో పెద్ద పెద్ద ఉద్యోగాలు చేసేవారి కన్నా చిరు వృత్తులు చేసేవారే అధికంగా సంపాదిస్తున్నారు. తాజాగా ఇదే విషయమై ముంబైకి చెందిన ఆయుషి దోషి అనే న్యాయవాది సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. ఆదాయ అసమానతలు , నైపుణ్యం కలిగిన కార్మికుల నిర్వచనం గురించి విస్తృతమైన చర్చకు దారితీసింది.స్థానికంగా 'మహారాజ్' అని పిలిచే ఆమె ఇంట్లో పనిచేసే వంటమనిషి కార్పొరేట్ ఉద్యోగుల కన్నా ఎక్కువ సంపాదిస్తున్నాడు. ఒక్కో ఇంట్లో ఆయన కేవలం 30 నిమిషాల్లో వంట పూర్తి చేస్తాడు. ఇందుకు ఒక్కో ఇంటికి రూ.18,000 సంపాదిస్తున్నాడు. ఆయన ఒకే అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లోని 10-12 ఇళ్లలో పనిచేస్తున్నాడు. అంటే అతని నెలవారీ సంపాదన రూ .1.8 లక్షల నుంచి రూ.2.16 లక్షల మధ్య ఉంటుంది. ఇది చాలా మంది వైట్-కాలర్ నిపుణుల జీతాల కంటే ఎక్కువ. దోషి తన ఎక్స్ (గతంలో ట్విట్టర్) పోస్ట్‌లో వంటమనిషి సమర్థవంతమైన పని న మూనాను హైలైట్ చేశారు. 'ఒక్కో ఇంటికి రూ.18,000 తీసుకుంటాడు. రోజూ 10-12 ఫ్లాట్లలో పనిచేస్తాడు. ఒక్కో ఇంటికి 30 నిమిషాలే కేటాయిస్తాడు. భోజనం, టీలు ఉచితం. సమయానికి పేమెంట్' అంటూ ఆమె పోస్ట్‌లో రాసుకొచ్చారు.అయితే అందరు వంటవాళ్లు ఇలాగే సంపాదిస్తున్నారని కాదు.. అద్భుతమైన నైపుణ్యం, దశాబ్దానికి పైగా నిర్మించుకున్న పేరు ఆయనకు ఎక్కువ సంపాదనను తెచ్చిపెడుతోంది. మరోవైపు చాలా మంది వంటవాళ్ల సంపాదన రూ.10,000 నుంచి రూ.12,000 మించడం లేదని, వేగం, పరిశుభ్రత, స్థిరత్వానికి పేరుగాంచిన వారు గణనీయంగా ఎక్కువ సంపాదించవచ్చని దోషి చెప్పుకొచ్చారు. సోషల్ మీడియాలో ఈ పోస్టుపై మిశ్రమ స్పందనలు వెల్లువెత్తాయి.



## 'ఏఐకి అంత సీన్ లేదు'

**జనంసాక్షి:**ఆధార్, యూపీఐ ఆవిష్కరణల్లో కీలకపాత్ర పోషించిన నందన్ నీలేకని భారత్‌లో కృత్రిమ మేధ(ఏఐ) ప్రభావం ఉద్యోగాలపై ఎలా ఉండబోతుందో తన అభిప్రాయాన్ని పంచుకున్నారు.ఏఐ భారతదేశ జాబ్ మార్కెట్‌పై పెద్దగా ప్రభావం చూపదని చెప్పారు. అందుకు బదులుగా భారీగా సంపదను, అవకాశాలను సృష్టిస్తుందని తెలిపారు. సాంకేతిక నిపుణులు ఏఐలో వస్తున్న మార్పులను అందిపుచ్చుకోవడంతోపాటు వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడంపై దృష్టి పెట్టాలని కోరారు.'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అధికారం కొంతమంది చేతుల్లో కేంద్రీకృతం అవుతుంది. ఈ ధోరణి ఇప్పటికే ప్రపంచ సాంకేతిక పర్యావరణ వ్యవస్థల్లో కనిపిస్తుంది. కానీ భారతదేశం అందుకు భిన్నమైన దృక్పథాన్ని నిర్మించాలి. ప్రపంచ శక్తులతో మనం పోరాడలేం. కానీ మన ప్రభావిత ప్రాంతంలో కోట్ల మంది ప్రజల సమస్యలను పరిష్కరించడానికి నూతన ఆవిష్కరణలు చేయాలి. ఉద్యోగం పోతుందని భయపడే బదులు నైపుణ్యాల సామర్థ్యాన్ని పెంచుకోవడానికి కృత్రిమ మేధను ఉపయోగించాలి' అని నీలేకని అన్నారు.

### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.10 | ₹ 5.12 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹ 91,000 (22 క్యారెట్లు) | ₹ 99,280 (24 క్యారెట్లు) |
|---|---|


### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 1,24,000

## బఫూన్లకు బాస్ ట్రంప్

**అమెరికా అధ్యక్షుడి టారిఫ్ వ్యాఖ్యలపై ఒవైసీ ఆగ్రహం**



**జనంసాక్షి:** రష్యాతో వాణిజ్యం చేస్తున్నందనే సాకు చూపుతూ భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌లు విధించడంపై ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా మండిపడ్డారు.భారత ప్రభుత్వాన్ని వేధిస్తున్న ట్రంప్‌ను ఆయన 'బఫూన్ ఇన్ చీఫ్'గా అభివర్ణించారు. వైట్ హౌస్ లోని బఫూన్ ఇన్ చీఫ్ నా దేశ ప్రభుత్వాన్ని వేధిస్తుండటం విచారం కలిగిస్తోంది.ఇలాంటి బెదిరింపులకు లొంగటానికి సామంత రాజ్యం కాదు.. భారత్ సార్వభౌమత్వం కలిగిన దేశం అని స్పష్టం చేశారు. అత్యధిక టారిఫ్‌లతో మన ఆర్థిక వ్యవస్థకు తీరని నష్టం వాటిల్లుతుందని ఒవైసీ ఆందోళన వ్యక్తం చేశారు. ట్రంప్ టారిఫ్‌ల పెంపుపై ప్రధాని మోదీ మౌనంగా ఉండటాన్ని కూడా ఆయన తప్పుబట్టారు. మోదీ వైఖరి దారుణమన్నారు.

## అవినీతికి అడ్రస్ చెప్పిన గుమస్తా!

### 15 వేల జీతంతో రూ.30 కోట్ల ఆస్తులు?..





**జనంసాక్షి:**ఆయనో గుమస్తా(క్లర్క్). ప్రభుత్వ కార్యాలయంలో ఫైళ్లను నిర్వహించడం, డాక్యుమెంట్లను తయారు చేయడం, డేటా ఎంట్రీ, కార్యాలయ పరిపాలనకు సహాయం చేయడమే పని.నెలకు జీతం అక్షరాల రూ.15,000. ప్రభుత్వ ఉద్యోగి. అనుభవం ఉంది కాబట్టి ఆస్తులు మహా అయితే ఎంతుంటాయ్.. ఓ సొంతిల్లు. ఓ పదిపదిహేను లక్షల డబ్బు. కానీ ఇప్పుడు మనం చెప్పుకోబోయే ఈ క్లర్క్ ఆస్తులు రూ.30 కోట్లు.బంగారం,పదుల సంఖ్యలో భవనాలు, ఎకరాలకొద్దీ పొలాలు. ఇంతకీ ఆయన ఎవరని అనుకుంటున్నారా?బెంగళూరులో శుక్రవారం లోకాయుక్త అధికారులు ప్రభుత్వ కర్ణాటక రూరల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ లిమిటెడ్ (కేఆర్ఐడీఎల్) కార్యాలయంలో మాజీ క్లర్క్ నివాసాల్లో సోదాలు నిర్వహించారు. కర్ణాటక రాష్ట్రం, కొప్పల్ జిల్లాలోని కొప్పల్ పట్టణంలో ప్రభుత్వ ఆఫీస్‌లో కలకప్ప నిడగుండి క్లర్క్‌గా విధులు నిర్వహించేవారు జీతం రూ.15000. కానీ లోకాయుక్త అధికారులు జరిపిన దాడుల్లో భయ పడ్డ కలకప్ప నిడగుండి ఆస్తుల్ని చూసి కంగుతిన్నారు.కలకప్ప నిండ గుండితో పాటు అతని ఇతర కుటుంబ సభ్యుల పేర్లమీద 24 ఇళ్లు,నాలుగు ఫ్లాట్లు, 40 ఎకరాల వ్యవసాయ భూ మి ఉన్నట్లు గుర్తించారు. అంతే కాదు,నాలుగు వాహనాలు 350 గ్రా ముల బంగారం,1.5కేజీ వెండిని కూ డా స్వాధీనం చేసుకున్నారు. నిడగుండి, మాజీ కేఆర్ఐడీఎల్ ఇంజనీర్, జెడ్ఎం చిన్నోల్కర్, పూర్తి కాని 96 అసంపూర్ణ ప్రాజెక్టులకు నకిలీ పత్రాలను సృష్టించి రూ. 72 కోట్లకు పైగా స్వాహా చేశారని ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఈ క్రమంలో లోకాయుక్తా అధికారులు మాజీ గుమస్తా నిడగుండి నివాసంలో తనిఖీలు చేపట్టారు. కేసు నమోదు చేసుకున్న అధికారులు దర్యాప్తు చేపట్టారు.



## సమయాన్ని, డబ్బును దేనికి ఖర్చు చేస్తారు?

**- రాబర్ట్ కియోసాకి**

**జనంసాక్షి:**'రిచ్ డాడ్ పూర్ డాడ్' పుస్తక రచయిత రాబర్ట్ కియోసాకి.. ఆర్థిక సంక్షోభం గురించి, బంగారం వెండి కొనుగోలు గురించి, బిట్‌కాయిన్‌లో పెట్టుబడుల గురించి పలుమార్లు వెల్లడించారు. అయితే ఇప్పుడు తన ఎక్స్ ఖాతా ద్వారా ఓ ముఖ్యమైన ప్రశ్న అంటూ.. ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఇది నెట్టింట్లో వైరల్ అవుతోంది.మనం గుర్తుంచుకోవాల్సిన రెండు అత్యంత విలువైన ఆస్తులు.. మన సమయం, డబ్బు. పేదింటి మంది ప్రజలు సమయాన్ని, డబ్బును తమ బాడీ, మైండ్, స్పిరిట్ కోసం కేటాయిస్తున్నారు. ఇది గొప్ప విషయమే. అయితే 'మీరు మీ సమయాన్ని, డబ్బును దేనికి ఖర్చు చేస్తారు?' అని తన ఎక్స్ వేదికగా ప్రశ్నించారు.. జాగ్రత్తగా ఉండు అంటూ ముగించారు. రాబర్ట్ కియోసాకి ప్రశ్నకు నెటిజన్లు కూడా తమదైన రీతిలో సమాధానాలు ఇస్తున్నారు.

### వెబ్‌సైట్‌ బీహార్

### ముసాయిదా ఓటర్ల జాబితా

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితాను భారత ఎన్నికల సంఘం శుక్రవారం ప్రచురించింది. ఓటర్లు ఇసిఐ వెబ్‌సైట్‌లో వారిపేర్లను తనిఖీ చేసుకోవచ్చు. ఇసిఐ ప్రకారం.. జూన్‌లో ఎస్ఐఆర్ ప్రారంభం కావడానికి ముందు బీహార్‌లో 7.93 కోట్ల మంది నమోదిత ఓటర్లు ఉన్నారు. అయితే తాజాగా విడుదలైన ముసాయిదా జాబితాలో ఎంతమంది ఓటర్లు ఉన్నారో తెలియాల్సి వుంది. ముసాయిదా జాబితా ప్రచురణతో పాటు- ' క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల' ప్రక్రియ కూడా ప్రారంభమైంది. ఇది సెప్టెంబర్ 1 వరకు కొనసాగనుంది. ఈ సమయంలో ముసాయిదాలో పేర్లను తప్పుగా తొలగించినా ఫిర్యాదులు ఉన్నవారు సంబంధిత అధికారులను సంప్రదించవచ్చు. ఈ ఏడాది చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇసిఐ బీహార్‌లో చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణపై ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న కేంద్ర ఎన్నికల సంఘం.. ఇటీవల రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ ప్రక్రియ అనంతరం ఓటరు ముసాయిదా జాబితాను ఈసీ శుక్రవారం విడుదల చేసింది. దీన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు అందజేసింది. అయితే, ప్రస్తుతానికి ఈ ముసాయిదా జాబితాలో చేర్చిన వివరాలు ఇంకా వెబ్‌సైట్‌లో పూర్తిగా అందుబాటులోకి రాలేదు. కానీ, ఓటర్లు ఈసీ వెబ్‌సైట్‌లో తమ పేర్లను చెక్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ఈ జాబితాలో సవరణలకు నెల రోజులు అంటే సెప్టెంబరు 1 వరకు గడువు కల్పించారు.

## ఎంఎస్ఎంఈల డిజిటల్ పరివర్తన

### సారథ్యం వహించినందుకు వరంగల్ టాక్స్ నిపుణులను సత్కరించిన టాలీ సొల్యూషన్స్



**వరంగల్ (జనంసాక్షి) :** భారతదేశంలోని చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈలు) అకౌంటింగ్, అనుగుణ్యత అవసరాలను పెంచడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడంలో వరంగల్‌లోని టాక్స్, అకౌంటింగ్ కమ్యూనిటీ అందించిన గణనీయమైన సహకారాన్ని, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు శక్తినందించే భారతదేశ అగ్రగామి బిజినెస్ ఆటోమేషన్ సాఫ్ట్ వేర్ టాలీ సొల్యూషన్స్ గుర్తించి వేడుక నిర్వహించింది. జీఎస్టీపీలు, అకౌంటెంట్లు, టాక్స్ న్యాయవాదులు, ఇతర నిపుణుల అత్యుత్తమ కృషిని గుర్తించి, వారి ప్రయత్నాలను గౌరవించే చొరవకు 'టాక్స్ అండ్ అకౌంటింగ్ టైటాన్స్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని టాలీ సొల్యూషన్స్ నిర్వహించింది. ఈ కార్యక్రమం తమ వృత్తి పట్ల ఆదర్శప్రాయమైన నిబద్ధత, అంకితభావాన్ని ప్రదర్శించిన, వరంగల్ కు చెందిన 9 మంది విశిష్ట నిపుణుల విజయాలను వేడుక చేసింది. టాలీ సొల్యూషన్స్ సౌత్ జోన్ జనరల్ మేనేజర్ అనిల్ భార్గవన్ మాట్లాడుతూ "వరంగల్ లోని టాక్స్ అండ్ అకౌంటింగ్ కమ్యూనిటీ అద్భుతమైన సహకారాన్ని వేడుక చేసుకోవడం మాకు చాలా ఆనందంగా ఉంది. టెక్నాలజీని స్వీకరించడంలో వారి అంకితభావం నేటి డైనమిక్ వాతావరణంలో కీలకమైనది. మా 'టాక్స్ అండ్ అకౌంటింగ్ టైటాన్స్' చొరవ ద్వారా, మేం వ్యక్తిగత శ్రేష్ఠతను మాత్రమే కాకుండా, పరిశ్రమలో పూర్తి గతిని నడిపించే సమిష్టి ప్రయత్నాన్ని కూడా గౌరవిస్తాం. కలిసి, టెక్నాలజీ స్వీకరణ ద్వారా అన్ని వ్యాపారాలకు సుస్థిర వృద్ధి, నిబంధనల పాటింపునకు దారి తీసే పర్యావరణ వ్యవస్థను పెంపొందించడానికి మేం కట్టుబడి ఉన్నాం" అని అన్నారు. ఈ కార్యక్రమం ఎంఎస్ఎంఈలకు సంబంధించి అకౌంటింగ్, పన్నుల రంగాన్ని ముందుకు తీసుకెళ్లడంలో కమ్యూనిటీ నిబద్ధతను చాటింది. వివిధ ప్రక్రియలను క్రమబద్ధీకరించడానికి, సామర్థ్యాన్ని మెరుగుపర చడానికి డిజిటల్ సాధనాలు, ఉత్తమ్మతలను ఉపయోగించడం ద్వారా ఈ నిపుణులు కీలక పాత్ర పోషించారు. ఈ నిపుణుల నిరంతర ప్రయత్నాలను గుర్తించే దార్శనికతతో టాలీ ప్రత్యేకమైన 'టాక్స్ అండ్ అకౌంటింగ్ టైటాన్స్' చొరవను రూపొందించింది. వరంగల్‌లో జరిగిన కార్యక్రమంలో సీనియర్ సీఏ, టీమ్ ఇండస్ట్రియల్ కన్సల్టెన్సీ ఎండీ డి.ఎం.రావు సమక్షంలో విజేతలను గుర్తించారు.

## యూకే ఏటీసీలో సమస్య..

### 100 విమానాలపై ప్రభావం

లండన్: ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌లో సమస్య తలెత్తడంతో గురువారం దక్షిణ ఇంగ్లాండ్‌లోని పలు విమానాశ్రయాల్లో విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.కనీసం 100 విమాన సర్వీసులు, ఆలస్యంగా నడవడం లేదా రద్దవడం సంభవించాయి. దీంతో వేలాది ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. హీత్రూ, గాట్విక్, బర్మింగ్‌హామ్, మాంచెస్టర్, కార్డిఫ్, ఎడిన్‌బరో తదితర విమానాశ్రయాల్లో పలు విమానాలను తాత్కాలికంగా రద్దు చేశారు.సుమారు 20 నిమిషాల తర్వాత సమస్యను పరిష్కరించినప్పటికీ ఆ ప్రభావం సాయంత్రం వరకు కొనసాగింది. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా తాము వెళ్లాల్సిన విమానాలను అధికారులు రద్దు చేయడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితి దర్కిద్రంగా మారిందంటూ వ్యాఖ్యలు చేశారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు నిర్విరామంగా పనిచేస్తున్నామని నేషనల్ ఎయిర్‌ట్రాఫిక్ సర్వీసెస్(ఎన్ఏటీఎస్) తెలిపింది.



## మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు భారీ షాక్



బెంగళూరు: కర్ణాటక మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ(35)కు భారీ షాక్ తగిలింది. పని మనిషిపై లైంగిక దాడి కేసులో జేడీఎస్ మాజీ నేతను దోషిగా నిర్ధారిస్తూ శుక్రవారం బెంగళూరు ప్రజాప్రతినిధుల న్యాయస్థానం తీర్పు వెల్లడించింది.శనివారం శిక్షను ఖరారు చేయనున్నట్లు తెలిపింది.హాసన్‌లోని గన్నికాడ ఫామ్‌హౌజ్‌లో 2021 లాక్‌డౌన్ సమయంలో ప్రజ్వల్ తనపై మూడుసార్లు అత్యాచారం చేసినట్లు బాధితురాలు పోలీసులకు ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అంతేకాదు ఆ ఘటనను ప్రజ్వల్ తన మొబైల్‌లో వీడియో తీసి విషయం బయటకు చెప్తానని యకుండా బెదిరించినట్లు ఆమె ఆరోపించింది. అదే సమయంలో..ప్రజ్వల్ తల్లిదండ్రులు తనను అప హరించి బెదిరించారని కూడా ఆమె ఆరోపణలు గుప్పించారు. అయితే.. ఈ ఆరోపణలు ప్రజ్వల్ పేరెంట్స్ ఖండించారు. ఈ కేసులో సిట్ దర్యాప్తు ముమ్మరంగా కొనసాగగా.. బెయిల్ కోసం ప్రజ్వల్ చేసిన విజ్ఞప్తులను కోర్టు తోసిపుచ్చుతూ వచ్చింది.ఫోరెన్సిక్ నివేదికలు లీకైన వీడియోలను ధృవీకరించాయి. కిందటి ఏడాది మే 31వ తేదీన జర్మనీ నుంచి స్వదేశానికి తిరిగొచ్చిన ప్రజ్వల్‌ను ఎయిర్‌పోర్ట్‌లోనే పోలీసులు అరెస్ట్ చేశారు. గత 14 నెలలుగా జ్యుడీషియల్ కస్టడీలోనే ప్రజ్వల్ ఉన్నాడు. దర్యాప్తులో ఫోరెన్సిక్, 26 మంది సాక్షుల వాంగ్మూలాలు, 2,000 పేజీల చార్జిషీట్ సమర్పించారు. ఈ కేసులో 26 మంది సాక్షులను కోర్టు విచా రించి.. దోషిగా ప్రకటించింది.ప్రజ్వల్ రేవణ్ణ.. మాజీ ప్రధాని దేవేగౌడ మనవడు. మాజీ మంత్రి హెచ్‌డీ రేవణ్ణ తనయుడు. 2015లో జేడీఎస్‌లో చేరి.. 2019 ఎన్నికల్లో హాసన్ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యాడు. ఆ టైంలో పార్లమెంట్‌లో.. మూడో అత్యంత పిన్నవయస్కుడు ఎంపీగా ఘనత సాధించాడు. అయితే 2023లో అఫిడవిట్‌లో లోపాల కారణంగా కర్ణాటక హైకోర్టు ఆయన ఎంపీ ఎన్నికల చెల్లదంటూ తీర్పు ఇచ్చింది.

# అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 1 (జనం సాక్షి) :** జిల్లాలో 59 మంది బాలురు, 9 మంది బాలికలు మొత్తం 68 మంది బాలబాలికల సంరక్షణ సిడబ్ల్యూసి ముందు హాజరుపర్చి బాలబాలికల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి శుక్రవారం అప్పగించడం జరిగింది. 18 సంవత్సరాలలోపు పిల్లలను పనిలో పెట్టుకుని వారితో పని చేయిస్తున్న వారిపై 08 కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ అనే కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చేలా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం కోసం ఈసంవత్సరం జులై 1 నుండి 31 వరకు పోలీస్ శాఖ,చైల్డ్ వెల్ఫేర్,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్,చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్,రెవెన్యూ, హెల్త్ డిపార్ట్మెంట్ ,వివిధ శాఖల అధికారులతో జిల్లాలో టీమ్ లుగా ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించి జిల్లా వ్యాప్తంగా 68 మంది బాలబాలికలను గుర్తించి సిడబ్ల్యుసి ముందు హాజరుపర్చగా వారి యొక్క తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి వారికి అప్పగించడం జరిగిందని, వీరిలో బాల కార్మికులు 30, బడికి వెళ్లని పిల్లలు 38 మంది ఉన్నారని. 18 సంవత్సరాలలోపు పిల్లలను పనిలో పెట్టుకుని వారితో పని చేయిస్తున్న వారిపై 08 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. తరుచు బాలల చేత పనులు చేయిస్తున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. వీధి బాలలను చూసినప్పుడు స్థానిక పోలీస్ వారికి సమాచారం అందించాలని సూచించారు. ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం చేయడానికి సహకరించిన అన్ని శాఖల అధికారులను,సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు

# 40 సంవత్సరాలు దాటిన వారందరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలి





**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 1 (జనం సాక్షి) :**
40 సంవత్సరాల వయసు పైబడిన వారందరూ క్రమం తప్పకుండా సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ జిల్లా ప్రజలకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని సందర్శించారు. ముందుగా సదరం బిల్డింగ్ ను సందర్శించి ఈ బిల్డింగ్ రిపేరింగ్ పనులు పరిశీలించి సౌకర్య వంతంగా ఉండేలా సుందరంగా కనబడేలా మరమ్మతులు చేయించాలని, అదే విధంగా సదరం వైద్య పరీక్షలకు అవసరమైన వైద్య పరికరాలు, విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు, ఫర్నిచర్ తదితర అన్ని సమకూర్చు కోవాలని ఆస్పత్రి సూపరింటిండెంట్ సూచించారు.
మున్సిపల్ కమిషనర్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలోని స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు వైద్య పరీక్షల నిమిత్తం నిర్వహిస్తున్న ప్రత్యేక ఆరోగ్య శిబిరంను సందర్శించి శిబిరంలో మహిళకు అందిస్తున్న వైద్య పరీక్షలను పరిశీలించడం జరిగింది. స్వయం సహాయక సంఘాల మహిళలతో మాట్లాడి అందరూ కచ్చితంగా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని చూచించారు. ఇట్టి ఆరోగ్య శిబిరంలో 86 మంది మహిళలకు వైద్య, ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మధ్య వయసులో అనేక కారణాల వలన మనుషులకు కొన్ని వ్యాధులు వచ్చే అవకాశం ఉంటదని అలాంటి వ్యాధులను ముందే గుర్తించి చికిత్స చేయడం వలన అనేక ఆరోగ్య సమస్యల నుండి బయటపడవచ్చు కాబట్టి 40 సంవత్సరాలు పైబడిన వారు అందరూ తప్పనిసరిగా సాధారణ ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని అన్నారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్, జనరల్ సర్జన్ శస్త్ర చికిత్సా నిపుణులు, ఆర్థోపెడిక్ ఎముకల వైద్య నిపుణులు, ఆప్తాల్మిక్ కంటి వైద్య నిపుణులు, ఈఎన్టి, చెవి, ముక్కు గొంతు వైద్య నిపుణులు గైనిక్ విభాగము స్త్రీ వైద్య నిపుణులు తదితర విభాగాల వైద్య నిపుణులు ఈ ఆరోగ్య శిబిరంలో పాల్గొని వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. చికిత్సలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చందర్, అడిషనల్ డిఎంఈ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్, కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి మరియు ఆర్ ఎంఒలు, వైద్యులు , నర్సింగ్ సూపరింటెండెంట్ , నర్సింగ్ సిబ్బంది, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## యూరియా అక్రమంగా దాచిపెట్టిన రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవు

**- ఎస్.ఐ శ్రీనివాస్**

**రుద్రంగి ఆగస్టు 1( జనం సాక్షి) :** రుద్రంగి మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక ఎస్సై శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ... యూరియా అక్రమంగా దాచిపెట్టిన రవాణా చేసిన, బ్లాక్ మార్కెటింగ్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ అధికారులు సూచించిన దాని ప్రకారం రైతులు యూరియా వాడుకోవాలని సూచించారు. ఎవరైనా అక్రమంగా యూరియా దాచిపెట్టిన వ్యవసాయేతర పనులకు యూరియా వాడిన ఇలాంటి సమాచారం ఉంటే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కామారెడ్డి జిల్లాలో మహిళా బ్లూకోల్ట్ విధులు ప్రారంభం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 1 (జనం సాక్షి) :**
మొదటి దశ కామారెడ్డి, దేవనపల్లి, బిక్కనూర్, బాన్సువాడ, ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ల ఎంపిక జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించిన ఎస్పీ రాజేష్ చంద్ర మహిళా పోలీసులతో కూడిన బ్లూకోల్ట్ విధులను కామారెడ్డి, దేవనపల్లి, బిక్కనూర్, బాన్సువాడ మరియు ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లలో అమలు చేయాలని శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్న నేటి తరుణంలో, ఈ శక్తి వనరులను పరిపూర్ణంగా వినియోగించేందుకు ఈ వినూత్న కార్యక్రమాన్ని మొదటిగా మన కామారెడ్డి జిల్లాలోని ఐదు పోలీస్ స్టేషన్లలో అమలు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ప్రస్తుతం బ్లూకోల్ట్ విధులు నిర్వహించే మహిళా పోలీసులతో స్వయంగా ఎస్పీ మాట్లాడి ముందస్తుగా స్వీయ రక్షణ పాటిస్తూ అనగా హెల్మెట్ ధరించి వాహనం జాగ్రత్తగా నడుపుతూ నేర నియంత్రణకు, డయల్ 100 కాల్‌కు తక్షణ స్పందించవలసి ఉంటుందని ధైర్యంగా ఈ విధులను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. నరసింహారెడ్డి, ఏఎస్పీ చైతన్య రెడ్డి, కామారెడ్డి, సదాశివనగర్ ఇన్‌స్పెక్టర్లు నవీన్, కృష్ణ, సంతోష్ కుమార్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పౌరులకు మెరుగైన సేవలు

**అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అరుణ శ్రీ**



**గోదావరిఖని, జనంసాక్షి :**
పౌరులకు మెరుగైన మున్సిపల్ సేవలు అందేలా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ఏసి ) జె. అరుణ శ్రీ వార్డు అధికారులకు సూచించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం వార్డు అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ పౌర సేవలకు ప్రప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. నగర పాలక సంస్థ నిర్వహణకు మూలమైన ఆస్తిపన్ను, ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల ను లక్ష్యానికి అనుగుణంగా పెంచాలని అన్నారు. మొండి బకాయల వసూళ్లకు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. మంచి పని తీరు కనబరిస్తే పదిహేనవ ఆర్థిక సంఘం పెర్ఫార్మెన్స్ గ్రాంట్స్ కూడా నగర పాలక సంస్థకు మంజూరయ్యే అవకాశం వుందని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, ఆర్ ఓ ఆంజనేయులు, ఆర్ఐలు శంకర్ రావు, ఖాజా, వార్డు అధికారులు పాల్గొన్నారు.



### అంగన్వాడి సరుకుల తరలింపుపై

# విచారణ చేపట్టిన అధికారులు

**టీచర్ పై ఆయా... ఆయాపై టీచర్ ఫిర్యాదులు**

**ఎడపల్లి, ఆగస్టు 1 (జనంసాక్షి) :** ఎడపల్లి మండల కేంద్రంలోని అంగడి బజారు అంగన్వాడి కేంద్రం నుండి నిన్న తరలించిన సరుకుల విషయమై శుక్రవారం సూపర్వైజర్లు విచారణ చేపట్టారు. అయితే సరుకుల తల్లింపులో తరలింపులో తన ప్రమేయం ఏమీ లేదని అంగన్వాడి టీచర్ రాజేశ్వరి స్పష్టం చేయగా టీచర్ చెబితేనే తాను సరుకులను అందించడం జరిగిందని ఆయా కోడలు ఒకరిపై ఒకరు పరస్పర ఫిర్యాదు చేసుకున్నారు. ఈ మేరకు సూపర్వైజర్లు నందిని, గోపి లక్ష్మి, ఆసియాలు నేడు లబ్ధిదారులను పిలిపించి విచారణ చేపట్టారు. అయితే లబ్ధిదారులు సదరు అంగన్వాడి టీచర్ అన్నింటిని సక్రమంగా ఇస్తుందని స్పష్టం చేశారు. అయితే ఆయా ఆరోగ్యం బాగాలేదని ఆమె స్థానంలో కోడలు విధులు నిర్వహించే విషయంలో ఎలాంటి లెటర్ లేకుండా ఆమెను ఏ విధంగా కొనసాగిస్తారని సూపర్వైజర్లు ప్రశ్నించారు. అంతేకాకుండా సరుకుల తరలింపులో సైతం ఎవరికి పడితే వారికి ఏ విధంగా ఇస్తావని ప్రశ్నించారు. ఈ మేరకు విచారణ నివేదికను బోధన్ సిడిపిఓ పద్మకు అందించడం జరుగుతుందని సూపర్వైజర్లు వివరించారు.

# బాలల్లో పోషకాహార లోపం రక్తహీనత

**డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ అభినయరాణి**



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 1 (జనంసాక్షి) :**
వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని న్యూ అర్బన్ కాలనీలో గల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ అభినయరాణి మాట్లాడుతూ పిల్లల్లో కొందరికి పౌష్టికాహార లోపంతో మరియు రక్తహీనత సమస్యతో ఉన్నారన్నారు. వారికి పౌష్టికాహారాన్ని, సరైన మందులను అందించడం ద్వారా శారీరకంగా మానసికంగా మెరుగుపరచాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని, రాష్ట్రీయ స్వాస్థ్య బాల కార్యక్రమం అనేది పిల్లల జీవన నాణ్యతను మెరుగుపరిచేందుకు, పిల్లలందరూ వారి పూర్తి సామర్థ్యాన్ని సాధించేందుకు వీలు కల్పించే కార్యక్రమమన్నారు. పుట్టినప్పటి నుండి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ముందస్తుగా గుర్తించడం ద్వారా పిల్లలందరికీ సమగ్ర సంరక్షణ ను అందించడం జరుగుతుందన్నారు. పుట్టుకతో వచ్చే లోపాలు, వ్యాధులు, వైకల్యాలు, అభివృద్ధి జాప్యాలను ముందస్తుగా గుర్తించడంతో పరిష్కరించడం జరుగుతుందన్నారు. పిల్లల ఆరోగ్య పరీక్షలను ఇంటి వద్ద ఉచితంగా స్క్రినింగ్ చేయడం ద్వారా ఖర్చు తగ్గి ప్రయోజనం పొందుతారన్నారు. అవసరమైన విద్యార్థులకు వైద్య సిబ్బంది దగ్గరుండి జిల్లా హాస్పిటల్లో ఉచిత రవాణా సౌకర్యంతో మెరుగైన చికిత్సలు చేయించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్‌బిఎస్‌కే) బాలలకు ఆరోగ్య భరోసా కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మాసిస్ట్ సంధ్యారాణి, ఎఎన్ఎం దివ్య, ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, లిక్కిడి మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోమన్‌పల్లి గ్రామానికి భూ రికార్డులు నక్ష సేత్వార్ కల్పించిన జిల్లా కలెక్టర్

**జగిత్యాల బ్యూరో, ఆగష్టు 1,(జనం సాక్షి) :**
శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొమనపల్లి గ్రామం పైలట్ ప్రాజెక్ట్ (రీ-సర్వే) పై తెలంగాణ. రాష్ట్ర సిసిఎల్ఎ కమిషనర్ లోకేష్ కుమార్ ఆదేశాల మేరకు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కొమనపల్లి గ్రామ రైతులతో ముఖా ముఖి చర్చించారు పైలట్ ప్రాజెక్ట్ గురించి వారి యొక్క సూచనలు తెలుసుకోవడం జరిగినది. అట్టి గ్రామ రీ-సర్వే చేసినందుకు మా రికార్డు లేని గ్రామాలకు నక్షా, సేత్వర్ కల్పిస్తున్నందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కలెక్టర్ ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేయు సమయంలో ఈ.ఈ ఇరిగేషన్, పంచాయతీ రాజ్ వారిని కెనాల్ మరియు రోడ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జగిత్యాల రెవిన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, జగిత్యాల, ఏ.డి సర్వే వెంకటరెడ్డి, తహసీల్దార్ సుజాత బీర్పూర్, ఈ.ఈ ఇరిగేషన్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమిపూజ



**రాయికల్ ఆగస్టు1 (జనం సాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా,మంజూరైన లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణానికి మండలంలోని అల్లీపూర్ గ్రామంలో భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, సీఈవో గౌతమ్ రెడ్డి,ఎంపీడీవో చిరంజీవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి అక్కడి వసతులు, విద్యా ప్రమాణాలను పరిశీలించిన తర్వాత సింగరావుపేట గ్రామంలోని మహాత్మ జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలలో మిడ్ డే మీల్స్ నాణ్యతను తనిఖీ చేసి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం నాణ్యతపై విద్యార్థుల అభిప్రాయాలు తెలుసుకుని, పోషకాహారంతో కూడిన సమృద్ధమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల హాజరు, చదువు నాణ్యత, వసతి సదుపాయాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, కార్యదర్శి శేఖర్ పాల్గొన్నారు.

## రైతుల ఉద్యమాలపై పాట చిత్రీకరించడం అభినందనీయం

**సీడ్స్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి**



**ఆర్మూర్, ఆగస్ట్ 1 (జనంసాక్షి):** ఆర్మూర్ డివిజన్ ప్రాంత రైతుల పోరాటాలను, ఉద్యమాలను పాట రూపంలో చిత్రీకరించడం అభినందించదగ్గ విషయమని సీడ్స్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి అన్నారు. పట్టణంలో శుక్రవారం రైతు ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో సీడ్స్ కార్పొరేషన్ కార్యాలయంలో రైతాంగ పోరాట గళం పాట సిడిని ఆయన ఆవిష్కరించి పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పాటకు రచన గానం చేసిన ఉద్యమకారుడు సుమన్ ను ఆయన అభినందించారు. రైతులు పండించిన పంటకు ఎంఎస్పి ధరను కేంద్రం కల్పించాలన్నారు. ఆర్మూర్ రైతాంగ పోరాట ఫలితంగానే పసుపు బోర్డు కేంద్రం ఏర్పాటు చేసిందన్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వి. ప్రభాకర్ మాట్లాడుతూ ఆర్మూర్ ప్రాంత రైతులు చైతన్యవంతులన్నారు. గత ప్రభుత్వం రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. వ్యవసాయాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పగించే కుట్రను కేంద్ర ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకుడు బి దేవరాం, రైతు నాయకులు సుర్బిర్యాల్ లింగారెడ్డి, మంథని గంగారాం, ముత్తన్న, పిప్రి గంగారాం, యు రాజన్న, రాజారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరేందర్, కళాకారులు సూరిబాబు, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు

# ఇసుక కొరత లేదు

- లబ్ధిదారుల అవసరం మేరకు సమకూర్చాలి : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి
- ట్రాక్టర్ యజమానులు అధిక ధరలు వసూలు చేయవద్దు
- పెద్దూరులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పరిశీలన



**రాజన్న సిరిసిల్ల బ్యూరో,ఆగస్టు 01(జనం సాక్షి) :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత లేదని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరులో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ శుక్రవారం కేకే మహేందర్ రెడ్డి, అధికారుల తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత ఉందని, దీంతో పనులు వేగంగా ముందుకు వెళ్లడం లేదని పలువురు లబ్ధిదారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.
అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సరిపడా ఇసుక నిలువలు ఉన్నాయని వెల్లడించారు. నిర్మాణాదారులకు ఇసుక విషయంలో ఇబ్బందులు ఎదురైతే గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ పరిధిలో వార్డ్ ఆఫీసర్ దృష్టికీ తీసుకెళ్లాలని సూచించారు. వారు తమ పరిధిలోని తహసిల్దార్ల దృష్టికి తీసుకెళ్లి ఇండ్ల నిర్మాణాలకు సరిపడా ఇసుక సమకూర్చుతారని స్పష్టం చేశారు. పెద్దూర్‌లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు సరిపడా ఇసుక సమకూర్చాలని సిరిసిల్ల తహసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని, ఆయా దశల్లో రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. ట్రాక్టర్ యజమానులు అధిక ధరలు వసూలు చేయవద్దని సూచించారు. లేబర్, వాహన ఛార్జీలు కలిపి రూ.1500 ట్రిప్పునకు తీసుకోవాలని తెలిపారు. ఇష్టారాజ్యంగా ధరలు వసూలు చేస్తే అధికారుల దృష్టికి తీసుకరావాలని, ఇందిరమ్మ కమిటీ, ధరల నియంత్రణ కమిటీ నిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు.

# భూభారతి దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

- నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి
- నవీపేట్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా పాలనాధికారి





**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 01 (జనం సాక్షి) :**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటదివెంట అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఆయన నవీపేట్ మండల కేంద్రంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్, అంగన్వాడి కేంద్రం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, వ్యవసాయ సహకార సంఘం ఎరువుల గోడౌన్, ప్రైవేట్ ఎరువుల విక్రయ కేంద్రాలను, వెటర్నరీ సెంటర్, తహసిల్ ఆఫీసు తదితర కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో గ్రామం వారీగా తహసిల్దార్, ఇతర సిబ్బందితో సమీక్ష జరిపారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్‌లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆశించిన రీతిలో దరఖాస్తుల పరిష్కారం జరగడం లేదని ఈ సందర్భంగా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పదేపదే చెబుతున్నప్పటికీ, అర్జీల పరిష్కారంలో జాప్యం ఎందుకు జరుగుతోందని నిలదీశారు. రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. అంతకుముందు సీహెచ్‌సీని సందర్శించిన కలెక్టర్, ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్, ల్యాబ్, ఇన్ పేషంట్ వార్డు, వ్యాక్సినేషన్ రూమ్, ఆయుష్ విభాగం, ప్రసూతి గది, ఫార్మసీ, ఆపరేషన్ థియేటర్, ల్యాబ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్ తో పాటు, విధుల్లో ఉన్న సిబ్బంది హాజరును పరిశీలించారు. సీ.హెచ్.సీ పనితీరు, నిర్వహణ, అందుబాటులో ఉన్న సదుపాయాలు, ఔషదాల గురించి ఆరా తీశారు. సీహెచ్‌సీ ద్వారా రౌండ్ ది క్లాక్ సేవలు అందించాలని, సాధారణ ప్రసవాల సంఖ్య గణనీయంగా పెంచాలని, అన్ని గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వ్యాక్సినేషన్, గర్భిణీలకు క్రమం తప్పకుండా నిర్వహించే పరీక్షలను నూటికి నూరు శాతం జరిగేలా పర్యవేక్షణ జరపాలని వైద్యాదికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ అంగన్వాడీ సెంటర్‌ను సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని, కేంద్రాన్ని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలను నిర్వహిస్తున్న తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నవీపేట, దర్యాపూర్ లలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ సందర్శించి, మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఆహార పదార్థాలు ఉండాలని, పరిశుభ్రతను పాటించాలని ఆదేశించారు. దర్యాపూర్ స్కూల్ ఆవరణలో నిరుపయోగంగా శిధిలావస్థలో ఉన్న భవనాలను కూల్చివేయించాలని, ప్రహరీ గోడ, బాలికల టాయిలెట్స్ మరమ్మతులు తదితర మౌలిక సదుపాయాల కోసం అమ్మ ఆదర్శ పాటశాల కమిటీ ద్వారా ప్రతిపాదనలు సమర్పించాలని హెచ్.ఎంకు సూచించారు. బడికి ఆనుకుని నివాసాలు కలిగి ఉన్న పలువురు స్థానికులు పాఠశాల వెనుక భాగంలోని ఆవరణలో చెత్తాచెదారం, వ్యర్థాలు వేస్తున్నారని గమనించిన కలెక్టర్, పంచాయతీ కార్యదర్శిని పిలిపించుకుని బడి ఆవరణను శుభ్రం చేయించాలని ఆదేశించారు. పాఠశాల ఆవరణలో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అక్కడి నుండి కలెక్టర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎరువుల గోడౌన్‌ను, ఇతర ప్రైవేట్ ఎరువుల విక్రయ కేంద్రాలను సందర్శించి, ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఎరువుల కోసం వచ్చిన రైతులను పలుకరించి, అవసరాలకు సరిపడా ఎరువులు అందిస్తున్నారా అని ఆరా తీశారు. క్రయవిక్రయాల వివిరాలు ఈ-పాస్ వివరాలతో సరిపోల్చి చూశారు. ఎరువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని, ఎలాంటి కొరత లేదని అధికారులు తెలిపారు. ఎరువుల గోడౌన్ లు, విక్రయ కేంద్రాల వద్ద ఎరువుల స్టాక్ వివరాలతో కూడిన బోర్డును తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. అనంతరం పశు వైద్యశాలను సందర్శించిన కలెక్టర్, పశువులకు వ్యాధి నిరోధక టీకాలు, కృత్రిమ గర్భధారణ వంటి సేవలు అందిస్తున్నారా, సబ్సిడీపై పశుగ్రాసం విత్తనాల పంపిణీ చేస్తున్నారా అని ఆరా తీశారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ వెంకట రమణ, ఏ.ఓ నవీన్, వెటర్నరీ డాక్టర్ బి.నరేందర్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హన్మంత్ రావు, ఫర్హతున్నీసా ఉన్నారు.




# వైజాగ్‌కు తిరిగొచ్చిన పీకేఎల్ 12





- ఆగస్టు 29న ప్రారంభం.. తొలి మ్యాచ్‌లో తమిళ్ తలైవాస్‌తో తెలుగు టైటాన్స్ ఢీ
- వైజాగ్, జైపూర్, చెన్నై, ఢిల్లీ నగరాలు వేదికలుగా కబడ్డీ సందడి

**విశాఖపట్నం, 1 ఆగస్టు (జనంసాక్షి) :** కబడ్డీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) 12వ సీజన్ వచ్చేస్తోంది. ఆగస్టు 29న న ప్రారంభం కానున్న ఈ మెగా టోర్నమెంట్, నాలుగు ప్రధాన నగరాల్లో అభిమానులకు అసలైన కబడ్డీ మజాను అందించనుంది. ఈసారి వైజాగ్, జైపూర్, చెన్నై, ఢిల్లీ నగరాలు 12 జట్లు తలపడే ఈ మెగా లీగ్‌కు ఆతిథ్యం ఇవ్వనున్నాయి.
12వ సీజన్ ప్రారంభ వేడుకలు వైజాగ్‌లోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో అట్టహాసంగా జరగనున్నాయి. ఆగస్టు 29 శుక్రవారం జరిగే తొలి మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు తెలుగు టైటాన్స్, తమిళ్ తలైవాస్‌తో తలపడనుంది. అదే రోజు జరిగే రెండో మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్, పుణేరి పల్టాన్‌ను ఢీకొట్టనుంది. ఆగస్టు 30న, తెలుగు టైటాన్స్ మరోసారి బరిలోకి దిగి యూపీ యోధాస్‌తో పోటీపడనుంది. ఆ తర్వాత జరిగే మ్యాచ్‌లో యు ముంబా, గుజరాత్ జెయింట్స్‌తో తలపడనుంది. ఇక సూపర్ సండే 31 తలైవాస్, యు ముంబా మధ్య హోరాహోరీ పోరు జరగనుండ గా, డిఫెండింగ్ చాంపియన్ హర్యానా స్టీలర్స్ తమ టైటిల్ వేటను బెంగాల్ వారియర్స్ మ్యాచ్‌తో ప్రారంభించనుంది. దాదాపు ఏడేళ్ల విరామం తర్వాత పీకేఎల్ మళ్లీ వైజాగ్‌కు రావడం విశేషం. గతంలో 2018లో ఆరో సీజన్‌కు అంతకుముందు 1,3 వ సీజన్ పోటీలకు అతిథ్యం ఇచ్చిన ఈ నగరంలో ఇప్పుడు మళ్ళీ కబడ్డీ సందడి నెలకొననుంది. ఈ సందర్భంగా ప్రో కబడ్డీ లీగ్ కమిషనర్ అనుపమ్ గోస్వామి మాట్లాడుతూ, "ప్రో కబడ్డీ లీగ్ ఎదుగుదలలో 12వ సీజన్ ఒక కొత్త అధ్యాయం. ఈ మల్టీ-సిటీ ఫార్మాట్ ద్వారా దేశ వ్యాప్తంగా ఉన్న అభిమానుల వద్దకు అత్యుత్తమ కబడ్డీ యాక్షన్‌ను తీసుకు వెళ్తున్నాం. ముఖ్యంగా ఈ ఆటకు మంచి ఫ్యాన్ బేస్ ఉన్న విశాఖపట్నంకు తిరిగి రావడం మాకు చాలా ఆనందంగా ఉంది" అని అన్నారు. కాగా 12వ సీజన్ ప్లే ఆఫ్స్ షెడ్యూల్‌ను త్వరలో ప్రకటించనున్నారు. అమెచ్యూర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఏకేఎఫ్ఐ)ఆధ్వర్యంలో మషల్ స్పోర్ట్స్, జియోస్టార్ కలిసి ఈ లీగ్‌ను దేశంలో అత్యంత విజయవంతమైన స్పోర్ట్స్ లీగ్స్‌లో ఒకటిగా నిలబెట్టాయి. ప్రోకబడ్డీ లీగ్ మ్యాచ్‌లు స్టార్ స్పోర్ట్స్ నెట్ వర్క్‌లో ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి. జియో హాట్‌స్టార్‌లో లైవ్ స్ట్రీమ్ అవుతాయి.

**మిగతా నగరాల్లో షెడ్యూల్**

వైజాగ్ లో తొలి అంచె ముగిసిన తర్వాత సెప్టెంబర్ 12 నుంచి జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ ఇండోర్ స్టేడియంలో మ్యాచ్‌లు ప్రారంభమవుతాయి. ఇక్కడ జరిగే తొలి పోరులో జైపూర్ పింక్ పాంథర్స్, బెంగళూరు బుల్స్‌తో తలపడనుంది. 10వ సీజన్‌లో చారిత్రాత్మక 1000వ మ్యాచ్‌కు జైపూర్ ఆతిథ్యం ఇచ్చింది. చెన్నైలో సెప్టెంబర్ 29 నుంచి చెన్నైలోని ఎస్‌డీఏటీ మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంలో మూడో లెగ్ ప్రారంభమవుతుంది. ఇక్కడ దబాంగ్ ఢిల్లీ కేసీ.. హర్యానా స్టీలర్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో స్టార్ రైడర్ నవీన్ కుమార్ తన మాజీ జట్టుపై పోటీపడనుండటం ఆసక్తి రేపుతోంది. అక్టోబర్ 13 నుంచి ఢిల్లీలోని త్యాగరాజ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో లీగ్ చివరి దశ మ్యాచ్‌లు జరుగుతాయి. ప్లేఆఫ్స్‌కు ముందు అభిమానులకు మరింత వినోదాన్ని పంచేందుకు, ఈ దశలో ట్రిపుల్ హెడర్ (రోజుకు మూడు మ్యాచ్‌లు) మ్యాచ్‌లు కూడా నిర్వహించనున్నారు.

## భారత్ క్రికెట్ దిగ్గజాలతో మెస్సీ మ్యాచ్?



అర్జెంటీనా ఫుట్బాల్ ఐకాన్ లియోనెల్ మెస్సీ భారత్‌లో పర్యటించనున్నాడు. డిసెంబర్ 13-15 మధ్య ముంబయి, దిల్లీ, కోల్కతాలో అభిమానులను కలవనున్నాడు. ప్రమోషనల్ టూర్‌లో భాగంగా వస్తున్న మెస్సీ, ముంబయిలోని వాంఖడే స్టేడియంలో సచిన్, ధోనీ, విరాట్, రోహిత్ వంటి క్రికెట్ దిగ్గజాలతో ప్రదర్శన మ్యాచ్ ఆడే అవకాశం ఉందని ముంబయి క్రికెట్ అసోసియేషన్ వర్గాలు తెలిపాయి. డిసెంబర్ 14న ఈ ఈవెంట్ జరిగేందుకు గ్రౌండ్ బుక్ చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. కోల్కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో 'GOAT CUP' మ్యాచ్, చిన్నారుల కోసం ఫుట్బాల్ వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. 2011 తర్వాత మెస్సీ భారత్‌కు రావడం ఇది రెండోసారి. అయితే, కేరళలో అక్టోబర్ లేదా నవంబర్‌లో అర్జెంటీనా జట్టు ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడే ప్రణాళిక ఈ షెడ్యూల్ కారణంగా సాగే అవకాశం తక్కువగా ఉంది.



## బుమ్రా ఫిట్‌నెస్‌పై బీసీసీఐ దృష్టి

- బుమ్రా స్క్వాడ్‌లో ఉండాలంటే పూర్తి సిరీస్ ఆడాలా?
- బుమ్రాపై విమర్శలు అవాస్తవం: టెన్ డస్కతే

భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా గాయాల నుంచి కోలుకునేందుకు బీసీసీఐ జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదు టెస్టుల సిరీస్‌లో అతడిని కేవలం మూడు మ్యాచ్‌ల్లోనే ఆడించారు. వర్క్‌లోడ్ భారం పడకుండా నిర్ణయం తీసుకున్న మేనేజ్‌మెంట్, ఇకపై బుమ్రా పూర్తి సిరీస్ ఆడగలిగితేనే స్క్వాడ్‌లోకి తీసుకోవాలని భావిస్తోంది. "బుమ్రా ఫిట్‌నెస్ కీలకం. వైద్య బృందం పర్యవేక్షణ తర్వాతే అతడిని ఆడిస్తాం. అన్ని మ్యాచ్‌లు ఆడగలిగితేనే సెలక్షన్ కమిటీ ఎంపిక చేస్తుంది" అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి.
బుమ్రా తాను ఆడే మ్యాచ్‌లను ఎంచుకుంటాడనే విమర్శలను భారత సహాయక కోచ్ రైన్ టెన్ డస్కతే ఖండించాడు. "బుమ్రాపై వస్తున్న ఆరోపణలు తప్పు. అతడు అన్ని మ్యాచ్‌ల్లో ఆడాలనే ఉద్దేశిస్తాడు, కానీ శరీరం సహకరించాలి. అతడు ఎప్పుడూ ఫలానా టెస్టు ఆడతానని చెప్పలేదు. మూడు టెస్టులు ఆడతానని చెప్పి, మేనేజ్‌మెంట్‌కు నిర్ణయం వదిలేశాడు" అని డస్కతే స్పష్టం చేశాడు. గతేడాది టీ20 ప్రపంచకప్ ముందు వెన్ను నొప్పితో ఆరు నెలలు ఆటకు దూరమైన బుమ్రా, బోర్డర్-గావస్కర్ ట్రోఫీ (2024-25)లో ఐదు టెస్టులు ఆడాడు. అయితే, సిడ్నీ టెస్టులో గాయం కారణంగా మళ్లీ కొన్నాళ్లు ఆటకు దూరమయ్యాడు. దీంతో, అతడి వర్క్‌లోడ్‌ను నియంత్రించేందుకు మేనేజ్‌మెంట్ జాగ్రత్తగా వ్యవహరిస్తోంది.

# ఆధిక్యంలో భారత్

- ఇంగ్లాండ్ 247 ఆలౌంట్, భారత్ 34 పరుగుల ఆధిక్యం



**మాన్‌చెస్టర్, (జనం సాక్షి):** లండన్‌లోని ఓవల్ వేదికగా జరుగుతున్న ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ఐదవ టెస్ట్ మ్యాచ్‌లో భారత ఓపెనర్ యశస్వీ జైస్వాల్ వేగవంతమైన బ్యాటింగ్‌తో ఆకట్టుకుంటున్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ ఐదు ఓవర్లకు వికెట్ నష్టం లేకుండా 26 పరుగులు సాధించింది. జైస్వాల్ 19 బంతుల్లో 24 పరుగులతో దూకుడుగా ఆడుతుండగా, కేఎల్ రాహుల్ 3 పరుగులతో అతనికి తోడై ఆచితూచి ఆడుతున్నాడు. ప్రస్తుతం భారత్ 3 పరుగుల ఆధిక్యంలో ఉంది. మ్యాచ్ రెండో రోజు ఆటలో ఇంగ్లాండ్ తమ తొలి ఇన్నింగ్స్‌ను 247 పరుగుల వద్ద ముగించగా, భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 224 పరుగులు చేసింది. దీంతో ఇంగ్లాండ్ 23 పరుగుల ఆధిక్యాన్ని సాధించింది. అయితే, రెండో ఇన్నింగ్స్‌లో జైస్వాల్ ఆధిపత్య బ్యాటింగ్‌తో భారత్ ఈ ఆధిక్యాన్ని అధిగమించి, 3 పరుగుల లీడ్‌ను సాధించింది. జైస్వాల్ తన ఇన్నింగ్స్‌లో ఆరు ఫోర్లతో దూకుడు ప్రదర్శించాడు, ముఖ్యంగా గస్ అట్కిన్సన్ వేసిన రెండో ఓవర్‌లో మూడు బౌండరీలు బాదాడు. ఈ ఇన్నింగ్స్‌లో కీలక సంఘటనగా హ్యారీ బ్రూక్ జైస్వాల్ ఇచ్చిన క్యాచ్‌ను జారవిడవడం నిలిచింది. అట్కిన్సన్ వేసిన 4.5వ ఓవర్‌లో జైస్వాల్ 20 పరుగుల వద్ద ఉండగా, డ్రైవ్ ఆడబోయి బంతి ఎడ్జ్‌కు తాకి సెకండ్ స్లిప్‌లో ఉన్న బ్రూక్‌కు చేరింది. అయితే, ఈ ఎత్తైన బంతిని బ్రూక్ రివర్స్ కప్‌తో పట్టుకోలేకపోయాడు, ఫలితంగా బంతి బౌండరీకి వెళ్లింది. ఈ క్యాచ్ ఒడిస్తే ఇంగ్లాండ్‌కు తొలి వికెట్ దక్కేది, కానీ ఈ తప్పిదం వల్ల భారత్ ఆధిక్యంలోకి వెళ్లింది. ఇంగ్లాండ్ బౌలర్ గస్ అట్కిన్సన్ మూడు ఓవర్లలో 21 పరుగులు ఇచ్చాడు, అయితే జోష్ టంగ్ మాత్రం కట్టుదిట్టమైన బౌలింగ్‌తో మూడు ఓవర్లలో కేవలం 6 పరుగులు మాత్రమే ఇచ్చాడు. టంగ్ ఓవర్‌లో రాహుల్‌ను పలుమార్లు బీట్ చేశాడు, ఒక బంతికి ఎడ్జ్ అనుమానంతో అప్పీల్ కూడా చేశాడు, కానీ అంపైర్ నిర్ణయం వ్యతిరేకంగా ఉండటంతో రివ్యూ తీసుకోలేదు. రీప్లేలు బంతి ప్యాడ్‌కు తగిలినట్లు చూపించాయి. ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో హ్యారీ బ్రూక్ (53) హాఫ్ సెంచరీతో రాణించగా, జాక్ క్రాలే (64), బెన్ డకెట్ (43) మంచి ఆరంభాన్ని అందించారు. భారత బౌలర్లలో మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణలు చెరో నాలుగు వికెట్లు తీసి ఇంగ్లాండ్‌ను 247 పరుగులకు కట్టడి చేశారు. భారత తొలి ఇన్నింగ్స్‌లో కరుణ్ నాయర్ (57) టాప్ స్కోరర్‌గా నిలిచాడు, అయితే గస్ అట్కిన్సన్ ఐదు వికెట్లతో భారత్‌ను 224 పరుగులకు ఆలౌట్ చేశాడు. సిరీస్‌లో ఇంగ్లాండ్ 2-1 ఆధిక్యంలో ఉంది, ఈ మ్యాచ్‌లో భారత్ విజయం సాధిస్తే సిరీస్ 2-2తో సమం అవుతుంది. జైస్వాల్ ఈ వేగంతో ఆడితే, భారత్ గట్టి ఆధిక్యాన్ని సాధించే అవకాశం ఉంది. రాహుల్ కూడా క్రీజులో కుదురుకుంటే, ఈ జోడీ ఇంగ్లాండ్ బౌలర్లపై మరింత ఒత్తిడి తెస్తుంది. మరోవైపు, ఇంగ్లాండ్‌కు వికెట్ అవసరం, లేకపోతే భారత్ ఆధిక్యం మరింత పెరిగే ప్రమాదం ఉంది.

## రోహిత్ శర్మ రిటైర్మెంట్ బలవంతమా?

- మాజీ మేనేజర్ జయేవ్ షా స్పష్టం
- బోర్డర్-గావస్కర్ ట్రోఫీ ఓటమి, రోహిత్‌పై విమర్శలు




ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో టీమ్ ఇండియా ఓటమి తర్వాత కెప్టెన్ రోహిత్ శర్మపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఆఖరి టెస్టులో అతడిని ఆడించకుండా పక్కనపెట్టారు. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత రోహిత్ టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు, అదే సమయంలో విరాట్ కోహ్లి కూడా ఆశ్చర్యకర నిర్ణయం తీసుకున్నాడు. ఈ నిర్ణయాల వెనుక కోచ్ గౌతమ్ గంభీర్, మేనేజ్‌మెంట్ ఒత్తిడి ఉందనే ఆరోపణలపై మాజీ మేనేజర్ జయేవ్ షా కీలక వ్యాఖ్యలు చేశారు.

**రోహిత్ నిర్ణయం వెనుక వ్యక్తిగత కారణాలు**

జయేవ్ షా మాట్లాడుతూ, "సిరీస్ ముందు రోహిత్‌కు పుట్టిన బాబు, ఆ తర్వాత అతడు ఫామ్‌లో లేకపోవడంతో చివరి టెస్టు నుంచి తప్పించారు. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీలో జట్టును గెలిపించాడు. అప్పుడే అతడు టెస్టుల కంటే పరిమిత ఓవర్ల క్రికెట్‌పై దృష్టి పెట్టాలని నిర్ణయించాడు. గాయాల సమస్య, ఐపీఎల్‌లో కొన్ని మ్యాచ్‌లు ఆడకపోవడం వంటి కారణాలతో రోహిత్ ఈ నిర్ణయం తీసుకున్నాడు. మేనేజ్‌మెంట్ కూడా కొత్త తరం క్రికెటర్లను సిద్ధం చేయడంపై దృష్టి పెట్టింది" అని వెల్లడించారు. రోహిత్ గత టీ20 ప్రపంచకప్ తర్వాత టీ20లకు వీడ్కోలు చెప్పి, ప్రస్తుతం వన్డేలపై దృష్టి సారించాడు. 2027 వన్డే ప్రపంచకప్ గెలిచి, ధోనీ సరసన నిలిచేందుకు అతడు ఫిట్‌నెస్ కాపాడుకోవాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

## విరాట్ కోహ్లి ఏడ్చాడు

### యుజ్వేంద్ర చాహల్ షాకింగ్ వెల్లడి

టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లి జట్టు విజయం కోసం చివరి వరకూ పోరాడే సారథి. అయితే, కీలక సమయంలో ఓటమిని జీర్ణించుకోలేడని సీనియర్ క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో సంచలన విషయం బయటపెట్టాడు. 2019 వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్లో న్యూజిలాండ్ చేతిలో భారత్ ఓడిపోయినప్పుడు, విరాట్ బాత్రూమ్‌లోకి వెళ్లి ఏడ్చినట్లు చాహల్ వెల్లడించాడు. ఎంఎస్ ధోనీ, రవీంద్ర జడేజా పోరాడినప్పటికీ ఓటమి తప్పలేదు. ఆ ఓటమి జట్టులోని ప్రతి ఒక్కరినీ కలచివేసింది. గత ఐపీఎల్‌లో బెంగళూరు టైటిల్ గెలిచినప్పుడు కోహ్లి భావోద్వేగానికి గురైన సంగతిని గుర్తు చేస్తూ చాహల్ మాట్లాడుతూ, "2019 వరల్డ్ కప్ సెమీస్‌లో కోహ్లి కళ్లలో నీళ్లు చూశా. జట్టులో అందరిదీ అదే పరిస్థితి. నేను క్రీజ్ నుంచి వస్తుంటే కోహ్లి కళ్లలో ఆ బాధ కనిపించింది. ధోనీకి అది చివరి మ్యాచ్ కావడం, కేవలం 15 పరుగుల తేడాతో ఓడిపోవడం నన్నూ కలిచివేసింది. నేను మరింత బాగా బౌలింగ్ చేసి ఉంటే ఫలితం వేరేలా ఉండేదేమో" అని చాహల్ తెలిపాడు. ఆ మ్యాచ్‌లో చాహల్ 10 ఓవర్లలో 63 పరుగులు ఇచ్చి ఒకే వికెట్ తీశాడు.

## కొత్తపల్లిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

### 45 వాహనాలు స్వాధీనం, సైబర్ నేరాలపై అవగాహన



**కరీంనగర్, (జనంసాక్షి):** కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాలతో కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పాత నేరస్థులు అద్దె ఇళ్లలో ఉంటున్నారా అని తనిఖీ చేసి, సరైన ధృవపత్రాలు లేని 43 బైకులు, 2 ఆటోలతో కూడిన 45 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ, నేరం జరిగిన గంటలో 1930కు ఫోన్ చేస్తే తస్కరించిన డబ్బును ఫ్రీజ్ చేసి తిరిగి పొందవచ్చని పోలీసులు తెలిపారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం నేరమని, దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. షీ టీం ఇన్‌స్పెక్టర్ శ్రీలత సోషల్ మీడియా మోసాల గురించి విద్యార్థినులకు వివరించి, ఫోటోలు పంపడం వల్ల బ్లాక్‌మెయిల్‌కు గురయ్యే ప్రమాదం ఉందని, షీ టీమ్‌కు గోప్యంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాల పాటింపుపై అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, సమాచారం డయల్ 100 ద్వారా అందించాలని కమిషనర్ హెచ్చరించారు. డ్రగ్ రహిత సమాజం కోసం అందరూ ప్రతిజ్ఞ చేశారు. టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్‌స్పెక్టర్లు నిరంజన్ రెడ్డి, శ్రీలత, పుల్లయ్య, ప్రదీప్ కుమార్‌తో పాటు 150 మంది పోలీసులు, 500 మంది స్థానికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు మంథని నియోజకవర్గంలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

మంథని, (జనంసాక్షి): రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు శుక్రవారం మంథని నియోజకవర్గంలో పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. ఉదయం 8:00 గంటలకు తాడిచెర్లలో రూ.50 లక్షలతో పిఎసిఎస్ భవనం, రూ.20 లక్షలతో గ్రంథాలయం, రూ.15 లక్షలతో సిసి రోడ్ల ప్రారంభం, ఎమ్మార్వో కాంపౌండ్ వాల్ శంకుస్థాపన చేస్తారు. 9:00 గంటలకు ఎగ్లాస్‌పూర్‌లో రూ.2.7 కోట్లతో బాయ్స్ హాస్టల్ శంకుస్థాపన, 9:30కు మంథనిలో రూ.6.7 కోట్లతో సెంట్రల్ లైటింగ్ ప్రారంభం, 10:00 గంటలకు సింగరేణి సిఎస్ఆర్‌తో క్యూఆర్ కోడ్ మెటీరియల్స్ పంపిణీ, వన మహోత్సవంలో పాల్గొంటారు. 10:30కు నమూనా ఇందిరమ్మ ఇంటి ప్రారంభం, రూ.20.5 కోట్లతో 410 ఇళ్లకు, రూ.1.4 కోట్లతో గ్రామపంచాయతీ భవనాలకు శంకుస్థాపన చేస్తారు. 11:00 గంటలకు మంథని మార్కెట్ కమిటీలో వ్యవసాయ కమిటీ సన్మానం, 12:00 గంటలకు గంగాపురిలో రేషన్ కార్డులు, రూ.1.08 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్, 14 కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ, ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొంటారు. 2:00 గంటలకు కల్వచర్లలో రూ.2.6 కోట్లతో సిసి రోడ్డు ప్రారంభం, 3:00 గంటలకు కమాన్‌పూర్‌లో వ్యవసాయ కమిటీ సన్మానంలో పాల్గొంటారు.

## విడాకులపై మౌనం వీడిన చాహల్




న్యూఢిల్లీ: భారత క్రికెటర్ యజువేంద్ర చాహల్.. తన భార్య ధనశ్రీకి విడాకులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఓ దశలో సోషల్ మీడియాలో అందర్నీ అట్రాక్ట్ చేసిన ఆ జంట.. అయిదేళ్ల వివాహ బంధానికి బ్రేకప్ చెప్పింది. ఆ సమయంలో చాహల్ చీటింగ్ చేశాడని ఆరోపణలు వచ్చాయి. ఆ ఆరోపణలు ఎలా తన మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీశాయో అతను చెప్పాడు. ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అతను ఈ విషయాన్ని వెల్లడించాడు. చాహల్, ధనశ్రీలు 2020లో పెళ్లి చేసుకున్నారు. కానీ ఇద్దరూ కెరీర్ దృష్ట్యా బ్రేకప్ అయ్యారు. అయిదేళ్లకే విడిపోయారు. అయితే విడాకుల విషయాన్ని కొన్నాళ్లు దాచారు. ఆ సమయంలో చాహల్‌పై చీటింగ్ ఆరోపణలు వచ్చాయి. విడాకులు తీసుకున్న సమయంలో తనను చీటర్ అని ఆరోపించారని, కానీ తన జీవితంలో ఎవర్నీ చీట్ చేయలేదన్నాడు. తాను అలాంటి వ్యక్తిని కాదన్నాడు. తనకన్నా నమ్మకమైన వ్యక్తి మరొకరు ఉండరన్నాడు. నాతో క్లోజ్‌గా ఉన్నవాళ్ల కోసం నా గుండె నుంచి ఆలోచిస్తానన్నాడు. ఇస్తానే తప్ప, తానేమీ డిమాండ్ చేయనన్నాడు. ఎవరికీ ఏమీ తెలియనప్పుడు, వాళ్లు నిందించడం మొదలుపెట్టారని, అప్పుడు మనం ఆలోచనల్లోకి వెళ్లాల్సి వస్తుందని చాహల్ అన్నాడు. తనకు ఇద్దరు చెల్లెల్లు ఉన్నారని, వాళ్లతో కలిసి చిన్నతనం నుంచి పెరిగానని, మహిళలను ఎలా గౌరవించాలో తెలుసు అని, వాళ్లను గౌరవించే పద్ధతులను పేరెంట్స్ నేర్పించారని, నా చుట్టూ ఉన్న వ్యక్తుల నుంచి జీవిత పాఠాలు నేర్చుకున్నానని, తన పేరును మరొకరితో జోడించి రాయడం, అది కేవలం వ్యూవ్స్ కోసం మాత్రమే రాస్తారని చాహల్ తెలిపాడు. వ్యక్తిగత జీవితంపై ఆరోపణలు రావడంతో తన మానసిక ఆరోగ్యం కొంత ఒడిదిడుకులకు లోనైందన్నారు. ఎన్నో రాత్రులు నిద్రలేకుండా గడిపినట్లు చెప్పాడు. డిప్రెషన్‌లోకి వెళ్లినట్లు తెలిపాడు. కొన్ని సందర్భాల్లో సూసైడ్ చేసుకోవాలన్న ఆలోచనలు వచ్చినట్లు వెల్లడించాడు. జీవితం మీద విరక్తి వచ్చిందని, రోజూ రెండు గంటల పాటు ఏడ్చేవాడినని, కేవలం రెండు గంటలు మాత్రమే నిద్రపోయేవాడినని, అలా 50 రోజులు జరిగిందన్నాడు. క్రికెట్ నుంచి బ్రేక్ తీసుకోవాలనుకున్నానని, క్రికెట్‌లో బిజీగా ఉండడం వల్ల ఏకాగ్రత కుదరలేదన్నాడు. తనకు కలిగిన సూసైడ్ ఆలోచనల్ని తన స్నేహితుడితో షేర్ చేసుకున్నట్లు తెలిపాడు. కొన్ని సందర్భాల్లో భయం వేసిందన్నాడు.

## సీజనల్ వ్యాదులు ప్రబలకుండా నగరపాలక సంస్థ ప్రత్యేక చర్యలు

- లక్ష్మీనగర్‌లోని నీటి గుంటలో గంబూజియా చేపలను వదిలిన కమిషనర్ ప్రఫుల్ దేశాయ్



**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 01 (జనంసాక్షి) :**
ఇటీవల కురిసిన వర్షాలతో దోమలు పుట్టకుండా .. కుట్ట కుండా .. పారిశుధ్య విభాగం అధికారులు, సిబ్బంది ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పారిశుధ్యంలో భాగంగా శుక్రవారం రోజు కరీంనగర్ పట్టణం - లక్ష్మీనగర్ ప్రాంతంలో అధికారులు, సిబ్బంది తో పర్యటించారు. సఫాయి అప్నా భీమారి బాగో కార్యక్రమం నేపథ్యంలో పలు కాలనీలను సందర్శించి పారిశుధ్య పనులను తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం నీటి గుంటలో అధికారులతో కలిసి గంబూజియా చేపలను వదిలారు. సీజనల్ వ్యాదులు రాకుండ పారిశుధ్య పరంగా చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాల పై అధికారులకు సలహాలు సూచనలు చేసి ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ...కురిసిన వర్షాలతో నగర వ్యాప్తంగా అన్ని డివిజన్లలో నీరు నిలిచి లార్వాలు వృద్ధిచెంది దోమలు పెరుగుతాయి కాబట్టి పారిశుధ్య విభాగం అధికారులు సిబ్బంది ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను డివిజన్ వారిగా చేపట్టాలన్నారు. ప్రధానంగా ఇటీవల విలీన చెందిన గ్రామాల డివిజ్లతో పాటు నగరం మొత్తం మెరుగైన పారిశుధ్యం చేయాలన్నారు. వర్షపు నీరు నిలిచిన చోట వాటిని డ్రైనేజీల్లోకి మల్లించడంతో పాటు ఆ ప్రదేశాలను పరిశుభ్ర పరచాలని అన్నారు. పెద్ద నీటి గుంటల ఉన్న ప్రదేశాల్లో గంబూజియా చేపలను వదిలి, చుట్ట పరిసరాలను పరిశుభ్రం చేసి, బ్లీచింగ్ వేయాలన్నారు. డివిజన్ వారిగా డ్రైనేజీలను, ఖాళీ స్థలాలను శుభ్రపరిచి దోమల నివారణకు స్ప్రే, ఫాగింగ్ చేయాలని ఆదేశించారు. డ్రైజీలను గార్బెజ్ పాయింట్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని కోరారు. నివాస గృహాల ప్రజలకు సీజనల్ వ్యాదుల పై అవగాహన పర్చాలని వారి ఇంటి పరిసరాలను పరిశుభ్రపరుచుకునేలా చర్యలు తీస్కోవాలని అన్నారు. ఇంటి పరిసరాల్లో చెత్త చెదారం లేకుండ శుభ్రపరుచుకోవడంతో పాటు కూలర్లు, కొబ్బరి చిప్పలను, డబ్బాలు, టైర్లు, పూల కుండీలలో నీరు నిలవకుండ చూస్కునేలా ప్రజలకు తెలుపాలని అన్నారు. ముఖ్యంగా నగరపాలక సంస్థ పరిదిలోని పబ్లిక్ టాయిలెట్లను పరిశుభ్రంగా ఉంచేలా పారిశుధ్య అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్సైలు, జవానులు మీ డివిజన్లలో పరిసరాలను పరిశుభ్ర పరిచి డ్రైనేజీలను క్లీన్ చేయాలని కోరారు. డెంగ్యూ, మలేరియా లాంటి సీజనల్ వ్యాదులు రాకుండ దోమల నివారణ చర్యలు తప్పక చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా విలీన గ్రామాల డివిజన్ల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత డివిజన్లలో పారిశుధ్యం చాలా మెరుగ్గా ఉండాలన్నారు. అంతే కాకుండా శివారు ప్రాంతాల( స్లంబ్) పై కూడ ప్రత్యేక దృష్టి పెట్టి పారిశుధ్యం తో పాటు దోమల నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజలకు ఎలాంటి సీజనల్ వ్యాదులు రాకుండ చర్యలు తీస్కోవాలని, విషజ్వరాల సమస్యతో బాధపడే వారి వివరాలను జవానులు, ఎస్సైలు సేకరించి ఆరోగ్య శాఖ వైద్యులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజలు విషజ్వరాల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని మీ ఇంటి పరిసరాల్లో దోమలు పెరగకుండా, కుట్ట కుండ జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ వేణు మాదవ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్లు, నగరపాలక సంస్థ మెడికల్ హెల్త్ ఆఫీసర్, సానిటేషన్ సూపర్ వైజర్లు, ఇన్ స్పెక్టర్ లు, జవానులు పాల్గొన్నారు.

# లక్ష్యాల సాధనకు అంకితభావంతో కృషి

- సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సమీక్ష



**నిజామాబాద్ 1 ఆగస్టు (జనంసాక్షి) :** నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, అధికారులు నిర్దేశిత లక్ష్యాలను అంకిత భావంతో సాధించాలని సూచించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్‌తో కలిసి అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని మండలాల వారీగా చర్చించి, దిశానిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు, ఆయిల్ పాం సాగు, ఎరువుల పంపిణీ, వన మహోత్సవం, భూ భారతి, ఆహార భద్రత కార్డులు, గ్రామీణాభివృద్ధి, నీటిపారుదల, తాగునీరు, ఖరీఫ్ సాగు, విద్య, వైద్యం, సీజనల్ వ్యాధుల నివారణ తదితర అంశాలపై సమీక్షించారు. అసంపూర్తి భవనాలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్ల కోసం అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు.

**ఇందిరమ్మ ఇళ్ళు, ఆయిల్ పాం సాగుపై ప్రత్యేక దృష్టి**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, లబ్దిదారులు నిర్మాణం ప్రారంభించేలా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఆసక్తి లేని వారి నుంచి రాతపూర్వక లేఖలు తీసుకొని, అర్హులైన ఇతరులకు కేటాయించాలన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపును 15 రోజుల్లో పూర్తి చేయాలని గడువు విధించారు. ఆయిల్ పాం సాగును ప్రోత్సహించడానికి రైతులకు అవగాహన కల్పించాలని, రాయితీలు, గిట్టుబాటు ధరల గురించి వివరించి, లక్ష్యాన్ని మించి రిజిస్ట్రేషన్లు చేయించాలన్నారు. ఎరువుల సరఫరా కోసం స్టాక్ బోర్డులు ప్రదర్శించాలని, పక్కదారి పట్టకుండా నిఘా ఉంచాలని ఆదేశించారు. తాగునీటి సరఫరా, సీజనల్ వ్యాధుల నివారణ, పారిశుద్ధ్యంపై నిరంతర పర్యవేక్షణ జరపాలని, రేషన్ కార్డుల జారీని వేగవంతం చేయాలని, వన మహోత్సవం లక్ష్యాలను సాధించాలని సూచించారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ కరోలినా చింగ్తియాన్ మావీ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## గుజరాత్‌లో పర్యటించిన ఒమర్ అబ్దుల్లా

- ఈ పర్యటన ఐకమత్యాన్ని చాటిందన్న ప్రధాని

**న్యూఢిల్లీ, ఆగస్ట్1 (జనంసాక్షి) :** జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ఇటీవల గుజరాత్‌లో టూర్ చేశారు. ఈ నేపథ్యంలో సీఎం ఒమర్ అబ్దుల్లా.. సబర్మతి రివర్‌ఫ్రంట్ తో పాటు– స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ సందర్శించారు. అక్కడ దిగిన ఫోటోలను తన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆ ఫోటోలపై ప్రధాని మోదీ రియాక్ట్ అయ్యారు. సబర్మతి, స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ వద్ద జమ్మూకశ్మీర్ సీఎం టూర్ చేయడం సంతోషకరమని ప్రధాని అన్నారు. అబ్దుల్లా పర్యటన ఐకమత్యాన్ని చాటుతుందన్నారు. భారతీయులు ఇతర ప్రాంతాల్లో టూర్ చేసేందుకు ఈ ఘటన ఇన్స్‌పిరేషన్‌గా నిలుస్తుందన్నారు. జమ్మూకశ్మీర్‌కు పర్యాటకం కీలకమైంది. ఇటీవల పెహల్గామ్ దాడితో ఆ రాష్ట్ర ఆదాయం తగ్గింది. ఆ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ఉద్దేశంతో సీఎం అబ్దుల్లా.. పర్యాటకుల్ని ఆకర్షించేందుకు గుజరాత్ టూర్ చేపట్టారు. ప్రధాని మోదీ తన ఫోటోలపై రియాక్ట్ కావడంతో సీఎం ఒమర్ అబ్దుల్లా దానికి కౌంటర్ పోస్టు చేశారు. ట్రావెల్ చేయడం వల్ల మన హద్దులు, మనసులు విస్తరిస్తాయి ప్రధాని గారు అంటూ పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో టూరిజం కీలకమైందని, లక్షల మందికి ఆదాయం అదే అన్నారు. అందుకే మా రాష్ట్రానికి వచ్చేలా భారతీయ పర్యాటకుల్ని ఆకట్టు–కునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఓ టూరిజం ఈవెంట్‌లో పాల్గొనేందుకు వెళ్లిన సీఎం అబ్దుల్లా .. సబర్మతి రివర్ ఫ్రంట్ వద్ద మార్నింగ్ రన్ చేశారు. చాలా అందమైన ప్రదేశంలో వాకింగ్ చేసినట్లు– అబ్దుల్లా పేర్కొన్నారు. అటల్ ఫుట్ బ్రిడ్జ్ మీద కూడా రన్ చేసినట్లు– ఆయన చెప్పారు. తన పర్యటన సందర్భంగా గుజరాతీ టూర్ ఆపరేటర్లు, ట్రావెల్ పరిశ్రమ వాటాదారులతో ఆయన చర్చించారు. వారిలో విశ్వాసాన్ని నింపే ప్రయత్నం చేశారు.

## బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించకపోతే

# కేంద్ర మంత్రుల పర్యటనలను అడ్డుకుంటాం

- బీసీలపై బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే గల్లీలో కాదు ఢిల్లీలో ధర్నా చేయాలి
- బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీ దిగిరాకపోతే ఆగస్టు రెండో వారంలో రాష్ట్రంలో సడక్ బంద్ నిర్వహిస్తాం
- బిఆర్ఎస్ బీసీ గర్జనలో బిసి రిజర్వేషన్లు తగ్గించినందుకు బీసీ సమాజానికి క్షమాపణ చెప్పాలి
- బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా బీసీనీ చేస్తామని బీసీ గర్జన సభలో కెసిఆర్ ప్రకటించాలి
- తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీ ఉద్యమాన్ని చేపడతాం
- బీసీ సంక్షేమ సంఘంజాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి
- కాకతీయ యూనివర్సిటీ లో జరిగిన బీసీ మేధావుల సదస్సు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు ద్రోహ్లుటవరో, దోస్తులేవరో త్వరలోనే తేలిపోనుందని, బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం వారం రోజులు ఆమోదించకపోతే కేంద్ర మంత్రుల పర్యటన రాష్ట్రంలో ఎక్కడికక్కడ అడ్డుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. కాకతీయ యూనివర్సిటీలో నీ జాఫర్ నిజాం కాన్ఫరెన్స్ హాల్లో బీసీ ఇంటలెక్చువల్ సమావేశం జరిగింది. ముందుగా యూనివర్సిటీ పరిపాలన భవనం ముందున్న పూలే సావిత్రిబాయి పూలే అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం జరిగిన సమావేశంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ తక్షణం పెంచాలని బిసి రిజర్వేషన్లు పెంచడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటూ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు బీసీ మేధావులు రాసిన లేఖను ఈ సందర్భంగా విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్ పెంచాలని నేడు రాష్ట్ర బిజెపి నాయకత్వం హైదరాబాదులో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తుందని, నవ్విపోదురు గాక నాకేంటి సిగ్గు అన్నట్టు బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం తమ చేతిలో పెట్టుకొని రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వం చేతిలో లేదని తెలిసిన బీసీలను మోసం చేయడానికి బీసీ సమాజాన్ని తప్పుదారి పట్టించడానికి బిజెపి రేపు ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ పెంచుతూ ఏకగ్రీవంగా చేసిన బిల్లు మూడు నెలల 15 రోజులు ఢిల్లీలో నే మూలుగుతుందని అలాగే ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్లు పెంచాలని ప్రయత్నిస్తే రాజభవన్‌పై ఒత్తిడి తెచ్చి ఆడినెస్ లేకుండా ఇది కూడా ఢిల్లీలోనే పెట్టుకొని బిజెపి ప్రభుత్వం తైతక్కలాడుతుందని, వాటికి ఆమోదముద్ర వేయకుండా ఢిల్లీలో చేయాల్సిన ధర్నాను గల్లీలో చేస్తుండడం బీసీల పట్ల బీజేపీ చిత్తశుద్ధి లేకపోవడానికి నిదర్శనం అన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో మద్దతు ఇచ్చిన బీజేపీ పార్టీ ఇప్పుడు ప్లేట్ పిరాయించి బీసీలలో ముస్లింలు ఉన్నారని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ లు అంటున్నారనీ ఇంకొక వైపు.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు రాష్ట్రంలో జరిగిన కులగణన రాజ్యాంగబద్ధంగా జరగలేదనడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. ప్లానింగ్ డిపార్ట్మెంట్ ద్వారా 90 వేల మంది ద్వారా ప్రభుత్వం సర్వే నిర్వహించారనీ ఈ విషయం తెలియకుండా ఒక శాతం ఉన్న రామచంద్ర రావు 69శాతం ఉన్న ప్రజల గురించి మాట్లాడుతున్నాడని, రేవంత్ రెడ్డి 42శాతం రిజర్వేషన్ పెంచి 10 శాతం ముస్లిం ల కు ఇచ్చారాని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఒకే పార్టీ మూడు నాలుకల ధోరణి అన్నట్లుగా వ్యవహారిస్తున్నరాణి .. రిజర్వేషన్లు పెంచుకునే అధికారం రాష్ట్రాలకే ఉందని డా. లక్ష్మణ్ మాట్లాడుతున్నారనీ.. బండి సంజయ్ తోండి సంజయ్‌గా మారారని అందుకే కామారెడ్డి ముస్లిం డిక్లరేషన్ ను ముస్లిం డిక్లరేషన్ అంటున్నాడని, అసదుద్దీన్, షబ్బీర్ అలీకి ఉపయోగపడు ఉన్నాయని బీసీ రిజర్వేషన్లపై తప్పుడు ప్రచారం నిర్వహించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లును యదావిదిగా పంపాలని కేంద్ర ప్రభుత్వానికి ఇష్టం లేకుంటే.. ముస్లిం రిజర్వేషన్లు ఉంచాలన్న తీసివేయాలన్నా కేంద్రానికి అధికారం ఉందని వారికి ఇష్టం లేకపోతే ముస్లిం రిజర్వేషన్ తొలగించి బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చి చిత్తస్ తమ చిత్ర యుద్ధ నిరూపించుకోవాలని ఆయన సవాల్ విసిరారు. రిజర్వేషన్ వ్యతిరేకులను ఎక్కడికక్కడ రాష్ట్రంలో బీసీలు అడ్డుకోవాలనీ, సకలజనుల తరహాలో ఉద్యమించి ఆగస్టు రెండో వారంలో సడక్ బంద్ నిర్వహించే ఆలోచన చేస్తామని ఆయన వెల్లడించారు. ఆగస్టు రెండో వారం నుండి రిజర్వేషన్ వ్యతిరేకులకు అటావో బీసీ రిజర్వేషన్లకు బచావో పేరుతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు 2028లో రాష్ట్రంలో కబీసీ ముఖ్య మంత్రి లక్ష్యంగా బీసీలంతా కలిసికట్ట ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

సమావేశ అధ్యక్షులు బీసీ యూనిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చెలమల్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో నిక్షిప్తంగా ఉన్న ప్రాతినిధ్య, ప్రజాస్వామ్యంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం విస్తృత చర్చలు చేయాల్సిన తరుణం ఆసన్నమైందని అందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా సమావేశాలు నిర్వహించే విధంగా బిసి భావజాల వ్యాప్తికి కార్యాచరణ రూపొందించామని తెలిపారు. ఈ సమావేశ కోఆర్డినేటర్ ,పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ బీసీలను ఓట్లకోసం కాకుండా రాజ్యాధికారంలో భాగస్వాములుగా చేసేందుకు మూడు పార్టీలు కృషిచేయాలని హితవు పలికారు. దశాబ్దంగా కులగణన చేయకుండా జాప్యం చేసిన కేంద్ర ప్రభుత్వం, కాంగ్రెస్ కులగణన రాజ్యాంగబద్దంగా లేదని మాట్లాడడం బీజేపీ దివాళాకోరుతనానికీ పరాకాష్ట అన్నారు. ఆర్డినెన్స్ తెచ్చిన రోజు రంగులు పూసుకున్న కేసీఆర్ తనయ రిజర్వేషన్లు తగ్గించిన నాడు నోరుమెదపలేదని దుయ్యపట్టారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల రాష్ట్ర అధ్యక్షులు ఆచార్య కూరపాటి వెంకట నారాయణ, రిటైర్డ్ ఆచర్యల సంఘం ప్రధాన కార్యదర్శి ఆచార్య వడ్డె రవీందర్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బైరి రవి కృష్ణ, పాస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య, పాస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ తాడూరి శాస్త్రి ,జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, పాస్ నాయకులు డాక్టర్ నల్లాని శ్రీనివాస్, బాబు యాదవ్ ,బీసీ జాక్ నాయకులు డాక్టర్ తిరుణహరి శేషు,ఆచార్య విజయ బాబు, ఆచార్య కట్ల రాజేందర్ డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ రాధికా రాణి, డాక్టర్ సుజాత, డాక్టర్ గడ్డం కృష్ణ,డాక్టర్ నాగయ్య,డాక్టర్ బ్రహ్మయ్య,అరగంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మాలెగావ్ కేసులో కొత్త విషయాలు

- ఆర్ఎస్ఎస్ చీఫ్ భగవత్ అరెస్ట్‌కు అప్పట్లో కుట్ర
- మాజీ ఏటీఎస్ అధికారి మహబూబ్ ముజావ్ ప్రకటన



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 1 (జనంసాక్షి) :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2008 నాటి మాలేగావ్ బాంబు పేలుళ్ల కేసులో నిందితులందరినీ ముంబయిలోని ప్రత్యేక కోర్టు నిర్దోషులుగా ప్రకటించిన క్రమంలో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నాటి యూపిఎ హయాంలో జరిగిన ఈ కేసులో సాధ్వి ప్రజ్ఞా ఠాకూర్‌పై నేరం మోపారు. తాజా తీర్పుతో ఆమెతో పాటు పలువురు నిర్దోషులుగా తీర్పువచ్చింది. ఈ క్రమంలో నాటి కేసు విచారణ బృందంలో ఉన్న మాజీ ఏటీఎస్ అధికారి మహబూబ్ ముజావ్ మాట్లాడుతూ కీలక ఆరోపణలు చేశారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్‌ను అరెస్టు చేయాలని అప్పట్లో తనకు ఆదేశాలు వచ్చాయని తెలిపారు. దీంతో ఇప్పుడు ఈ విషయం సంచలనంగా మారింది. అంటే ఇదంతా కుట్రపూరితంగా సాగిందని తెలుస్తోంది. శుక్రవారం ముజావ్ ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కేసు దర్యాప్తునకు సంబంధించి కొంతమంది వ్యక్తులను అరెస్టు చేయాలని తనకు ఆదేశాలు వచ్చాయని తెలిపారు. వారిలో రామ్ కల్సంగ్రా, సందీప్ దాంగే, దిలీప్ పాటిదార్‌తో పాటు– ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ కూడా ఉన్నారన్నారు. అలాంటి ప్రభావం చూపే వ్యక్తిని అరెస్టు చేయడం అంటే అది తన శక్తికి మించిందన్నారు. ఈ కేసు దర్యాప్తు అధికారిగా ఉన్న పరమ్‌బీర్ సింగ్‌తో పాటు– మరికొంతమంది ఉన్నతాధికారులు ఈ ఆదేశాలను తనకు ఇచ్చినట్లు– ఆయన తెలిపారు. వారి సూచనల ప్రకారం.. తనకు సాయం చేసేందుకు రాష్ట్రం నుంచి దాదాపు పది మంది సిబ్బందిని సమకూర్చారన్నారు. నిధులు సమకూర్చడంతో పాటు– అధికారికంగా రివాల్వర్ కూడా జారీ చేశారని ముజావ్ తెలిపారు. అయితే, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించేందుకు నిరాకరించడంతో తనపై తప్పుడు కేసు పెట్టారన్నారు. ఆ తర్వాత వాటన్నింటిలో తాను నిర్దోషిగా బయటకు వచ్చినట్లు– వెల్లడించారు. మహారాష్ట్రలోని మాలేగావ్ ప్రాంతంలో 2008 సెప్టెంబరు 29న పేలుడు సంభవించింది. ఓ మసీదు సమీపంలో మోటార్ సైకిల్‌కు అమర్చిన బాంబు పేలడంతో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 100 మందికి పైగా గాయపడ్డారు. అప్పట్లో ఈ కేసు పెను సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై ప్రజ్ఞా ఠాకూర్, పురోహిత్‌తో పాటు– రమేశ్ ఉపాధ్యాయ్, అజయ్ రహీర్‌కార్, సుధాకర్ ద్వివేది, సుధాకర్ చతుర్వేది, సమీర్ కులకర్ణిలను ప్రధాన నిందితులుగా పేర్కొంటూ కేసు నమోదైంది. ఈ కేసుపై ముంబయిలోని ప్రత్యేక కోర్టులో గురువారం విచారణ జరగ్గా.. నిందితులందరినీ నిర్దోషులుగా ప్రకటించింది. ఇదంతా ఒక ఎత్తయితే ముజావ్ చేసిన ప్రకటన ఇప్పుడు ప్రకంపనలు రేపనుంది.

# నన్స్ అరెస్ట్‌పై కొనసాగుతున్న ఆందోళన



**న్యూఢిల్లీ, ఆగస్ట్1 (జనంసాక్షి) :** ఛత్తీస్‌గఢ్‌లో కేరళ నన్స్ అరెస్ట్ వ్యవహారం దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ అవుతోంది. దుర్గ్ రైల్వేస్టేషన్‌లో జులై 25న కేరళకు చెందిన ఇద్దరు నన్స్ సిస్టర్ ప్రీతి మేరీ, సిస్టర్ వందన ఫ్రాన్సిస్‌ను ఛత్తీస్‌గఢ్ పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. మానవ అక్రమ రవాణా, బలవంతపు మతమార్పిడి ఆరోపణలపై ఈ అరెస్టులు జరిగాయి. అయితే, ఈ ఘటన ఇప్పుడు దేశ రాజకీయ, సామాజిక వర్గాల్లో చర్చనీయాంశమైంది. పార్లమెంటు వెలుపల సైతం కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ సహా పులువురు రాజకీయ నేతలు ప్లకార్డులు చేతబట్టి నిరసనలకు దిగారు. అటు–, కేరళ వ్యాప్తంగా క్రిస్టియన్ వర్గాలు నిరసన ప్రదర్శనలు చేస్తున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో అరెస్టు చేసిన ఇద్దరు కేరళ నన్స్ లను వెంటనే విడుదల చేసేలా జోక్యం చేసుకోవాలని కోరుతూ డీఎంకే ఎంపీ విల్సన్ .. కేంద్ర మంత్రులు అమిత్ షా, కిరణ్ రిజిజుకు లేఖ రాశారు. కాగా, ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్ రైల్వేస్టేషన్ సమీపంలో ముగ్గురు గిరిజన యువతులతో కలిసి ప్రయాణిస్తున్న నన్స్‌ను బజరంగ్ దళ్ సభ్యులు అడ్డుకున్నారు. మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని, మతమార్పిడి చేస్తున్నారని నన్స్ మీద బజరంగ్ దళ్ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో వీరిన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే, సదరు యువతులు స్వచ్ఛందంగా ఉద్యోగ అవకాశాల కోసం ఆగ్రా వెళ్తున్నారని, వారి దగ్గర చెల్లుబాటు అయ్యే డాక్యుమెంట్లు– కూడా ఉన్నాయని నన్స్ వాదించారు. అయినప్పటికీ, ఈ ఆరోపణల ఆధారంగా నన్స్‌ను అరెస్టు చేసి దుర్గ్ సెంట్రల్ జైలులో ఉంచారు.

# అవినీతి అధికారులపై ఫిర్యాదు చేయండి

- లంచం అడిగితే సమాచారం ఇవ్వండి
- గత నెలలోనే 22 కేసులు నమోదు
- ఎసిబి అధికారుల వెల్లడి

**హైదరాబాద్, ఆగస్ట్1 (జనంసాక్షి) :** ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది లంచం డిమాండ్ చేస్తే వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ఉన్నతాధికారులు శుక్రవారం హైదరాబాద్‌లో సూచించారు. అవినీతిని నిరోధించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృతంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు– వివరించారు. అందులో భాగంగా బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు, స్టిక్కర్లు ద్వారా అవినీతికి వ్యతిరేకంగా ఫిర్యాదులు చేసేలా ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. అయితే రాష్ట్రంలో అవినీతి అధికారులపై మెరుపు దాడులు చేసినట్లు– చెప్పారు. ఆ క్రమంలో 2025 జులై మాసంలో మొత్తం 22 అవినీతి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఆ జాబితాలో ట్రాప్ చేయడం, లెక్కకు మించిన ఆదాయం కలిగి ఉండడం, క్రిమినల్ మిస్ కండక్ట్ తదితర కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. ట్రాప్ కేసుల్లో రూ. 5.75 లక్షలు, లెక్కకు మించిన ఆదాయం కేసులో రూ. 11.5కోట్ల విలువైన ఆస్తులు వెలుగులోకి వచ్చాయన్నారు. అలాగే ఆర్టీఏ, చెక్ పోస్టులు, సబ్ రిజిస్ట్రార్ తదితర కార్యాలయాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు– తెలిపారు. ఆ సమయంలో లెక్కల్లోకి రాని రూ. 1.49 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. అయితే ఈ ఏడాది జనవరి నుంచి జులై మాసం వరకు 148 కేసులు నమోదు చేసినట్లు– తెలిపింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న మొత్తం 145 ప్రభుత్వ ఉద్యోగులు ఔట్ సోర్సింగ్ సిబ్బందిని అరెస్ట్ చేశామన్నారు. అలాగే మొత్తం రూ. 30.32 లక్షలు ట్రాప్ కేసుల్లో స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. లెక్కకు మించిన ఆదాయం కేసుల్లో ఆస్తుల విలువ రూ. 39కోట్లకు పైగా ఉందన్నారు. మరోవైపు నీటి పారుదల శాఖలో పలువురు ఇంజనీర్లు.. ఇంజనీర్ ఇన్ చీఫ్ మరళీధర్ రావు, నూనె శ్రీధర్‌తోపాటు– మరో ఇంజనీర్ హరిరామ్‌ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ ముగ్గురు అధికారుల వద్దే దాదాపు రూ. 1000 కోట్లకు పైగా అవినీతి నగదు ఉన్నట్లు– ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు నిర్ధారించారు.


# ఆహా.. ఏమీ ఆ.. జలపాతాలందం!!



### ఆదిలాబాద్ జిల్లాను కప్పేసిన అడవి అందాలు

### ఎటూ చూసిన ప్రకృతి పలకరింపులే..

**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి):** ఉమ్మడి అదిలాబాద్ జిల్లాను ఇప్పుడు అడవి తన ఆదీనంలో తీసుకుంది. జిల్లాను పూర్తిగా తన అడవి అందాలతో కప్పేసి ఓ ఊహ లోకంలో ఉన్నట్టుమై మరపింపచేస్తుంది. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న అడవులన్ని పచ్చగా మారి రా రమ్మని స్వాగతం పలుకుతున్నాయి. ఉదయం అడవులపైన తెల్లటి పొగ మంచు కురుస్తూ ఆ అందాలు కొత్త ఊహ లోకాలకు తీసుకెళ్తున్నాయి. అడవుల్లో నివసించే ప్రకృతి కిల కీల రావాలు, వన్యప్రాణులు పులులు, ఇతర జీవజాతులు సందడి చేస్తున్నాయి. ముఖ్యంగా జిల్లాలో అద్భుతమైన జలపాతాలు వాటి అందాలతో చూపరులను ఔరా అనిపిస్తున్నాయి. కుమ్రమ్ భీమ్ జిల్లా జోడెన్ ఘాట్ కొండల్లో ఓ అద్భుతమైన జలపాతం నీళ్ళు కొండ మీది నుంచి లోయలో జాలువారుతాయి. అదేవిధంగా దట్టమైన అడవుల మధ్యలో సప్తగుండాల జలపాతం అందాలు కనువిందు చేస్తాయి. మరో పెద్ద జలపాతం గుండాల ఎత్తయిన గుట్ట నుంచి నీరు అడవిలో పడుతున్న దృశ్యం చూస్తే రెండు కళ్ళూ సరిపోవు. వీటితో పాటు కెరమేరి అడవుల్లో ఉన్న ఓ అద్భుత జలపాతం చింతల మాదరా, ఇంకా ఖండాల, కోరిటికల్, కనకాయి, గాయత్రి, గుంజాల, పెద్దగుండం, రాష్ట్రం లోనే ఎత్తయిన జలపాతం కుంటాల, పోచ్చేర జలపాతం, ఇలా వేటికవే జలపాతాలు అడవుల్లో సవ్వడులు చేస్తూ ఆహ్లాద పరుస్తున్నాయి. ఈ అందాలను కళ్ళారా చూడడానికి నిత్యం వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్స్ జిల్లాకు వచ్చి కెమెరాల్లో వాటి అందాలను బందిస్తున్నారు. రాష్ట్రంలోనే ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అందాలు ప్రత్యేకతను చాటుకుంటూన్నాయి. రాష్ట్రం నలుమూలల నుంచి పర్యాటకులు వచ్చి జల పాతాల అందాలను ఆస్వాదిస్తున్నారు. ఓవైపు పక్షుల కిలకిల రావాలు, మరోవైపు కొండల మీదినుంచి జాలు వారుతున్న పాల నురుగల జలపాతాల నీటి సవ్వడులతో అడవి తల్లి పులకరించి పోతున్న దృశ్యాలు ఇప్పుడు కోకొల్లలు.



# అలా ఎన్‌కౌంటర్ నుంచి బయటపడ్డా

### ఆనాటి ఘటనపై రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, ఆగస్ట్1 (జనంసాక్షి) :** తనను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్‌కౌంటర్ చేయాలని ప్లాన్ చేసినట్లు ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ టీ–వీ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. నాడు జరిగిన సంచలన విషయాలను వివరించారు. తాను హిందువాహినిలో చేరి యువతను ధర్మం వైపు ఆకర్శితులయ్యేలా కార్యక్రమాలు చేపట్టానని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో తమ కార్యక్రమాలకు ఎప్పుడూ ఏదో ఒక గొడవ సృష్టించే వారని, తాము ఎక్కడికి వెళితే అక్కడ 144 సెక్షన్ అమలు చేసేవారని రాజాసింగ్ తెలిపారు. ఎవరైనా హిందు వులను మతం మార్చాలని ప్రయత్నిస్తే తాము అడ్డుకునే వాళ్లమ న్నారు. మా వల్ల ఏదో ఒక గొడవ జరుగుతోందని అప్పటి కాంగ్రెస్ గవర్నమెంట్ కుట్రలు చేసింది. లేనిపోని కేసులు పెట్టి జైలుకు పంపారు. అప్పుడు కూడా ఆగలేదు. జైలుకు వెళ్లాం బయటకు వచ్చాం. మళ్లీ ధర్మం కోసం కార్యక్రమాలు చేశామని తెలిపారు. ఇలా ఎన్‌కౌంటర్ మిస్టరీని కూడా బయటపెట్టారు. కాంగ్రెస్ హయాంలో మమ్మల్ని ఎన్‌కౌంటర్ చేయాలని ప్లాన్ చేశారని రాజాసింగ్ తెలిపారు. నన్ను, నాతో పాటు– ఓ హిందూవాహిని కార్యకర్తను అడివిలోకి తీసుకెళ్లారు. ఎన్‌కౌంటర్ చేయడానికి ప్లాన్ చేశారు. నన్ను ఎన్‌కౌంటర్ చేయబోయే పోలీస్ కట్టర్ హిందు. నా గురించి ఆయనకు తెలియదు. ఉన్నతాధికారులు నన్ను ఎన్‌కౌంటర్ మాత్రమే చేయాలని ఆయనకు చెప్పారు. ఆ పోలీసు నన్ను అడవిలోకి తీసుకెళ్లి జీపు నుంచి కిందికి దింపారు. పరిగెత్తమని చెప్పాడు. ఆయన తన గన్ లోడ్ చేసుకుంటున్నాడు. అప్పుడే నాకు అర్థం అయ్యింది నన్ను ఎన్‌కౌంటర్ చేస్తారని.. 'ఉరకడం ఎందుకు సార్.. ఇక్కడే కాల్చేయండి.' అని నేను ఆ పోలీసు అధికారికి చెప్పాను. ధర్మం కోసం చావాలనే మా కల ఇక్కడే చంపేయండి అని చెప్పాను. దీంతో ఆ పోలీసు అధికారి ఆలోచనలో పడ్డారు. వీళ్లు ధర్మం గురించి మాట్లాడుతున్నారేంటి? అని ఆలోచించారు. ఇంతకు మీరు ఎవరు? అని ఆ ఆఫీసర్ అప్పుడు మమ్మల్ని అడిగారు. దాదాపు రెండు గంటల పాటు– మా చరిత్ర ఆయనకు చెప్పాం. మిమ్మల్ని చంపి ఉంటే పెద్ద పాపం అయి ఉండేది అని ఆ పోలీస్ ఫీల్ అయ్యారు. దీంతో కొన్ని ఛానెల్స్‌కి ఆ పోలీసే స్వయంగా 'రాజాసింగ్‌ను ఎన్‌కౌంటర్ చేయబోతున్నారు.' అని మీడియాకు లీక్ చేశారు. దీంతో టీవీల్లో ఈ వార్త వచ్చింది. దీంతో నన్ను ఎవరైతే ఎన్‌కౌంటర్ చేయాలని పోలీసులకు ఆదేశాలు ఇచ్చారో వాళ్లే ఆపేయాలని ఈ అధికారికి ఫోన్ చేశారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370